Regd. No. H 18 విడిప్రతి 0–30 పై. 1-8-69 శుక్రవారం

STATE BANK OF INDIA
*
NELLORE
TOWN BRANCH
*
Safe Deposit Locker facility is again available. Please hurry to avoid disappointment.
PHONE: 836.

జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు
సంపుటి 41 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 31

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
2–8–69 శనివారంనుండి
వార్ వాగన్
WAR WAGON
గొప్ప సాహసకృత్యములతోకూడిన
కలర్‌చిత్రం

మన విద్యావ్యవహారాల నిర్వహణ

ప్రభుత్వ దివాలాకోరుతనానికి ఇంకో నిరూపణేమికావాలి?

నాలుగేళ్ళ క్రితం రాష్ట్ర ప్రభుత్వం, సెకండరీవిద్య పది సంవత్సరాలు మాత్రమే వుండాలనీ, డిగ్రీ కోర్సులకు వెళ్ళే విద్యార్థులు పూర్వయూనివర్సిటీ రెండు సంవత్సరాల ఇంటర్మీడియేటుకోర్సు అభ్యసించాలనీ నిశ్చయించింది.

గత ఇరవై సంవత్సరాల్లో ప్రాథమిక సెకండరీ విద్యావిధానం పొందినన్ని మార్పులు బహుశా మరే విధానం పొంది వుండదు. ఎన్నో ప్రయోగాలు, అల్పవయస్కుల జీవనంతో, చేసినతరువాత మరెన్నో సంఘాలు కమిషన్లు రిపోర్టు లిచ్చినతరువాత సెకండరీవిద్య పదవ తరగతిలో పరిసమాప్తికావాలనీ, పదకొండు సంవత్సరాల కోర్సులు అంతంకావాలనీ రాష్ట్రప్రభుత్వాలన్నీ నిశ్చయించాయి. మన రాష్ట్రప్రభుత్వంకూడా అలానే చేసింది.

అంటే నాలుగు సంవత్సరాలక్రితం తీసుకున్న నిర్ణయాన్ననుసరించి పదవ తరగతి 1968-69 విద్యాసంవత్సరంతో ముగుస్తుందని ప్రభుత్వానికి, విద్యాధికారులకు బాగా తెలుసు. అయినా చిత్రమేమిటంటే పదవతరగతిలో విద్యార్థులు, ఉత్తీర్ణులై నాలుగుమాసాలు దాటినా ఇప్పటి వరకు ఇంటర్మీడియేటుకోర్సు బోధనచేసే జూనియర్ కళాశాలలు లేవు. ఏఏప్రదేశాల్లో సంస్థల్లో ఈ తరగతులు ఆగస్టు 20 నుండి ప్రారంభం కాబోతున్నాయో, వాటి పట్టికను సోమవారంనాటికిగాని విద్యామంత్రి ప్రకటించలేకపోయారు.

నాలుగు సంవత్సరాలక్రితం ఆమోదించి అమలు జరుగుతున్న విధానం విషయంలో ఇంత అయోమయం. అనిశ్చిత పరిస్థితి నిర్ణయించటంలోనూ, పాఠ్యగ్రంధాల ప్రచురణలో అలక్ష్యం (ఇవి ఇంకా ముద్రణలో ఉన్నాయట విద్యామంత్రి వెల్లడించారు)



మన విద్యామంత్రి

ఎందుకు జరగవలసివచ్చింది? ఇంగ్లండులాంటి దేశంలో ఇలాజరిగివుంటే, అక్కడి ప్రజలు పార్లమెంటు సభ్యులు గగ్గోలుచేసి విద్యామంత్రి రాజీనామాదాకా వ్యవహారాలు పోయేవి. ప్రభుత్వాన్ని మంత్రులను పొగడడంలో ఒకరితోఒకరు పోటీపడే మన ప్రజాస్వామిక దేశంలో ఇలా ఊహించడానికికూడా అవకాశం లేదు. మనమింకా బ్రిటిష్ పాలనక్రిందనే వున్నట్లు తోస్తుంది.

మూడునాలుగు వారాల క్రితం విద్యాశాఖ సంచాలకుడు ఒక సుదీర్ఘమైన ప్రకటన జూనియర్ కళాశాలలగూర్చి చేశారు. అందులో ఆంధ్ర ప్రాంతంలో 75 వరకు, తెలంగాణా 40 వరకు జూనియర్ కళాశాలలను తెరవవలసి వుందనీ కాని ప్రభుత్వంవద్ద నిధులు లేవనీ, ప్రజలు వదాన్యులు ముందుకువచ్చి భవనాలు స్థలాలు, విరాళాలు ఉదారంగా ముందుకు వచ్చియిచ్చి, ఈ కళాశాలలను తెరపించుటకు తోడ్పడవలెనని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఇంతకంటే ప్రభుత్వపు అసమర్థతకు, దివాలాకోరుతనానికి నిరూపణ వేరే వుండదు. ఒకవేళ నిధులు లేకపోయినా, ప్రజావిరాళాలే కావలసివచ్చినా అందుకు, ప్రయత్నం ఒక సంవత్సరం ముందు నుంచైనా ఎందుకు తలపెట్టలేదు? అప్పటికీ, అధ్యాపకుల సంఘాలు విద్యావిషయాల్లో ఆసక్తివున్న మరికొందరు ఈ విషయమై ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూనే వున్నారు.

గత ఐదారు సంవత్సరాల్లో మన విద్యాశాఖ, విద్యావ్యవహారాల నిర్వహణ అత్యంత ఘోరంగా, బాధ్యత ఆలోచనా రహితంగా జరుగుతున్నది. పట్టించుకునే వారెవరూ కనిపించడంలేదు. డి. యస్. రెడ్డికి వ్యతిరేకంగా బ్రహ్మానందరెడ్డిగారి ఉద్యమం నుండీ, తెలంగాణాలో హైస్కూళ్ళ ఫీజు హెచ్చింపువరకు ప్రభుత్వం తప్పటడుగులు వేస్తూనేవుంది; తప్పులు ఒప్పుకుంటూనేవుంది; తను అపహాస్యం పాలవుతున్నది; ప్రజలకు హాని జరుపుతునేవున్నది!

★ ★ ★

తెలంగాణాలోని పాఠశాలలన్నీ ఆగస్టు రెండవవారంలో ప్రారంభం కావచ్చునని ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ శ్రీ రావాడ సత్యనారాయణగారన్నారు. ప్రజాసమితి వారు ఆగస్టు 14 లేదీ ప్రత్యక్షచర్యకు

మా హైదరాబాదు విలేఖరి

పూనుకోగలమని ప్రకటిస్తున్నారు. అదే జరిగితే స్కూళ్ళు తెరవాలనే ప్రయత్నం ఎంతవరకు నెరవేరుతుందో సందేహమే.

విద్యార్థుల నుద్దేశించి శ్రీ రావాడ అన్నమాటలు అక్షరలక్షలు చేస్తాయి.

"ప్రత్యేక తెలంగాణా సాధించబడే వరకు చదువులు ఆగవలసిన పనిలేదు. విద్యార్థులు భోజనంచేయడం, నీరు త్రాగడం మానుకోలేదు. అలాగే చదువులు కూడా ఆగకూడదు. ప్రత్యేక తెలంగాణా వచ్చేవరకు విద్యార్థులు చదువులు పోగొట్టుకోకూడదు" అన్నారు శ్రీ రావాడ. ప్రతి విద్యార్థి పాటించవలసిన హితవు ఇది.

— —

వాసవీ ప్రొవిషన్ & జనరల్‌స్టోర్సు
పప్పులవీధి–స్టోన్‌హౌస్‌పేట–నెల్లూరు
నెల్లూరు పురవాసులకు ఒక సదవకాశము
మేము ఇదివరకు ప్రకటించిన ప్రకారం మా సంస్థను 4–6–69 లేది ప్రారంభించినాము. ఇప్పటివరకు పురవాసులు మాకు తగు ప్రోత్సాహము నిచ్చినారు. కావలసిన నిత్యావసర వస్తువులు మావద్దనే తీసుకొనుచున్నారు. వారికి మా కృతజ్ఞత — ఇంతకుముందు ప్రకటించిన ప్రకారం మావద్ద మీకు కావలసిన అన్నివస్తువులు బాగుగా శుభ్రపరచి - ప్లాస్టిక్ సంచులలో ప్యాక్ చేసి సరసమైన ధరలకు మీ ఇంటి వద్ద మా కర్చులతోటి డెలివరీ యివ్వగలవారము. (రూ. 50/- లు విలువగల చిల్లరవస్తువులకే యిది వర్తించును.) ఈ సదవకాశము అందరూ వినియోగించవలసినదని మరొకసారి విన్నవించుకున్నాము. మావద్ద 777 మార్కు– పూరగాయలు - సాంబార్‌పొడిమొదలగునవి దొరకును — టాయలెట్ సామానులు, సబ్బులు వగైరాలు కంపెనీ దారులు నిర్ణయించిన ప్రకారం మీకు రొల్లకాలమందు దొరకును శుభకార్యములకు కావలసిన సామానులు ప్రత్యేక పర్యవేక్షణక్రింద ప్యాక్ చేసి సకాలంలో డెలివరీ ఇవ్వబడును–మీతృప్తియే మావాంఛ.
ఇట్లు–మేనేజింగు పార్టనర్:- వాకాటి సుబ్రహ్మణ్యం.

వ్యవసాయ ఆధునీకరణంలో నెల్లూరు ముందంజ

సబ్ మర్సిబుల్ పంపులు ప్రవేశపెట్టిన రమణారెడ్డిగారే, స్ప్రింక్లర్ ఇర్రిగేషన్‌నుకూడా దిగుమతి చేశారు!

నెల్లూరు జిల్లాలో సబ్ మర్సిబుల్ పంపులు ప్రవేశపెట్టి నీళ్ళు అసాధ్యం అనుకొన్న చోట పాతాళగంగను ప్రత్యక్షం చేసిన శ్రీ కాకాణి రమణారెడ్డిగారే స్ప్రింక్లర్ ఇరిగేషన్ విషయంలోకూడా వైతాళికులైనారు. వ్యవసాయ ఆధునీకరణంలో నెల్లూరుజిల్లా ముందంజవేస్తున్నదంటే, రమణారెడ్డివంటి అభ్యుదయ రైతుల ప్రగతిశీలత్వమే కారణం. ఏమైతేనేమి రమణారెడ్డి భగీరథుడేగాదు, అపర వరుణుడుకూడా!

స్ప్రింక్లర్ ఇరిగేషన్‌ను తెలుగులో కృత్రిమజల్లుల పారుదల పద్ధతి అనవచ్చు. ఈ పద్ధతి ప్రపంచంలో చాల చోట్ల వుంది; వెనుకబడిందనుకునే ఆఫ్రికా ఖండంలోకూడా వుంది; మనదేశంలోనూ కొద్దిచోట్లవుంది— లక్షలాది ఎకరాలు ఈ పద్ధతిలో సాగుచేయడం జరుగుతున్నది. మనరాష్ట్రం విషయం తీసుకుంటే హైదరాబాదు నగరానికి చుట్టుప్రక్కల ద్రాక్షతోటలకు స్ప్రింక్లర్ పద్ధతిలో నీరుకట్టబడుతున్నది. నిజాం షుగర్ ఫ్యాక్టరీ క్రిందకూడా చెరకు కొంత ఈ స్ప్రింక్లర్ ఇరిగేషన్ క్రింద వున్నదట. చిత్తూరులో ప్రభుత్వ ఆధ్వర్యాన ఒక స్ప్రింక్లర్ యూనిట్ పనిచేస్తున్నదట. ఎకరాకు సంవత్సరానికి పది ఇరవైవేలు ఆదాయంపొందే అనాబ్‌షాహి ప్రభువులు స్ప్రింక్లర్ పద్ధతి అమర్చుకోవచ్చు; చక్కెరఫ్యాక్టరీ ఈ సదుపాయాన్ని కల్గించుకోవచ్చు; అప్పులెక్కపెట్టి ప్రభుత్వ

మా కర్షక విలేఖరి

మూ చేపట్టవచ్చు; కాని ఒక సామాన్య రైతు, భగీరథ ప్రయత్నంతో పాతాళగంగను పైకితెచ్చుకొని, విశేష వ్యయప్రయాసలతో అటవీప్రదేశాన్ని వ్యవసాయక్షేత్రంగా రూపొందించుకొనుటలో తంటాలు పడుతున్న ఒక రైతు ఈ స్ప్రింక్లర్ పద్ధతిని ప్రవేశపెట్టడమనేది సాహసోపేతమైన విషయం. ఆంధ్రప్రాంతంలో ఆ సాహసవంతుడైన తొలి కర్షకుడు శ్రీ కాకాణి రమణారెడ్డి కావడం విశేషం.

—కొరవ 7 వ పేజీలో

నాణ్యతకు — మన్నికకు ప్రఖ్యాతి గాంచిన
మఫత్‌లాల్ వస్త్రములకు నెల్లూరుపట్టణములో
*** ద్వారక ***
మిల్లువారలచే అనుమతి పొందిన
మఫత్‌లాల్ గ్రూపుమిల్సు
అథరైజ్డు టెక్స్‌టైల్ షో రూమ్
ట్రంకురోడ్డు (చంద్రభవన్ ప్రక్కన) నెల్లూరు
దయచేయ ప్రార్థన
ఇది ఒక్కటిమాత్రమే మిల్లులచే అనుమతిపొందిన షాపు
ఇచ్చటనే నమ్మకముగా అన్ని వస్త్రములు మిల్లువారు నిర్ణయించిన ధరలకు లభించును.
అన్యదా జరుగు ప్రకటనలు వ్యాపారమునకు మాత్రమే.
నెల్లూరు పట్టణములో 'ద్వారక' ఒక్కటిమాత్రమే ప్రప్రథమముగా మిల్లులచే అనుమతి పొందినది.

ప్రకటన

ఇందుమూలకముగా యావన్మందికి తెలియజేయడ మేమనగా:- కందుకూరు తాలూకా, కరేడు గ్రామ కాపురస్థుడైన మంచిరాజు సుబ్బరామయ్య కొమార్డు వెంకట్రామయ్య అనునేను 25-7-69 తేదిగల 'జమీన్‌రైతు' పత్రికలో ఒక ప్రకటనచేసి యుంటిని. అందులో కందుకూరుతాలూకా, కరేడు గ్రామ కాపురస్థుడు ప్రస్తుతం నెల్లూరుటవును సంతపేటలో కాపురము చేయుచు కలప వ్యాపారస్థుడు అయిన లింగారెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారి ద్వితీయపుత్రుడు లింగారెడ్డి వెంకటరమణారెడ్డి దొమ్మిగా నాచేత 18-7-69 తేదిన రాత్రి షుమారు 9-30 గంటలప్పుడు చేవూరు అడవిలో తీసుకొనిపోయి బలాత్కరించి రివిన్యూస్టాంపులు అంటించిన మడచిన రెండు కాగితములపైన ఇదిగాక మరిరెండు వట్టికాగితములపై నా సంతకములు పెట్టించినట్లు ప్రకటించియుంటిని. అందులో కనుపరచినట్లు పై లింగారెడ్డి వెంకటరమణారెడ్డికిగాని అతనికి సంబంధించిన ఇతరులకుగాని మరి ఏ ఇతరులకుగాని యీ నాటివరకు అనగా 28-7-69 తేదివరకు నేను ఎవ్వరికి బాకీవుండి ఏలాటి ప్రాంశరినోట్లు వ్రాసియిచ్చినదిగాని లేక వ్రాయించి యిచ్చినదిగాని యుండలేదు. ఏలాటిఅగ్రిమెంట్లు కరారులు వగైరా నేను ఎవ్వరికిన్ని వ్రాసియిచ్చి యుండలేదు. అలాంటివి ఎవ్వరైనా దురుద్దేశ్యముతో సృష్టించి యున్నయెడల అవి చెల్లనేరవు.

ఇట్లు,
మంచిరాజు వెంకట్రామయ్య,
S/o సుబ్బరామయ్య.
కరణము — కరేడు.

అవనిగడ్డ ము॥ మే॥ కోర్టులో

E. P. 4 of 69 O. S. 74 of 67

వనువులేటి ... నరసమ్మ -డిక్రీహోల్డరు.
మేడిశెట్టి రాఘవమ్మ — జె. డి. ఆర్.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై కోర్టువారివలన 8-9-1969 తేది ఉదయము 10 గంటల లగాయతు యాలము జరుపబడును. కావలసినవారు పాడుకొనవచ్చును.

కృష్ణా డిస్ట్రిక్టు చల్లపల్లి సబ్‌డిస్ట్రిక్టు వారి యిలాకా పెదయాదర శివారు, నారాయణపురం గ్రామములో ఈ నెంబరు జె. డి. ఆర్. కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములుగలిగి, ఈ నెంబరు డిక్రీబాకీ క్రింద దాఖలుగావుండి యాలము కావలసిన ఆస్తివివరము:-

1-వ అయిటము:—

ఆర్. యస్. నెం. 522	}	ఎ 1-00 టు
,, నెం. 523		
ఆర్. నెం. 522	}	ఎ 0-26 టు
,, 526		
	మొత్తము 1-26	
	లేక 0-50 హెక్టార్లు.	

[తూ] వంటలో దె [ద] దారపురెడ్డి అమ్మయ భూమి [ప] హరిజనుల భూమి [ఉ] చల్లపల్లి రాజావారిభూమి. ఇ. సి. దాఖలా లోబడవలసిన అన్యాక్రాంతములు లేవు వాది కిమ్మతు రూ. 1500/- లు. అమీనా కిమ్మతు రూ. 2520/- లు.

—పసుమర్తి లక్ష్మీకాంతం,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

> **పసిరికలు -**
> **- కామెర్లు**
> తయవతవవిలేదు
> •
> డాక్టరు సి. రామయ్యంగారు.
> ముగాడామూ ఊ ...

జమీన్‌రైతు

శ్రీ సౌమ్య నిజ అషాఢ బహుళ చవితి శుక్రవారం 1-8-1969

చదువు సంధ్యాలు

రాజకీయాలకులోనై మన దేశంలో, ముఖ్యంగా మనరాష్ట్రంలో, చదువులు నన్నగిల్లిపోతున్నాయి. పాఠశాలలు, కళాశాలలసంఖ్య పెరిగేకొద్దీ, చదువుల సంగతి దేవుడెరుగు, క్రమశిక్షణా రాహిత్యం శిఖరాలందుకొని, దేశ భవిష్యత్తు చీకటిగా సాక్షాత్కరిస్తున్నది. చదువుకు సంబంధించి మరో సమస్య- హైస్కూళ్ళు, కాలేజీలు అవధులులేకుండా పెరిగిపోతున్నా; వున్నవాటిలో సెక్షన్లు, 'షిఫ్టు'లు ఎక్కువైపోతున్నా, విద్యార్థులరద్దీతో పోలిస్తే ఆ పెరుగుదల స్వల్పమనిపిస్తున్నది. మూడోవిషయం-విద్యా విధానంలో ప్రభుత్వ అస్థిరనిర్ధానాలు, అశ్రద్ధ, నిర్లక్ష్యం అడుగడుగున ద్యోతకమవుతున్నాయి. ఏమైతేనేమి అకారణం కనుపించని స్థితిలో వున్నాయి మన స్కూళ్ళు, చదువులు.

ఇప్పుడు జూనియర్ కాలేజీల సంగతే తీసుకుందాం. ఈ ఆలోచన, ప్రతిపాదన ఎంతోకాలంగావున్నా; ఆ కాలేజీలు ఎక్కడెక్కడ నెలకొల్పాలనే విషయంలో ఇప్పటికైనా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చిందా అనే సందేహం కలుగుతున్నది. విద్యాసంవత్సరం ప్రారంభమైనా, స్థలాలు నిర్ణయం కాలేదు; స్థలాలు నిర్ణయమైనా కాలేజీలు వెంటనే ప్రారంభం కాబోవు; కాలేజీలు ప్రారంభమైనా పుస్తకాలు తయారు కాలేదుకాబట్టి చదువులు సాగవోవు. ఏమిటో విద్యావిషయాల్లో ప్రతిదీ గందరగోళంగా, అయోమయంగా, అగమ్యగోచరంగా వుంటున్నది- పి. యు. సి. ప్రయోగంవలెనే, ఇదీ విఫలమవుతుందని చెప్పడం తొందరపాటు కావచ్చుగాక; ఈ అనిశ్చిత పరిస్థితులే కొనసాగితే ఇదీ విఫలంకాక తప్పదు.

ఈ అనిశ్చితస్థితికి రాష్ట్రంలోని రాజకీయ అనిశ్చితతే కారణమని చెప్పవచ్చు. అది వాస్తవంకూడా కావచ్చు. కాని రాజకీయ ఒడిదుడుకులు ఒకనాటికి పోయేవికావు; ఎప్పుడూ ఏదో ఒక రూపంలో వుండనే వుంటాయి. రాజకీయవాదులు, రాజకీయ పార్టీల స్వార్థపరతకు విద్యార్థిలోకం ఇప్పటికే కోలుకోలేనంత దెబ్బతిన్నది; తింటున్నది. దానికితోడు ప్రభుత్వ స్థాయిలోకూడా అశ్రద్ధ జరిగితే ఇక చదువు సంధ్యలకు స్వస్తిచెప్పడమే బాగుంటుంది. ఎన్ని రాజకీయక్లిష్ట పరిస్థితులున్నా, విద్యావికాసానికి అవి విఘాతం ప్రతిబంధకం కాకుండా ఏదైనా ఏర్పాటుండడం అవసరం.

జూనియర్ కాలేజీల విషయం తీసుకుంటే, వీటి సంగతి ఇంకా అస్తవ్యస్తంగానే వుంది. జూనియర్ కాలేజీ కావాలంటే వేల లక్షలు విరాళాలు కావాలని, భూములు కావాలని షరతులు పెట్టారు. విరాళాలు ఇంత తొందరలో వసూలు కావడం సాధ్యమా? ఇమడిచేనే కాలేజీ ప్రారంభిస్తామంటే, ఈ సంవత్సరం ప్రారంభించగలరా? ఇక ఇప్పటికి పుస్తకాలే అచ్చుకాలేదు; తెలుగులో బోధించడానికి అనుభవం పొందిన అధ్యాపకులు లేరు. ఇవన్నీ పోయినా, పదవతరగతి ఫలితాలనుబట్టి ఈ సంవత్సరం ఈ జూనియర్ కాలేజీలన్నిటికి సరిపోయేంతమంది విద్యార్థులు దొరకుతారా అనే అనుమానం ఒకటుంది. ఎస్. ఎస్. ఎల్. సి. ఫెయిల్ అయిన విద్యార్థులను జూనియర్ కాలేజీలలో చేర్చుకుంటే తప్ప. తగినంత సంఖ్య వుండదని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇప్పుడున్న కాలేజీలలో ప్రారంభం కాబోయే రెండేళ్ళ ఇంటర్మీడియట్ కోర్సుకే చాలినంతమంది విద్యార్థులు చేరరని అంటున్నారు. అటువంటప్పుడు ఈ జూనియర్ కాలేజీలకు ఎక్కడనుండి వస్తారు? అందువల్లే మాకు అనిపిస్తున్నది. -ఏ సౌకర్యాలు లేకుండా, సకాలంలో ప్రారంభించనూ లేకుండా తొందరపాటుగా జూనియర్ కాలేజీలను తెరిచే బదులు; తాపీగా అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకొని, పుస్తకాలు గిస్తకాలు తయారుగా వుంచుకొని, అధ్యాపకులకు తగినంతగా శిక్షణ ఇప్పించుకొని వచ్చే సంవత్సరం సకాలంలో ప్రారంభించడం ఏ విధంగానైనా, ఎవరికైనా ఇబ్బందిగా వుంటుందా? ఈ సంవత్సరం వరకు ప్రస్తుతం వున్న పెద్ద కళాశాలలలే రెండేళ్ళ ఇంటర్మీడియట్ కోర్సు అవసరాన్ని తీర్చలేవా? ఇది ఆలోచించదగిన పరిశీలించదగిన అంశాలని మా అభిప్రాయం.

జూనియర్ కాలేజీలను ప్రారంభించడంలో ప్రభుత్వం ఈదశలో వెనక్కుపోతుందని మేమనుకోము. అందువల్ల నెల్లూరుజిల్లా విషయం కొంత ప్రస్తావిస్తాము. ఈ జిల్లాకు మొదట నాలుగన్నారుకాని; ఇప్పుడు మరొకటి పెంచారు; ఐదవది సూళ్ళూరుపేటకు వస్తున్నది. నెల్లూరు టవునుకు సంబంధించి ఆర్. ఎస్. ఆర్. అనుకున్నది, అది అదృశ్యమై సెంట్ జోసెఫ్ గరల్స్‌స్కూలుకు వచ్చింది. ఈ మార్పు ఆశ్చర్యకరమైనదేకాదు, అత్యంత అసౌకర్యమైనదికూడా జిల్లాలో ఎనిమిది కాలేజీలుంటే; అందులో రెండు నెల్లూరుటవునులోవున్నాయి; అరెంటిలో బాలురకువున్న కాలేజీ ఒక్కటిమాత్రమే. జిల్లా కేంద్రంకాబట్టి నెల్లూరు కాలేజీలకు రద్దీఎక్కువగానేవుంటున్నది. వుంటుంది. అందులో ఒక్కటైన వి. ఆర్. కాలేజీ పరిస్థితి చెప్పలేము. స్త్రీల కళాశాలలో ఒక సెక్షనుకాదు, ఎన్ని సెక్షన్లకైనా అవకాశముంది. ఆ అవకాశం వి. ఆర్. కాలేజీలో లేదు. అందువల్ల ఆర్. ఎస్. ఆర్. హైస్కూలును జూనియర్ కాలేజీ చేసివుంటే బాలురబాధలు తప్పేవి; నెల్లూరు టవున్‌లో దాదాపు అర్ధభాగంగా వున్న స్టోనుహౌస్‌పేట ప్రాంతానికి సౌకర్యంగా వుండేది టవునులో బాలికలకంటే, బాలురకే మరోజూనియర్ కాలేజీ అవసరమనేది గుర్తించి, జరిగిన మార్పును రద్దుచేయుమని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ విషయంలో మునిసిపాలిటీ ఎందుకు మౌనం వహించిందో అర్థం కాదు. వారు చొరవ, శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాము.

జూనియర్ కాలేజీలకు విరాళాలు చెల్లించాలనే పద్ధతి ఆరోగ్యకరంగాలేదు. విరాళాల వ్యవహారంతో నడిచే స్కూళ్ళ పరిస్థితి చూస్తూనేవున్నాము. ఆ హైస్కూళ్ల పరిస్థితికి ఈ కాలేజీలు రాకూడదని మా అభిమతం. తగిన భవనాలు, పరికరాలు, లేబొరేటరీలు, తదితర సౌకర్యాలతో జూనియర్ కాలేజీలు నిండుగా పనిచేయాలని మా అభిప్రాయం. ఇప్పుడు సూళ్ళూరుపేట, కనిగిరి, ఆత్మకూరులే తీసుకోండి- విరాళాలు సేకరించడం సాధ్యమా? బుచ్చి నంవన్నమైన ప్రదేశమే కావచ్చు. లక్షలు రావడం సులభమా? ఐదుఐదులు అత్యవసరమైన చోట రెండు కాలేజీలు పెట్టినా సంతోషమే కాని, విరాళాలతో జూనియర్ కాలేజీల స్థాపనను ముడిపెట్టడం మంచిదికాదని చెప్తున్నాము.

ఈ వారం విశేషాలు

పాపం దేశాయ్!

మాజీ ఉపప్రధాని, మాజీ ఆర్థికమంత్రి అయిన మొరార్జీదేశాయ్‌గారు వ్యస్తుతం హాయిగా తన జీవిత చరిత్ర వ్రాసుకుంటున్నారట. ఇప్పటికే 500 పేజీలైందట. 1952 దాకా రచన వచ్చిందట. అధికారం పోయిందనే ఆక్రోశంతో ఏదీ తేలవేసే బాపతులో చేరకుండా గుంజె గ్వంతో నిగ్రహవంతుడుకాకుండా 'స్వియ చరిత్ర' రచనలో నిమగ్నులై వుండటమంటే సామాన్యమైన విషయమేమీ కాదు గదా. మన భారతీయ కాంగ్రెస్ నాయకుల జాతికి యిది పూర్తి విరుద్ధంకదా!

రాష్ట్రపతి ఎన్నికలు

ఆగస్టు 16 తేదితో రాష్ట్రపతి ఎన్నికలు పూర్తయి, 17 రాష్ట్ర రాజధాని నగరాలనుండి వోట్లపెట్టెలు ఢిల్లీకిచేరి, ఆగస్టు 20 తేది నుండి వోట్ల లెక్కింపు ప్రారంభమవుతుందట ఆ రోజు రాత్రికల్లా వోట్లు లెక్కింపు పూర్తయి ఫలితం ప్రకటింపబడుతుందట.

నామినేషన్ పత్రాలు సక్రమంగా వున్నట్లు అంగీకరింపబడిన అభ్యర్థులెవరూ పోటీనుండి విరమించుకోలేదు. అలా ఎప్పుడూ చొర్డరేకదా. అంతే ఇప్పుడు రంగంలో ప్రధాన అభ్యర్థులు- శ్రీయుతులు నీలం సంజీవరెడ్డి వి. వి. గిరి, సి. డి. దేశముఖ్; ఉమగ్గురుగాక మరో 12 మంది మొత్తం పదిహేనుమంది వున్నారు. ఈ పన్నెండుమందిలో వొక స్త్రీ (మహారాణి గురుచరణ్ కౌర్) కూడా వున్నది.

1967 లో జరిగిన రాష్ట్రపతిఎన్నికలలో మొత్తం పోటీ చేసినవారు 17 మంది అభ్యర్థుల్లో తొమ్మిది మందికి వొక్కవోటు కూడా పడనివిషయం పాఠకులకు విదితమే. నిజమైన త్రికోణపు పోటీ అనేది యీ సారే ఏర్పడ్డది.

ఉపరాష్ట్రపతి ఎన్నికలు కూడా ఈ నెలాఖరులోగా జరిగిపోతాయి. నామినేషన్లు ఆగస్టు 9 తేది, పరిశీలన 11 తేది, ఉపసంహారణ 14 తేది. పోలింగ్ ఆగస్టు 30 తేది జరుగుతుంది. పార్లమెంటు సభ్యులు మాత్రమే వోటర్లు గనుక కాంగ్రెస్ పక్షంవారే గెల్చుకొంటారని చెప్పవచ్చు. కాంగ్రెస్‌అభ్యర్థి ఎవరైంది యింకా తేలలేదుకాని, ఇంకో రెండుమూడు రోజుల్లోనే ఆ అభ్యర్థిపేరు బయటపడవచ్చు ఇప్పటివరకు వినవస్తున్న పేర్లలో చెప్పుకోతగ్గవి గుల్జారీలాల్ నందా, మైసూరు గవర్నరు జి. ఎస్. పాఠక్, రాజ్యసభ డిప్యూటీ చేర్మెన్ శ్రీమతి వైలెట్ ఆల్వా.

ఇక నీలం సంజీవరెడ్డిగారి రాజీనామా అనంతరం ఖాళీఅయిన లోకసభ స్పీకరు పదవికి రేపు 8 తేది ఎన్నిక జరుగుతుంది. పేర్లేమో చాలా వినబడుతున్నాయి.

కొరవ 11 వ పేజీలో

జనవాణి

అభినందించలేని ఆంధ్ర మంత్రివర్గం

గతవారం మీ సంపాదకీయంలో-'ఈ నాటికైనా మంత్రివర్గ విస్తరణను క్రియాత్మకంచేసినందుకు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగార్ని అభినందించవచ్చునేమో!-' అన్నారు.

మీరుతప్ప సామాన్య ప్రజలెవ్వరు దీన్ని అభినందించరు. ఈ విస్తరణవల్ల మంత్రివర్గం బలహీనమైనది. మంత్రి అంటే విలువలేకుండాపోయింది. మంత్రుల జీతాలక్రింద, వాళ్ళకు చేయవల్సిన ఇతర ఏర్పాట్లక్రింద ప్రభుత్వానికి ఖర్చులెక్కువవుతాయి. తద్వారా బడ్జెటులోటు అది పూర్తిచేసేందుకు యింకా అధికపన్నులు యిట్లా ఈ విస్తరణవల్ల సామాన్యప్రజ హానికిరంగా ఏర్పడవలసివుంటుంది.

తెలంగాణా వుద్యమం మూలంగా యిన్నాళ్ళకు జరిగిన యీ మంత్రివర్గ విస్తరణ చూస్తుంటే ఆ వుద్యమం మంత్రులకోసమా లేక ఆ ప్రాంతాభివృద్ధికోసమా? అనే మీమాంస కలగకపోదు. ఎవరో ఎల్లయ్యలకు, పుల్లయ్యలకు మంత్రిపదవులు ధారాళంగా పంచినంతమాత్రాన తెలంగాణా ప్రజలకు సంతృప్తి కల్గుతుందా? ఈ లెక్కన ప్రతివొక్క శాసనసభ్యుడు మంత్రిఅయితే పోవలిసం వసుందా?

నాయుడుపేట —పి. సుబ్బారావు.

బుచ్చిరెడ్డిపాళెం మంచినీటి పథకం

గతవారం మా బుచ్చి మంచినీటి పథకంగూర్చి మీరుచేసిన వ్యాఖ్యానం చూదాను. అపోహలకు అస్కారంలేకుండా సమాధానం వ్రాయవల్సిన అవసరం కనపడుతున్నది.

బుచ్చి మంచినీటి పథకం మొదట అర్థభాగం గ్రాంటుక్రింద మంజూరైంది. అర్థభాగం పంచాయతీయే భరించవల్సి వుంటుందిగనుక, నేను తంటాలుపడి కడప- హైద్రాబాదులచుట్టూ తిరిగి 87½ శాతం గ్రాంటువచ్చే విధంగా మంజూరు వుత్తర్వులను తెచ్చుకోగలిగాను. వెంటనే ఎస్టిమేట్లు, ప్లానులు, డిజైన్లు వగైరాలు పూర్తికాకపూర్వమే సదరుపనికి పునశ్ఛమించి 1967 ఆగస్టులో పనులు ప్రారంభించాము. కాని పునాదుల్లో నీరు అధికంగావుండి కాంక్రీటు వేసేందుకు వీలుపడక ఇంజనీరింగువారి ప్రయత్నాలు విఫలమై ఫిబ్రవరిదాకా పనులు జరగనప్పటికీ, అనతి వాటనెల కాలంలో 30 అడుగులదాకా పని పూర్తిచేయడమైంది. పైపులైనుకు కావల్సిన మెటీరియల్స్, మోటారు వగైరా పనులుకాలం సకాలంలోనే కొనుగోలు చేయడమైంది. 1968 అక్టోబరు నెలలో మిగతా పనులన్నీ పూర్తిచేయాల్సిందిగా వుత్తర్వులు వచ్చినందున, మళ్లీ పనులకు పునశ్ఛమించి 1969 మార్చి

—కొరవ 11 వ పేజీలో

లోకవృత్తం

లోకసంచారి

● నిగ్సన్‌ను మనీషిగా మార్చిన వినయం, విశాలదృక్పథం!
● నిగ్సన్ ప్రపంచ పర్యటన- అమెరికా రష్యా సంబంధాలు
● అటు సర్వయూరప్, ఇటు సర్వ ఆసియారక్షణ పథకాలు వస్తే....



టి. శే. జవహర్‌లాల్ నెహ్రూ జపాన్ పిల్లలకు బహూకరించిన ఏనుగు 'ఇందిర'. టోక్యోలోని యునో జంతుప్రదర్శనశాలలో వేలాది జపానీ బాలబాలికలకు ఆదివారాలపూట ఈ ఏనుగు ఆటవస్తువైంది. దీనితో వారు 'టగ్ ఆఫ్ వార్' ఆట ఆడుతున్నారు.

అమూల్యమైన దేదైనా వుందా? వున్నది. ఒక్క నియమం. ఆ నియమంలో ఏమైనది? ఈ వృధ్వి పైవున్న ప్రజలంతా మానవచరిత్రలో ఒక్కసారి ఏకమైనారు. ఎందులో? చంద్రమండల యాత్రికులు సాధించిన ఘనకార్యాన్ని ప్రశంసించడంలో! క్షేమంగా వారు తిరిగిరావాలని భగవంతుని ప్రార్థించడంలో! అవి నిగ్సన్ పలుకులు. యాత్రికులు భద్రంగా భువిని చేరకముందు ఆయన పలికిన పలుకులు.

నిగ్సన్ పల్కినా అది నిజమే.

ఐతే పోప్ హెచ్చరికను గమనించవలెను. "ఎంత సాధిస్తే అంత వినయం కావలెను. నమ్రతా బుద్ధితో కార్యాలు సాధిస్తూపోవలెను."

ఈశ్వరునియందు నమ్మకం లేనివారికి (వీరిసంఖ్య కమ్యూనిస్టు, కమ్యూనిస్టేతర సీమలలో విశేషంగా అధికమవుతున్నది) ఈ భావాన్ని ఏ విధంగా వెలిబుచ్చవలెనో తెలియడంలేదు. మానవ కల్యాణ ధర్మం అనే మహాశ్వనంగ్యానికి మనసా-వాచా-కర్మణా అర్పణ అయినట్టుగా భావించి, ఎంతటి ఘనకార్యం సాధించిన మానవుడైనా వినమ్రుడై కర్తవ్యపాలన చేస్తూపోవలెను.

అది చాల అవసరం. ఆ వినయాన్ని సైతం నిగ్సన్ క్షేమగ్గా ప్రదర్శించినాడు. ప్రపంచ విజయాల తర్వాత రష్యన్లు గావించిన భేరీనాదాలను ఆయన ఆదేశించలేదు. కాగా "ఇందులో మాతోవచ్చి అన్ని దేశాలవారూ కలియండి" అని ఆయన ప్రపంచ ప్రజానీకాన్ని ఆహ్వానించాడు.

2000 సంవత్సరంలో జీవరాశిగల క్రొత్తప్రపంచాలను మానవుడు దర్శిస్తాడని అమెరికా అధ్యక్షుడు అభిలాదాడు. బుధుడో, కుజుడో, వీగ్రహంలో జీవంకన్పిస్తుందో?- అని ఆ అంశాన్ని ప్రశ్నార్థకంగా వదలివేశాడు.

ఇంకా ఏమన్నాడో విన్నారా? వినండి: "చంద్రునిమీద వేసిన అడుగులు కన్పిస్తూవుంటే, నిరాశకు తావులేదనిపించింది. ఆశావాదులమై జీవించవచ్చును. అంత రిజాన ఈ పని జరిగితే, వృధ్విపై ఇంకా ఎన్నో గొప్పకార్యాలను మనం సాధించగలమోగదా అనిపించింది."

చంద్రమండలంపై జరిగిన అద్భుతమైన సంఘటనకై అమెరికానే ప్రశంసించుకున్నాడా నిగ్సన్? లేదు. అమెరికన్ విద్యార్థులలో కొందరితో ముచ్చటిస్తూ ఆయనన్నాడుగదా! : "ఇది విశేతల కార్యంకాదు. అన్వేషకులకార్యం. మానవాళి అంతటివళ్లాన జరిగిన అన్వేషణ."

ఈ సమయంలో అమెరికా అధ్యక్షునికి ఒక స్వల్పమైన సంతాపకారణం కలిగింది: "సగం ప్రపంచం ఈ దృశ్యాన్ని టెలివిజన్‌లో చూడడంలేదు." (ఆ ప్రపంచం ఎర్రదది). వెంటనే మళ్ళీ ఆయన హర్షధ్వానాలమధ్య ప్రకటించాడు: "రష్యన్లు చాలమంచివారు, చైనావారు అటువంటివారే."

ఈ వినయం, ఈ విశాలమయిన దృక్పథం, స్నేహపాత్రత, విశ్వప్రపంచ భావన నిగ్సన్ అనే మనిషిని మనీషిగా కాసేపటికి మార్చివేసినవి.

—తరువాయి 10 వ పేజీలో



అమెరికా అధ్యక్షుడు నిక్సన్

మార్క్సిస్టులు రష్యా చైనాలకు దూరమైనారు — ఇండియాకూ దూరమైతే వలయం సంపూర్ణం!

చవాన్ ఛత్రపతి శివాజీ ఛాయలు కన్పరుస్తున్నారే! లేకుంటే, గృహమంత్రిగా కేంద్రంలో వున్నంతమాత్రాన మార్క్సిస్టు నాయకులను సంజాయిషీ ఇమ్మని పిలుస్తాడా? పిలవంగానే వస్తారని అనుకున్నాడా?

చివరకు అతడికి రావలసిన సమాధానమే వచ్చింది: 'గోపాలన్ అక్కడే కన్పిస్తాడుగా, అడగరాదూ?'

అడగకుండానే గోపాలన్ అందరిని సంతృప్తిపరచే ప్రకటన చేశాడు. మును పటి ప్రకటనను గూర్చి ప్రశ్నించే ప్రసక్తి అపోహ పడలేదని ఆయన రుజువు చేశాడు. పొరపాటు సుందరయ్య ఊహాగానంలో, తాత్పర్య వివరణలో, పద ప్రయోగవ్యాఖ్యలో వున్నది.

ఈ సందర్భంలో జననంఘీయుల ఆవేశంతో అసలు సమస్య మూలపడింది. కమ్యూనిస్టులంతా రష్యా, చైనా బావతువారనే ఆరోపణ బిగ్గరగా రావడంతో మార్క్సిస్టుల గొడవ మూలనపడ్డది.

ఇందులో ఎవరికీ తెలియని విషయం ఏమీలేదు. నగ్జలైట్లు తమకైన భావాన్ని కొని తెచ్చుకొడానికి చేయవలసినదంతా చేస్తున్నారు. ఆ తర్వాత మార్క్సిస్టు నాయకులు అంతపనీ చేస్తున్నారు. వీరి దగ్గర దారిలోనుంచి తొలగితే, ఇక కమ్యూనిస్టులే (రైటిస్టులు) మిగిలివుంటారు. వారితో ఎట్లా మెలగవలసిందీ అనుభవపూర్వకంగా ఇండియా ప్రభుత్వానికి తెలుసును.

అసలు ఎవరికైనా రాజ్యాంగం ప్రసక్తి



హోం మంత్రి చవాన్

అనవసరం. విప్లవం బలప్రయోగం ద్వారా నీవు తెగలిగితే రాజ్యాంగం అడ్డురాదు. రాజ్యాంగం ఒక ఆదర్శవాదం కాదు. సమాజంలో అనేక ఆదర్శవాదాలుంటవి. ఇందులో తాత్కాలికంగా దేనికి పైచేయిగావుంటే దానికి రాజ్యాంగసభలో ప్రభావం వుంటుంది. అశరాలా రాజ్యాంగంలో ఎప్పటికీ చక్కని పలుకులే వుంటవి. కాని, ఆ రాజ్యాంగపు లక్ష్యాల అమలు కావడం సమాజంలోని శక్తుల బలాబలాలపై ఆధారపడి వుంటుంది

రష్యాలో విప్లవం తన వశమైనవుడు లెనిన్ రాజ్యాంగ నిర్మాణ సభను రద్దుచేశాడు. రాజ్యాంగాన్నే రానివ్వలేదు. బోల్షివిక్‌పార్టీ ప్రభుత్వాన్ని చేపట్టి నడిపించింది. ఆ పార్టీ తయారుచేసిన ప్రణాళికే దేశానికి రాజ్యాంగం.

భారతదేశంలో విప్లవం ఆ దశను దాటింది. రాజ్యాంగం ప్రశంసనీయంగా తయారైనది. అమల్లో పేచీలువుంటే, భారత సమాజంలోని శక్తుల స్థితిగతుల వలన అవి ఏర్పడినవి.

బీమా కంపెనీల జాతీయం, రాజప్రముఖుల విడుదల, ఇప్పటి బ్యాంకుల జాతీయం, కార్మికావళికి నడుపాయాలు- సంఘటిత శక్తి సమకూర్చే సరళి, కర్షకావళి అభ్యుదయ పథగాములై ప్రయాణించడానికి వసతి-ఇవన్నీ ఇప్పటి రాజ్యాంగం ద్వారా సాధ్యం.

ఎన్నికలలో నెగ్గలేమని మార్క్సిస్టులు చెప్పగలరా? రెండురాష్ట్రాలు వారి వశమై వున్నవి. కేంద్రం వారి చేష్టలను సహించినది. ఇటువంటి రాజ్యాంగాన్ని కూలద్రోసుకుంటే తాను కూర్చున్న కొమ్మను తానే తెగనరుక్కున్నట్లవుతుంది.

ఈ మాత్రం తెలుసుకోడానికి పెద్ద పాండిత్యం అక్కరలేదు. కాని, మస్తిష్కాలలో విపరీతంగా గందరగోళం వ్యాపించి వున్నపుడు దారీ, తెన్నూ కానరావు.

మార్క్సిస్టులు రష్యా, చైనాలకు దూరమైనారు. భారతదేశానికి దూరమైపోతే వలయం సంపూర్ణమవుతుంది. అందులో పడి బయటకు రాలేరు.

కాని, మార్క్సిస్టులను కమ్యూనిస్టులను కల్పడానికి జరిగే ప్రయత్నం అగలేదు. అది కొనసాగినా, రష్యాపట్ల ఆదరాన్నిచూపే బలమైన కమ్యూనిస్టువర్గం ఒకటి, చైనావట్ల అభిమానంగల మరొక కమ్యూనిస్టువర్గం మిగిలివుంటవి.

* * *

రాజ్యాంగపు చర్చ తర్వాత తీవ్రంగా చర్చనీయాంశమైనది బ్యాంకుల జాతీయం సమస్య. ఎవరెవరి అభిప్రాయాలు ఎటువంటివో స్పష్టంగా తెలుస్తూనే వున్నది.

సిండికేట్, జనసంఘ, స్వతంత్ర వీరులు బ్యాంక్ జాతీయం అపకారి అనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ప్రధానమంత్రి, డి.ఎం.కె. సోషలిస్టు-కమ్యూనిస్టు పార్టీలవారు బ్యాంక్ జాతీయానికి సంపూర్ణంగా అనుకూలురు. ముమ్ముందు ఈ బావతుగా రాజకీయమైన పొత్తులు కుదిరితే మనకు ఎవరెవరో తెలిసినట్లు వుంటుంది

— తరువాయి 10 వ పేజీలో

వారం వారం

గ్రాము : భారత్. టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

** రెడ్డీస్ కాఫీపొడి

** భారత్ వక్కపొడి

పేరు ప్రఖ్యాతి చెందినవి.

—— విక్రేతలు ——

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెని

ట్రంకురోడ్డు—కావలి.

కథ

పూజాపుష్పం

మాధవి రవీంద్రుని ప్రేమించింది. చంద్రుడు మాధవిని ప్రేమించాడు. తెలుగు సినిమా కథలావుందనుకుంది తన జీవితం, మాధవి.

వివాహమంటూ చేసుకుంటే మాధవినే చేసుకోవాలనుకున్నాడు రవీంద్రుడు. చంద్రుడు కూడా అదే నిశ్చయించుకున్నాడు.

మాధవికి రవీంద్రుడంటే ప్రాణం. అతను తన జీవిత భాగస్వామి కాకపోతే తన జీవితమే నిరర్థకమనుకుంది మాధవి.

చంద్రుడంటే మాధవికి ఇష్టంలేదు. తననే పెండ్లిచేసుకోవాలని పట్టుపట్టడంతో కొంత కష్టంగావుండేది మాధవికి.

ఒకరిప్రేమ విషయం వరొకరికి తెలియదు. రవీంద్రునికి, చంద్రునికి అసలు పరిచయమేలేదు.

తల్లిదండ్రులు మాధవికి వివాహం చెయ్యదలచారు. అప్పటినుంచి మాధవికి ఒక గడ్డుసమస్య ఎదురైంది.... ఏమైనా కాని, తల్లిదండ్రులను ఎదిరించైనా, రవీంద్రుని తప్పిత వివాహం చేసుకోలేననుకుంది మాధవి. రవీంద్రుని విషయం తల్లిదండ్రులతో చెప్పేందుకు, వారి గది దగ్గరకు వెళ్ళింది. వారు తన విషయమే మాట్లాడుకుంటుంటుంటే, బైటనే ఆగిపోయింది. ....వారిమాటలంతా విన్నది. స్థంభించిపోయింది. అందమైన ఆమె ముఖంపైన గంభీరమైన విషాదచ్ఛాయ పడింది. అక్కడ నిల్చోలేక తన గదికివచ్చి నిలువునా మంచంమీద కూలిపోయింది.

ఆ రాత్రంతా నిద్రస్థానాన్ని ఆలోచనలు ఆక్రమించి ఆమెను కలవరపరచాయి.... జడివానతో నీటి బిందువులు నిలవటంవల్ల బరువుతో వంగిపోయిన పువ్వులా మాధవి మనస్సు వ్యధాభారంతో కృంగిపోయింది.... తామ ఏదీ ఎరగనట్లు 'రాత్రి' మౌనం దాల్చింది. ఆకాశం, తెల్లని చుక్కల నీలిరంగు చీరధరించి వున్నచంద్రుని హృదయానికి హత్తుకొని మత్తుగా నిద్రిస్తూవుంది.

'రవీంద్రుని తనవానిగా చేసుకునేదెలా? జీవితాంతమూ అతని సహచర్యం పొందెదెలా?' - అన్న విషయం మాధవిని ఆందోళన పరచింది.

మాధవి తండ్రి, చంద్రుని తండ్రి చిన్ననాటి స్నేహితులు, అందులోను ఏకకులస్తులు, అందువల్ల మాధవి తల్లిదండ్రులు, మాధవిని చంద్రునికిచ్చి వివాహం చెయ్యదలచారు. ఆ విషయం మాధవికి చెప్పారు. మాధవి కన్నీరు కార్చింది - రవీంద్రుని వివాహమాడలేనందుకుకాదు, చంద్రుని వివాహమాడుతున్నందుకు.

మాధవికి, చంద్రునికి ఒక శుభ మహుర్తాన వివాహం జరిగింది. మాధవి,

శ్రీ గ్రిద్దలూరు గోపాలరావు

రవీంద్రుల పవిత్ర ప్రేమగాథ విన్నవారు విస్తుపోయారు.

వివాహమైన వారంరోజుల తర్వాత ఒకరోజు మాధవి రవీంద్రుని యింటికి వెళ్ళింది. రవీంద్రుడు తనగదిలో మౌనంగాకూర్చొని కిటికీలోంచి ఎక్కడో చూస్తున్నాడు. బైట మెల్లిగావీస్తున్న గాలికి రావిచెట్టు ఆకులు రాగాలు తీస్తున్నాయి. అందులో రాగద్వేషాలు ధ్వనిస్తున్నాయి.

ఏదో ఆత్మీయత తనహృదయాన్ని తాకినట్లనిపించింది. తిరిగిచూచాడు. మాధవి నిల్చొనివుంది. మామూలుమాధవి కాదు క్రొత్త పెళ్ళికూతురు. కంచి పట్టుచీర, శరీరమంతా నగలు, సెంటువాసనల శరీరం, ఏదో నూతనతేజస్సు; లక్ష్మీదేవిలా కళకళలాడుతూ కనపించింది. ఆమె చిరునవ్వుతో పలుకరించింది, రవీంద్రుని.

రవీంద్రుడు ఆమెను అలాగే చూస్తున్నాడు. "నాఅందాన్ని చూస్తున్నారా" - అన్నది చిలిపిగా. అతను ఏదీ మాట్లాడలేకున్నాడు.

నన్ను మరలా మీరిలా చూడలేరేమో! ఈ రూపురేఖలతో మరలా మీకు నేను కనపించలేనేమో" - అన్నది మాధవి.

రవీంద్రుని పెదాలు కంపించాయి. మాధవి అతనిపాదాలకు నమస్కరించింది. అతని రెండుకన్నులనుండి కన్నీరు బొటబొటా ఆమెతలపైన రాలాయి. మంగళకరమైన అక్షంతలలా తోచాయి, ఆ కన్నీటి బిందువులు.

రవీంద్రుడు ఆమెను లేవదీశాడు.

"నేను అత్తగారింటికి వెళ్తున్నాను" - అన్నది.

అతను నోరు విప్పలేకున్నాడు.

"నన్ను ఎల్లప్పుడు, అన్నిపరిస్థితుల్లోను క్షమించగల ఔదార్యాన్ని మీ మనస్సులో వుంచుకోమని ప్రార్థిస్తున్నాను" - అన్నది.

ఒకరికళ్ళల్లోకి ఒకరు చూచుకొన్నారు. సంయోగ వియోగాలు ప్రతినమస్కారం చేసుకున్నట్లనిపించింది.

మాధవి మెల్లిగా కదలిపోయింది. ఒక యుగంనుండి మరోయుగంలోకి సృష్టి కదలిపోయినట్లనిపించింది. నిండుగా ప్రవహించిన నదీప్రవాహం, ఒడ్డున విడిచిపోయిన గుర్తులాగా, ప్రేమప్రవాహం తన జీవితపు ఒడ్డున ఒక గుర్తును వదలిపోయినట్లు భావించాడు, రవీంద్రుడు.

గడచిపోయిన రోజులు తిరిగి రావుగదానే మూడుమాసాలు గడిచిపోయాయి. మూడు మాసాలక్రితం విడిచిపోయిన మాధవి మూడుమాసాలు గడిచిన తర్వాత ఒకరోజు తిరిగి రవీంద్రుని యింటికి వచ్చింది. రవీంద్రుని యింటి తలుపు తెరచివుంది. ఈ మూడు మాసాలనుంచి ఆ తలుపు అలాగే తనకోసం తెరచి వుంచినట్లుగా తోచింది మాధవికి. రవీంద్రుడు, మూడుమాసాలక్రితం మాధవి వీడ్కోలు తీసుకున్నపుడు ఎక్కడ కూర్చొని వున్నాడో, యీనాడూ అక్కడే కూర్చొని వున్నాడు. అనాటిలాగే యీనాడు కిటికీలోంచి ఎక్కడో చూస్తున్నాడు. బైట మెల్లగా వీచే గాలికి రావిచెట్టు ఆకులు రాగాలు తీస్తున్నాయి. అనాటికి యీనాటికి రవీంద్రుని పరిసరాలు అలాగే వున్నాయి. తన పరిస్థితే మారిపోయింది, అనుకుంది మాధవి.

తన ఆత్మీయత, తనను ప్రియంగా పలుకరించినట్లు తిరిగి చూచాడు రవీంద్రుడు. తన కళ్ళను తాను నమ్మలేకపోయాడు. చివాలునలేచి నిల్చున్నాడు

ఏమిటిది? ఇంత ఘోరం ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? ఈ శిక్షకు మాధవి ఏమినేరం చేసింది?" - తనలో రేగిన ప్రశ్నల పరంపరకు సమాధానం దొరక్క ఉక్కిరిబిక్కిరైపోయాడు. మాధవిని ఎలా అడగాలో, ఏమని అడగాలో తెలియక బాధగా ఆమెనుచూస్తూ నిలుచున్నాడు.... అతని కళ్ళవెంట నీరు కారాయి. చిరునవ్వుతో అతని కన్నీరు తుడిచింది మాధవి.

"నా సర్వస్వమని భావించిన మిమ్ము, వివాహమాడకుండా, చంద్రుని వివాహమాడి, చిరునవ్వుతో అత్తవారింటికి పోయాను. కోరినా కోరకున్నా, అగ్నిసాక్షిగా వివాహమాడిన భర్తను మృత్యువుకు అర్పించి, అత్తవారి యిల్లువదలి వచ్చాను. ఇప్పుడుకూడా చిరునవ్వుతోనే మీముందు నిలుచున్నాను. నా చిరునవ్వు మీకు ఆశ్చర్యం కలిగిస్తూవుంది కదూ? ఆ నాడు మిమ్ముల వివాహమాడివుంటే యీనాడు నేను యీ చిరునవ్వు నవ్వవుండలేను. ఈ చిరునవ్వును మీరు చూచివుండలేరు-" అన్నది మాధవి.

రవీంద్రునికి అర్థంకాలేదు.

"అర్థంకాలేదు కదూ! నా జాతకంలో దోష ముండింది. నాకు వివాహమైన మూడుమాసాలకు భర్త చనిపోతాడం

—కొరవ 8 వ పేజీలో

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు
వేలము ప్రకటన

నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, తోగివల్లి గ్రామము కాపురస్తులు శ్రీ అదూరి సుందరయ్యగారినుండి వసూలు కావలసిన ఇన్‌కంటాక్సు రూ. 84,541/- లు బాకీ నిమిత్తం సదరు శ్రీ అదూరి సుందరయ్యగారి తాలూకు ఈ దిగువ చూపబడిన స్థిరాస్థిని టాక్సురికవరీ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. సత్యనారాయణమూర్తిగారిచే 7-8-69 తేది మధ్యాహ్నం 12 గంటలకు గూడూరు తాలూకాఫీసువద్ద బహిరంగముగా యేలము వేయబడును.

స్థిరాస్తి వివరములు:-

పట్టా నెం.	సర్వే నెం.	విస్తీర్ణం	శిస్తు	తరగతి
289	423-D	య 0—44 ట్లు	రు. 5-39	మాగాణి
	427-B	య 1—04 ట్లు	రు. 12-73	,,
	290-1-4-F	య 0—87 ట్లు	రు. 7-38	,,
	290-3-3	య 0—13 ట్లు	రు. 1-10	,,

—కుల్లు:- య 2—48 ట్లు లేక 1 హెక్టారు.

వేలమునందు పాల్గొనదలచినవారు వేలము షరతులు వగైరా టాక్సు రికవరి ఇన్‌స్పెక్టరు, నెల్లూరువారినుండి పొందవచ్చును.

-(సం.) పి. యస్. మూర్తి,
టాక్సురికవరి ఆఫీసరు - విజయవాడ. 16-5-69.

రైతు లోకం

నారుమళ్లు- నూతన డెపాగ్ పద్ధతి

ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు సాధారణముగా నారుమళ్ళను తయారుచేయుటకు రెండు పద్ధతులను అవలంబిస్తున్నారు. ఒకటి తడినేలలో నారుమళ్ళను తయారు చేయు పద్ధతి. రెండు పొడినేలలో నారుమళ్ళను తయారుచేయుపద్ధతి. ఎక్కువ నీటిపారుదలగల ప్రాంతములలో ఎక్కువగా తడినేలలో నారుమళ్ళను తయారు చేయు పద్ధతినే అవలంబిస్తూవున్నారు. డెల్టా ప్రాంతములలో ఎక్కువగా నారుమొక్కలను ఈ విధముగా పెంచుతున్నారు. పొడినేలలో నారుమళ్ళను తయారుచేయు విధానమును నీటిపారుదలవసతి అంతగా లేనిచోట్ల, పరిమితముగావున్నచోట్ల అవలంబిస్తున్నారు. నేలకు సరఫరాచేసిన నీటిననుసరించి, విత్తనముల రకమునననుసరించి, ఈ రెండుపద్ధతులలోను విత్తనములు చల్లిన మూడు, నాలుగు వారములలో నారుమొక్కలు పూడ్చుటకు సిద్ధమౌతాయి. మొక్క పెరుగుదలననుసరించి శీఘ్రముగా పూడ్చవలసివుంటుంది.

అంతేకాకుండా నారుమళ్లను తయారుచేసే ఇంకొకపద్ధతికూడా వున్నది. దీనిని 'డెపాగ్‌పద్ధతి' అని అంటారు. ఈ పద్ధతి క్రొత్తగా ఫిలిప్పైన్స్ దేశమునుండి మన దేశములో ప్రవేశపెట్టబడినది. ఈ డెపాగ్ పద్ధతిలో నారు వృధాకాకుండా రెండువారములలోపుగా పెంచవచ్చును. కాని ఈ పద్ధతిలో మొక్కలు మడినుండితీసిన రెండువారములకంటె ఎక్కువ బ్రతకవు. ఇవి గ్రహించు ఆహారము ముఖ్యముగా విత్తనములనుండి మాత్రమే. కనుక ఇవి మడినుండి తీసిన రెండు వారములకు మించి బ్రతుకలేవు. అంతేకాక ఈ నారుమొక్కలు అతి సన్నముగా బలహీనముగా వుండి, 8 నుండి 10 సెంటిమీటర్లకు మించి ఎత్తు వుండకపోవుటచే వీటిని ఊడ్చుట కూడా కష్టము. ఒకవేళ రైతు వీటిని మరియొకవారము లేక రెండు వారములపాటు మడిలో ఎక్కువగా వుంచినట్లయితే ఇవి చెడిపోతాయి.

ఈ పద్ధతిలో నారుమొక్కలను 3 లేక 4 వారములు పూర్తికాకుండా వుంచుటకు తగిన ఏర్పాటు చేయాలి. అనగా, ఈ నారును పూడ్చుటకు రెండుమళ్ళను విడివిడిగా ఏర్పాటు చేయాలి. ఈ డెపాగ్ పద్ధతిలో రెండురకముల నారును పూడాలి. ఒకదానిలో పొడుగురకపు సిహెచ్-45 ని, రెండవదానిలో పొట్టిరకపు ఐ. ఆర్-8 ని చల్లాలి. ఈ పద్ధతిలో సామర్లకోటలోని రాష్ట్ర విత్తనముల అభివృద్ధి, డిమాన్‌స్ట్రేషన్ కేంద్రములో విజయవంతముగా పూర్తిచగలిగారు.

ఈ డెపాగ్ పద్ధతిలో ఒక అంగుళము మందములో అరటిఆకులను, బాదిదను కాని పోలిథీన్ దావంటిదవరటి ముందు మొలకెత్తిన విత్తనములను వలదగాచల్లి అమోనియం సల్ఫేట్‌ను ద్రవరూపములో 8వ రోజు తరువాత రోజు విడిచి రోజు

—కొరవ10 వ పేజీలో

చంద్రమండల యాత్ర: చెదురుమదురు భావాలు

అపోలో-11 చంద్రమండలయాత్రకు సంబంధించిన సర్వ విషయాలను, అతి సూక్ష్మాంశాలనుగూర్చి సమగ్రంగా కూలంకషంగా వివరిస్తూ "మైమీహెరాల్డు" అనే అమెరికన్ పత్రిక మొన్న జూలై 13 తేదిన వెలువరించిన 16 పేజీల ప్రత్యేక అనుబంధ సంచికను అమెరికాలో వుంటున్న నెల్లూరీయులు డాక్టర్ కె. పెదమా రెడ్డి (గూడూరు) జమీన్ రైతుకు గవనంగా పోస్టు చేశారు వాయువేగంలో.

ఎంత జటిలమైన క్లిష్టమైన విషయాలనుగూర్చి అయినా అక్కడి పత్రికల రిపోర్టింగ్ ఎంతస్పష్టంగా కూలంకషంగా జరుగుతుందో ఆ పత్రికా రచనలే అద్దం చూపాయి. అది చదివిన పిమ్మట పాతపత్రికా రచయితగా, రిపోర్టర్‌గా నా పట్ల నాకే అసహ్యం కల్గింది. ఇదంతా వేరే గొడవనుకోండి.

ఏమైతేనేం, ఇంతవరకూ జయప్రదంగా ముగిసిన చంద్రలోకయాత్ర మనలో ఎంతో కుతూహలాన్నే రేపింది. ఆ వారంరోజులుగా అర్ధరాత్రిళ్ల ప్పుడు కూడా నిద్రపోకుండా పదిహేనేళ్ళలోపు స్కూలుపిల్లలు సైతం రేడియోలముందు కూర్చొని (తమ యిళ్లలో లేకపోతే పక్కన రేడియోలుండే మా రాజులిళ్ళకు వెళ్ళి కూర్చొని) ఆ చంద్రగోళయాత్రకు సంబంధించిన రన్నింగ్ కామెంటరీ వింటూ గడిపిన సాధ్యాలు లేకపోలేదు.

ఆ కామెంటరీలు విని మన పిల్లలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక తంటాలుపడ్డ పెద్దల సంగతి చెప్పనక్కర్లేదు. మా పక్కింటి పిల్లవాడు తనతండ్రి నడుగుతుండినాడు చూడండి: మనం యిక్కడ నాలుగు మైళ్ళ వున్నా కొవ్వూరు ఫోన్‌లో మాట్లాడాలన్నా గరగర మనడమో, లైన్ అవుటాఫ్ ఆర్డర్ అనడమో జరుగుతుందికదా మరివాళ్ళు అన్ని లక్షల మైళ్ళదూరంలోవున్న చంద్రగోళం మీదకువెళ్ళి మాట్లాడిన మాటలు మన కిక్కడ ఎట్లా స్పష్టంగా వినబడ్డాయ్; భూమండలంలోని వారితో టెలిఫోను సంభాషణలు ఎట్లా జరపగల్గారు, చంద్రుడిపై వాళ్ళు దిగుతుండినప్పుడు అప్పంగా ఆ బొమ్మలన్నీ విదేశాల్లో టెలివిజన్‌పై ఎట్లా చూడగలిగారు నాన్నా - అని అడుగుతుండినాడు. ఇట్లాంటి ప్రశ్నలు కోకొలదు మనపిల్లల పసి మెదళ్లలో ప్రవేశించాయి.


బంగోరె

పదేళ్ళనుండి యీ అంతరిక్ష యాత్రా ప్రయోగాలు జరుగుతుంటే మన స్కూలు

—కొరవ 8 వ పేజీలో



- ఇందుకూరుపేటలో సబ్‌స్టేషన్- అభ్యుదయ రైతుసంఘం కృషిఫలం
- ఉదయకళేశ్వరుడు శిస్తుచెల్లించాడు- పెనాల్టీకి అప్పీలు చేస్తున్నాడు!
- పట్టపగలు గడ్డివామి దోపిడిచేసుక పోయారు; రిపోర్టిచ్చినా చర్యలేదు!
- బిట్రగుంటవద్ద రేవూరువాసి హత్య- నెలరోజులతర్వాత ఆచూకీ
- కోవూరు రుక్మిణీకళ్యాణం- అబ్బాయిపై కేసు త్రోసివేత
- కొత్తకోడూరు చోరీ బయటపడింది!



ఖరీదాల్లో-అది వ్యవసాయంకాసింది, శేర వరకటి కాసింది అన్ని యంత్రాలే చేసిపెడ్తాయి. మన కిక్కడ అన్నివసతులు మనవుళే చేయాలి- పైన చిత్రంలో వున్నది. ఇటీవల ఇంగ్లీషు మిడ్‌లాండ్స్ వ్యవసాయ ప్రదర్శనలో పెట్టిన "ఎరువులు వెదజల్లే యంత్రం" (Lister-Spread Fertiliser Placer) వ్యక్తి అరేసి అంగుళాలవుండే రంధ్రాలనుండా 21 అడుగుల వెడల్పుకి ఎరువులను వల్లగా వెదజల్లగలదు. ట్రాక్టరీకు అతగా దీన్ని అమర్చుకోవచ్చునట.

ఇందుకూరుపేటకు సబ్‌స్టేషన్

పూర్వం వంటలకు అల్లారు పేరేమో కాని, ఇప్పుడు జిల్లాలో ఇందుకూరుపేట ప్రాంతానికి పోటీ వచ్చే ది వుండదు. భూములు సారవంతమైనవి; భూగర్భజల సంపద అపారంగావుంది. బంగారు పండుతుంది. వన్యలక్ష్మి అ ప్రాంతంలోనే కాపురం చేస్తున్నట్టుంది. ఈ పిర్కాలో ఎలక్ట్రిక్ పంపుసెట్లే రెండువేల వరకు వున్నాయట. అయితే విద్యుత్ సరఫరా సరిగావుండేనా, ఆ పంపుసెట్లు వాడేయడానికి, వంటలు వండడానికి? రైతులు బాధపడిపోతున్నారు; నవ్వవలసిపోతున్నారు.

విద్యుచ్ఛక్తిశాఖవారు అమర్చ ఇచ్చిన ఒక రిపేరుకి నెల్లూరు, విద్యానగర్ సబ్‌స్టేషన్లు వూరికి అయినట్టు; వింజమూరు నిర్మాణంలో వున్నట్టు ఇందుకూరుపేటకు కూడా మంజూరైట్టు శెలియజేశారు. సబ్‌స్టేషన్ నిర్మాణమైతే, ఇందుకూరుపేట పిర్కా రైతులు తిప్పలు తప్పిపోతాయని అనుకొన్నాము. కాని చూస్తే, రద్దుకాదు కాబట్టి, ఇందుకూరుపేట సబ్‌స్టేషన్ నిర్మాణం విరమించుకున్నాం పొమ్మన్నారు. రైతులు అందోళితులైపోయారు. అమర్థ జరిగిన అభ్యుదయరైతు సంఘ సమావేశానికి పెక్కుమంది రైతులువచ్చి లతోదిదోమంటూ చెప్పారు. రైతులందరూ చెప్పలేదు; అభ్యుదయరైతుసంఘం అధ్యక్షుడైన శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారే, ఇందుకూరుపేటలో ఒక పెద్దరైతు; కరెంటు కష్టాలు అనుభవిస్తున్న రైతు. అయనా పరిస్థితినంతా వివరించారు. ఇందుకూరుపేటలో సబ్‌స్టేషన్ నిర్మాణాన్ని తక్షణం చేపట్టవలసిందిగాకోరుతూ అభ్యుదయ రైతుసంఘం తీర్మానించింది. ఇందుకూరుపేటలో విద్యుత్ వినియోగదార్లయిన రైతుల సమావేశాన్ని ఏర్పాటు చేయటానికి నిర్ణయించింది. దానికి ఎలక్ట్రిసిటీబోర్డు అధ్యక్షుడు శ్రీ నరసింహంగార్ని, దీపం గారిని ఆహ్వానించింది. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డిగారూ తన వలుకలనిచి వివరించారు. వలిశం – రైతుమహాసభ, అందోళన అవసరం లేకుండానే, ఇందుకూరుపేట సబ్‌స్టేషన్ మంజూరైంది. 33 కె. వి. లైన్ వేస్తారు; సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఇందుకూరుపేటకు

నెల్లూరు ముచ్చట్లు

విమర్శకుడు

శంకరన్–చంద్రమౌళి బదలీ!

కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. శంకరన్ అర్థికశాఖ డిప్యూటీ సెక్రెటరీగా బదలీ చేయబడి, వారి స్థానంలో శ్రీ ఎం. ఎస్. శ్రీరామవన్ నియమింపబడినారు.

జిల్లా రివిన్యూ ఆఫీసరు శ్రీ బి. చంద్రమౌళి విశాఖపట్టణం–పెద్దూర్లు ట్రైబ్స్ ట్రైనాన్స్ డెవలెప్‌మెంటు కార్పొరేషన్ జనరల్ మేనేజరుగా నియుక్తులైనారు. వారి బదులు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి వేయబడినారు.

శంకరన్‌గారికి బదలీ వస్తుందనే వదంతులు వుండినాయికాని, ఇంత అకస్మికంగా వస్తుందనుకోలేదు. వారిని ఇక్కడనుండి బదలీ చేయాలని ఎంతోమంది శాసన సభ్యులు, ముఖ్యులు ముఖ్యమంత్రికి మొర పెట్టుకున్నారు. అప్పుడేమి జరగలేదు కాని, ఆ గొడవంతా సద్దుమణిగిన తర్వాత ఇప్పుడు మార్పు వచ్చింది.

డి. ఆర్ ఓ. చంద్రమౌళిగారు హైదరాబాదుకు మార్చబడుకోవాలని అభిలషిస్తుండినారని విన్నాము; ఆయనకు హైదరాబాదుకు కాకుండా విశాఖపట్టణానికి బదలీ వచ్చింది. ఈ బదలీలు ఆశ్చర్యకరం కాదు కాని ఇద్దరూ ఒకేసారి మార్చబడడం, ఆ మార్పు అనూహితంగా రావడం ఆశ్చర్యాన్ని కల్గించే విషయమే. మంత్రివర్గం మార్పులతో ఈ మార్పులూ కలుగడం ఒక విశేషం.

• • •

క్రొత్త కలెక్టరుగారు ఇంకా రాలేదు. శంకరన్‌గారు ఇంకా నాలుగైదు రోజులు వుంటేట్లేవుంది– వారి సన్మాన పరంపరలు చూస్తే.

డి. ఆర్. ఓ. గా నియుక్తులైన సంజీవరెడ్డిగారు నాలుగు రోజులనాడే వచ్చి వున్నారుకాని; చంద్రమౌళిగారు యింకా ఛార్జి యివ్వలేదు. ఇంకా మరో నాలుగైదు రోజులుంటారేమో!

అకస్మికంగా బదలీలు రావడమే ఛార్జి అప్పగింతలో ఈ ఆలస్యానికి కారణం కావచ్చునేమో!

• • •

వీరిద్దరి బదలీ కొందరికి 'షాక్' వలె వుండిందా అనిపిస్తుంది; కొందరికి మాత్రం సంతోషంగా వుండవచ్చు. మాబోటి పరిశీలకులకు అదీలేదు ఇదీలేదు!

వీరి బదలీలు కొందరికి విశ్రాంతి నివ్వడంలేదు; స్థానిక ఎన్నికల ఎన్నికల సందడి నెల్లూరుకు ఆకర్షిస్తున్నది. వీరి బదలీలు జిల్లాలోని ఒక వర్గానికి హర్షదాయకంగావుంది; ఇంకో వర్గానికి అసమ్మతికరంగావుంది. ఇదీ సంగతి!

• • •

డి. ఆర్. ఓ. గా వచ్చిన శ్రీ పి ఎల్. సంజీవరెడ్డి అనంతపురంవాసి పార్లమెంటు సభ్యుడుగా, ఎండోమెంటు కమీషనర్‌గా వుండిన పాతకాంగ్రెస్‌వాది శ్రీ పైడి లక్ష్మయ్యగారి కుమారుడట. లక్ష్మయ్యగారికి నీలం సంజీవరెడ్డిగారంటే అపారమైన అభిమానమట. ఆ అభిమానానికి గుర్తుగా తన కుమారునికి సంజీవరెడ్డిగారి పేరు పెట్టుకున్నారని అంటారు.

వీరరాఘవన్‌గారి పేరే చెప్తుంది– వారు మన రాష్ట్రీయులు కాదని.

• • •

శంకరన్‌గారు వచ్చి రెండేళ్ళయినా నిండలేదు; వారు 1968 జనవరి 6 తేది ఛార్జి తీసుకున్నారు. శంకరన్‌గారేకాదు, ఇటీవల ఏ కలెక్టరూ రెండేళ్ళు పూర్తిగా లేరు. ఇక ముందుకూడా ఆ విధంగానే వుండవచ్చు.

శంకరన్‌గారిని గూర్చి ఏమి వ్రాయాల్నో తోచడంలేదు. వ్యక్తిగా వుత్తముడు, నీతిపరుడు, న్యాయశీలుడు. ఒక్కక్షణం వృధాచేయకుండా, రాత్రింబవళ్ళు పనిచేసినవాడు. పేదల విషయంలో దయార్ద్రహృదయుడు. ఆయన రాజకీయవాదికాదు; ఏ పార్టీ అభిమాని కాదు; ఎవరి అభిమానాన్ని కోరినవాడు కాదు; ఎవరినీ దగ్గరకు చేర్చినవాడు కాదు; సిఫారసులను దగ్గరకు చేరనిచ్చినవాడు కాదు; భూదానంవంటి విషయాల్లో మాకు తెలియదుకాని, న్యాయాన్ని చట్టాన్ని అతిక్రమించినవాడుకాదు. ఇంత మంచివాడైన శంకరన్ విషయంలో అలజడి వచ్చిందంటే కారణమేమిటో వూహించలేము.

వారు రాజకీయవాదులను అనామకులు చేయడంవల్లనే యీ అలజడి వచ్చిందనలేము. రాజకీయవాదుల్లోనేకాదు, ఇతర వర్గాలలోకూడా అసంతృప్తి ద్యోతకమైంది. అనధికారులలోనేకాదు జిల్లాలోని ప్రభుత్వ సిబ్బందిలోకూడా విముఖభావం కనుపించింది. వారు రాజకీయవాదుల జోక్యానికి అస్కారమివ్వలేదు; కాని వారివద్ద కొందరికి స్థానం దొరకకుండాపోలేదు. వారు నిష్కళంకులు; కాని వారిక్రింది అధికారుల, వుద్యోగులలో అవినీతి అట్లనేవుండినది. వారు సులభమెరుగకుండా పనిచేశారు; కాని వారిక్రింది యంత్రాంగంలో అలసత్వం మారలేదు. వారు పేదలను ప్రేమించారు; కాని అది పేదలవట్ల ప్రేమే కాని, ఇతరులవట్ల ద్వేషంకాదనేభావాన్ని కల్గించుకోలేకపోయారు. మొత్తానికి ఏదో అవ్యక్తమైన, అనిర్వచనీయమైన అసంతృప్తి, అలజడి వారి విషయంలో వచ్చాయి. అది దురదృష్టకరమని మా అభిప్రాయం; శంకరన్‌గారి విషయంలో అటువంటి భావాలకు అస్కారంలేకుండావుంటే ఎంత బాగుండేదా అనిపిస్తుంది.

మేము శంకరన్‌గారికి గౌరవభావంతో పూజ్యభావంతో వీడ్కోలిస్తున్నాము.

• • •

డి. ఆర్. ఓ. శ్రీ చంద్రమౌళి ధర్మస్వభావు అన్నివిషయాల్లో అభిరుచివుంది. అందరినీ ఆకర్షించే గుణముంది. సౌమ్యంగా వినే స్వభావంవుంది. ఏదైనా చెయ్యాలనే అభిలాషవుంది. అడిగింది లేదనలేం ఔదార్యంవుంది. ఏమిచేశారో, ఏమిచెయ్యలేదో చేరిజావేసి శక్తిసామర్థ్యం మాకులేదు.

గిరిజన సంక్షేమానికి సంబంధించిన వుద్యోగంకాబట్టి, అది వారికెనరిపోతుంది, దానిద్వారా ఎంతైనా చెయ్యగలుగుతారు.

• • •

ఈ సందర్భంలో ఒక విషయాన్ని మేము ప్రస్తావించకుండా వుండలేము. వర్షాల్లో బంజరుభూముల పంపకం సంగతి మేమెత్తుకోదలచడంలేదు. కాని టవునులో ముఖ్యంగా దర్గామిట్ట ప్రాంతంలో ఇండ్లస్థలాల కేటాయింపుమాత్రం మాకు సమంజసంగా కనపడడంలేదు. దర్గామిట్ట పారిశ్రామిక ప్రాంతంగా అభివృద్ధి అయ్యే అవకాశాలు ఎక్కువగావున్నాయి. ఇప్పటికే పారిశ్రామిక వాడగావుంది, స్పిన్నింగు మిల్లు నిర్మాణమవుతున్నది, బస్‌స్టేషన్ వుంది, హాస్పిటల్‌వుంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆప్రాంతాన్నంతా పరిశ్రమలకు, ఇతర ప్రభుత్వ సంస్థలకు కేటాయించి వుంచడం వుచితం. కాని మన కలెక్టరు, డి. ఆర్. ఓ. గారలు తమ భూదానయజ్ఞంలో దీని పూర్తిగా భర్తీ చేసివేశారు; ఒక్క అంగుళంకూడా మిగలకుండా చేసివేశారు. భవిష్యత్ దృష్టిగాని, ఒక ప్రణాళికగాని లేకుండా ఇండ్లస్థలాలకు ఇచ్చివేశారు. పోనీ ఇది పట్టణ సౌందర్యానికైనా దోహదమిస్తుందాలంటే అదీలేదు. పట్టణంలో ప్రవేశిస్తుంటే నెల్లూరు సౌభాగ్యానికి దిష్టిమా అన్నట్టు పూరిగుడిసెలు, మట్టిగోడలు, ప్లానులేని అడ్డదిడ్డపు నిర్మాణాలు అక్కడ వెలుస్తున్నాయి. మేము గుడిసెలను పరిహాసం చేయడంలేదు; ఈ విమర్శకుడూ పేదరికంలో వుట్టిపెరిగినవాడే. కాని, శరవేగంతో సరిపోతున్న రోజుల్లో, భవిష్యత్తును దృష్టిలో వుంచుకోడం అవసరమని మా అభిప్రాయం. అది లోపించిందని మా వేదన.


పేదలకు అది అందుబాటైన ప్రదేశం కూడాకాదు. టవునుకు మూడు మైళ్ళ దూరం. పనిచేసుకొని బ్రతికేవాడికి అది సౌకర్యమూకాదు. అదీగాక, పేదలకిచ్చే భూములుకాని, స్థలాలుకాని వారు నిల్పుకోలేకున్నారు. అదిలోవున్న శ్రద్ధాసక్తులు తర్వాత వుండడంలేదు. నాలుగు రోజుల తర్వాత ఎవరికో ఒకరికి ఎంతకో ఒకంతకు తెగనమ్ముకొని పోవడం చూస్తున్నాము. దర్గామిట్టలోనే చూడండి: స్వర్ణకారులకు కాలనీ అన్నారు; నెహ్రూ పేరు పెట్టారు; ఈనాటి మంత్రి అనం సంజీవరెడ్డిగారిచేత పునాదిరాయి వేయించారు; గడెంల్లి గోడలు పెట్టి ఇండ్లు వేశారు; అటుతరువాత ఏమైంది? ఇళ్ళూలేవు, గిళ్ళూలేవు– కడకు వెక్కిరిస్తు పునాదిరాయి కాస్తాన మాధిరాయిగా మిగిలివుంది. ఇక్కడేకాదు; అనేకచోట్ల ఇంతే. ఇళ్ళకు గిళ్ళకు ప్రభుత్వం డబ్బుయిస్తుంది కాబట్టి, దానికి ఆశపడి ఇండ్లు కట్టాలనే వారుంటారనే అపోహకూడావుంది. అటువంటప్పుడు ఇంత ముఖ్యమైన ప్రదేశాన్ని అంగుళం భాకీలేకుండా నింపివేయడం మంచిదంటారా?

టవున్‌లో ఇండ్లస్థలాల కేటాయింపుకు సంబంధించి సంఘాలట. వారిద్వారా పోయిన వారికే స్థలాలట. కలెక్టరు–డి. ఆర్. ఓ. గారల బదలీ తర్వాత ఈ గోల మరీ ఎక్కువగావుంది. ఈ స్థలాల కేటాయింపులో ఒక పద్ధతి అనేది వుందా అని కూడా కొందరి అనుమానం. ఏమైనా ఈ వ్యవహారం వుండవలసినరీతిగా లేదని మాత్రం చెప్పక తప్పదు. దర్గామిట్ట విషయంలో పునఃపరిశీలన అవసరమని కోరుతున్నాము.

• • •

శంకరన్–చంద్రమౌళిగారలకు వీడ్కోలు సన్మానాలు మునుగానే వున్నాయి. ఈ రోజు జి వ. సన్మానించింది. 4 తేది పెన్నెలకంటి శ్రీ రామయ్య వ్యక్తులు ఏ పార్టీ – వర్గ పెద్దఎత్తునే ఏర్పాటుచేసివున్నారు.

ఈ బదలీల వ్యవహారం ఇప్పటికే దీర్ఘమైపోయింది. అఖరుగా ఒక్కమాట చెప్పి విరమిస్తాము. చేర్మన్‌గారి కలెక్టరు వీడ్కోలుసభకో సమితిరాజుల వర్గానికి ముఖ్యులకు ఆహ్వానంపోలేదు వంచకం చేయిస్తుండినారు ఎందుకు? కలెక్టరు బదలీ రద్దుచేయించుకుటకట!



వివాహమునకు – ముందు–వెనుక
పోయిన యవ్వనమును తిరుగా పొందండి.

దివ్యాధి ఏ రకమైనను దిగులుపడవద్దు- పురుషత్వం తక్కువ ఇంద్రియబలహీనత, బాల్యంలోవృద్ధత్వం, స్వప్నస్కలితం, శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలోఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు, శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరిడిస్పెన్సరి, కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట 16/112, ట్రంకురోడ్డు–నెల్లూరు

రాకపోకలు

గవర్నరు శ్రీ గోపాలరెడ్డిగారు 6 తేది మధ్యాహ్నం 12 గంటలకు నెల్లూరు చేరుతారు. 7 తేది, 8 పగలు నెల్లూరులో వుంటారు; అరాత్రి ఆగ్నేకు రైలెక్కుతారు.

• • •

మంత్రి శ్రీ అనం సంజీవరెడ్డి 4 తేది సాయంత్రానికి నెల్లూరు చేరుతున్నారు. 7 తేది వరకు జిల్లాలోవుంటారు.

సంజీవరెడ్డి మొదటి కార్యక్రమం ప్రకారం 5 తేది రైల్లో నెల్లూర్లో దిగినప్పుడు ఘనమైన స్వాగతం ఏర్పాటు చెయ్యాలనే ప్రయత్నం వుండినది. దాన్ని నివారించుటకు, 4 తేదే కారులో వసున్నట్లున్నది. జి. వ. చెర్మెన్ రైల్లోనే రమ్మని అడిగాడట; సంజీవరెడ్డి కాదన్నాడట. ఈనాడు మంత్రిగా స్వాగతం లభించవచ్చు; రేపు మళ్ళీ నాపెట్టె నేను మోసుకోవలసిందేకదా అని సంజీవరెడ్డి సమాధానమట. ప్రశంసనీయమైన వైఖరి యిది; కాంగ్రెస్ మంత్రులకు తెలియని, యిష్టంలేని ఆదర్శమైన పద్ధతి యిది.

ఈవిషయంలోనేకాదు. మంత్రి అయినప్పటినుండి శ్రీ సంజీవరెడ్డి, నిరాడంబర వైఖరినే అవలంబిస్తున్నట్లుంది. ఓడవంటి ఇంపోర్టెడ్ కారుకాకుండా, మామూలు అంబాసిడర్ కారు అడిగాడట; రాజప్రాసాదంకాకుండా, కనీసవసతులున్న చిన్నఇల్లు అడిగాడట; ఇప్పుడు స్వాగత ఆడంబరాలను తిరస్కరించాడు. ఈ ఆదర్శవైఖరినే శ్రీ సంజీవరెడ్డి కొనవరకు పాటించాలని మాకోర్కె.

• • •

నెల్లూరుకు మంత్రులు బలంగానే తగులుతున్నారు. నిన్న జనసంబంధశాఖ మంత్రి వచ్చిపోయాడు; రేపు వ్యవసాయమంత్రి కాకాణి వస్తున్నారు; ఎల్లుండి అంకినీడు ప్రసాద్, విద్యుత్ మంత్రి వాసిరెడ్డి వస్తున్నారు, మర్నాడు సంజీవరెడ్డి. ఆతర్వాత నాయుడుగారు; మధ్యలో ఇంకెంతమంది వస్తారో తెలియదు. అంతా తిరుపతి గిరాకీ వున్నట్లుంది. ఒక్కొకరు సకుటుంబ పరివారంగా వెంచేస్తున్నారు. తిరుపతికి కర్నూలు కడపదారిదగ్గరకామాల్నే వీళ్లు నెల్లూరుగుండానే ఎందుకు రాకపోకలు సాగిస్తున్నట్లు? నెల్లూరుఆకర్షణ అటువంటిదేమో!

ఒక మిత్రుడన్నట్లు 20 జిల్లాలకు 28 మంది మంత్రులయ్యారు జిల్లాలు తగ్గాయి, మంత్రులసంఖ్య పెరిగింది. అందువల్ల ఎవరో ఒకమంత్రి ఏదో ఒక జిల్లాను ఎప్పుడూ పావనంచేస్తు వుండవలసిందే గదా!

బ్యాంకాక్ పోయివచ్చిన కొండయ్య!

శ్రీ బి.పి. కొండయ్య మొన్న 27 తేది రాత్రి థాయ్‌లాండ్‌దేశ రాజధాని బ్యాంకాక్‌కుపోయి, మళ్ళీ 31 తేదీకల్లా నెల్లూరులో వున్నాడు. అంతదూరం ఎంత గుట్టు చప్పుడుగా పోయివచ్చాడో చూడండి! బాంకాక్‌లో కంటివైద్య నిపుణులున్నారట. వారికి కండ్లు చూపించుకొని, సలహాపొంది, మందులు తీసుకొని వచ్చాడు.

కొండయ్యకు కండ్ల జబ్బు అంటే మాకెందో ఆశ్చర్యంగావుంది. వయస్సున్నా వటుత్వం నడలని మంచి



బదలీ అయిన కలెక్టరు శ్రీ శంకరన్.

యువకుడు కాకపోయినా యవ్వనపు లక్షణాలను కాపాడుకునే వ్యక్తి; ఆరోగ్యం విషయంలో అతి జాగ్రత్తగావుండేమనిషి. అయితే ఆయనలో వుండే ఒకేఒకలోపం పనకాల పురుగు కావడం; అందుకే ఈ దృష్టిదుగ్గత!

మీరు ఏమైనా చెప్పండి, అలవాటు ప్రకారం పొకపాటుగా స్థానిక రాజకీయాల్లో దిగుతుంటాడు కాని, కొండయ్య వ్యవహారిక్యా నిష్ణాతుడు. అవునా?

నక్సలైట్ల అరెస్టు

'భూమి-భుక్తి' సినాధియుడైన నాగిరెడ్డి పార్టీయులు బొన్నా కోటయ్య ఎస్. వి. కృష్ణయ్య; కొట్టడం చంపడం ఆక్రమించడం విధానంగాగల నక్సలైట్లు మోడెం దశరథరామరెడ్డి (దామరమడుగు), దాగంరెడ్డి నారసింహారెడ్డి (సేరేడుపల్లి), మారం వెంకటేశ్వర్లు (కలావురం) గారలు 27 తేదిఅరెస్టుగావింపబడి, కోవూరు జైలుకు సాగనంపబడినారు. నెల్లూరీయుడైన వరో నక్సలైటు వి. జి. వి. దేవంద్ కూడా 31 తేది అరెస్టుగావింపబడినాడు. ఈ అరెస్టులన్నీ దల్లగా, నిశ్శబ్దంగా జరిగిపోయాయి.

బస్సుసమ్మె: అరెస్టులు

28 తేది ఆత్మకూరు బస్‌స్టాండులో ఒక సంఘటన. సకీరియా యిలాకా బస్ సర్వీస్ కార్మికులు కొందరు వరిహారం చెల్లించలేదం సమ్మెచేశారట, బస్సులకు అడ్డంపడ్డారట – లాఠీచార్జివరకు పోయింది పరిస్థితి. ఒక హెడ్ కానిస్టేబిల్‌తో సహా బిరారుమందికి దెబ్బలు తగిలినట్లున్నాయి. రైల్ కమ్యూనిస్టులు పరుచూరు రామకోటయ్య, తేరే రాయప్పగార్లతోసహా 31 మందికార్మికులు అరెస్టుగావింపబడి, జామీను మీద విడుదలైనారు. తర్వాత ప్రశాంతింది పోయింది.

—కొరవ 7 వ పేజీలో

నెల్లూరు
పారిశ్రామికుల పర్యటన

నెల్లూరుజిల్లా, స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్‌వారు ఒక పారిశ్రామిక పర్యటనను ఏర్పాటుచేస్తున్నారు. నవంబరు మొదటి వారంలో జలంధర్, లూధియానా, అమృతసర్, అంబాల, పఠాన్‌కోట, చండీఘర్, ఢిల్లీ, ఆగ్రాలలోని పారిశ్రామిక వికాసాన్ని తెలుసుకోవడమే ఈ పర్యటనో ద్దేశ్యం. పర్యటన 20 రోజులకు మించదు. ఎక్స్‌ప్రెస్‌రైలుకు జతచేయబడే టూరిస్టు పెట్టెలో 38 మందికి వసతి చేకూర్చబడుతుంది. నిద్రపోవడానికి సౌకర్యం వుంటుంది. స్వంతవంటవాళ్ళు వుంటారు. ప్రతి ఒక్కరికి ఖర్చు షుమారు రూ. 300–350 మధ్య వుంటుంది. ఈ పర్యటనలో పాల్గొన దలచినవారు ఆగస్టు 15-వ తేది లోగా రూ. 100/- లు అడ్వాన్సు పంపి, సీటు రిజర్వు చేసికోవచ్చును. ఇతర వివరాలు నా వలన తెలుసుకోవచ్చు.

బి. కృష్ణారెడ్డి.
సెక్రెటరీ, నెల్లూరుజిల్లా స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ అసోసియేషన్,
దర్గామిట్ట – నెల్లూరు–3.



నర్సేయరు శ్రీ డి. సూర్యప్రకాశరావు—రాజేశ్వరి
వీరి వివాహం 23 తేది నెల్లూరులో జరిగింది.

కోర్టు తీర్పులు

ఉరిశిక్ష

ఈ సంవత్సరారంభంలో జనవరినెల ఆఖరురోజు రాత్రి పూరిటి వాస్తవ్యుడు, బస్ డ్రయివరు అయిన కడవ శంకరయ్య తన భార్య గోవిందమ్మ ప్రవర్తన మంచిది కాదనే నిర్ణయానికొచ్చి, సినిమా చూచేందుకని నెల్లూరుకు తీసుకొచ్చి రెండో ఆట అయిన తర్వాత పెన్నానదికి తీసుకపోయి రైల్వే బ్రిడ్జి కింద 3-4 స్తంభాలమధ్య ఆమె మెడమీద బిచ్చాతో పొడిచి చంపి వంటి మీద వున్న నగలు, మంగళ సూత్రంతోసహా పట్టుకపోయాడు. అతనిపై మోపబడిన ఈ నేరాన్ని నెల్లూరు జి. సెషన్సుజడ్జి శ్రీ ఎం.బి.ఆర్. శాస్త్రి గారు విచారించి ముద్దయికి వురిశిక్ష విధిస్తూ మొన్న 30 తేది తీర్పుచెప్పారు.

ఈ కేసు ఆధారంలో టవున్ సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ హెడ్.వి.వెంకటరమణయ్య వ్యక్తిగతంగా దర్యాప్తు జరిపినట్టు జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు.

ప్రాసిక్యూషన్ పక్షంగా శ్రీ సి. రామకృష్ణ, సహాయకుడుగా శ్రీ కె. వెంకటరావు; ముద్దయి పక్షంగా శ్రీ బి. అనంతరామయ్యగారలు వాదించారు.

టెంకాయచిప్పల కోసం దావా!

దావా వేసేందుకు ఏదైతేనేం, ఏమైతేనేం?

కాళోజి అన్నట్లు:-

"దాపటింపు-సామ్రాజ్యం
కోడిగుడ్డు-కోహినూరు
పాటిపన్ను-ప్రాతీపం
అన్నుపీటు-ఐశ్వర్యం
ఏదైతేనేం? ఏమైతేనేం?"

నెల్లూరు శ్రీ రంగనాయకుల స్వామి దేవాలయంలోని అర్చకులు టెంకాయ చిప్పల కోసంగా మొన్న నెల్లూరుజిల్లా మున్సిఫ్‌కోర్టులో దావావేశారు.

రోజూ భక్తులు వెళ్లి, దేవుణ్ణి దర్శనం చేసుకుని, అర్చన చేసి, హారతులిచ్చి, సందో పువ్వో పెట్టి, టెంకాయ కొట్టి వస్తుంటారు. అర్చకుడు దేవుడికి నైవేద్యమిచ్చి వొక టెంకాయచిప్ప, అంతకుముందు ఆ భక్తుడికిచ్చి పెడగోపురం పెట్టి; రెండో టెంకాయచిప్ప, పళ్ళు, తాంబూలం వగైరాలంతా తన బొరెలో వేసుకుంటాడు. దేవుడేం చేసుకుంటాడు పాపం వీటిన్ని? అందుకనే అర్చకులే తీసుకెళ్తుంటారు. ఇది అనాదిగా జరుగుతున్న వ్యవహారం. ఇట్లా రోజుకు సగటున యిద్దరు అర్చకులకూ, ఇద్దరు పరిచారకులకూ ఎట్లాలేదన్నా 20 టెంకాయచిప్పలు, ఐదువేలాల పళ్ళు వగైరాలు మిగులుతుండేవి. ఏదో నాలుగు డబ్బులు వస్తుండేవి.

దేవాలయం ట్రస్టీలకు ఎందుకనో వాకబడియావచ్చింది. భక్తులు చెల్లించేవి గనుక యివి దేవాలయానికే చెందుతాయి గనుక, వీటిని ప్రతిరోజూ సేకరించి యీ కొబ్బరిచిప్పల్ని వేలంలో అమ్మితే దేవుడి ఆదాయం ఆమేరకు పెరుగుతుందని ఆలోచించి అప్రకారం వొక తీర్మానం చేశారు. దేవాలయం ఎగ్జిక్యూటివ్ఆఫీసరు ఆ తీర్మానం అమలుచేయబోతుండగా అర్చకులు, పరిచారకులు కల్సి తమ నోట్లో కూడు పోతుందేమోనని మున్సిఫ్‌కోర్టులో దావావేశారు. కోర్టువారు ఆనదరు తీర్మానం అమలుజరక్కుండా మొన్న 24 తేది తాత్కాలిక స్టే వుత్తర్వు జారీచేశారు. అంటే అర్చకులే చిప్పల్ని తీసుకపోవచ్చు తీర్పు వెలువడేంతవరకు.

అర్చక - పరిచారకులైన కె. రంగస్వామి, కె. ఎస్. రామానుజాచారిగార్ల తరవున అడ్వోకేటు ఎం. గోపాలాచారి గారు వాదించారు.

— —

స్ప్రింక్లర్ ఇర్రిగేషన్

(మొదటిపేజీ కొరవ)

స్ప్రింక్లర్ పద్ధతి పొందడలచిన భూములకు అవసరం కాకపోవచ్చు; అగ్గి పైర్లకు చాలకపోవచ్చు, పరిసదకపోవచ్చు; కాని మెట్ట ప్రదేశాలలో, నీరు తక్కువగావున్న ప్రదేశాలలో, మెట్టపైరకు అత్యంత ప్రయోగకరమని చెప్పవచ్చు. మామూలు పారుదలలో ఒక ఎకరాకు పదేసీరు, ఈ స్ప్రింక్లర్ పద్ధతిలో రెండుమూడు ఎకరాలకు రావచ్చు. ఒక ఎకరానీరు రెండు మూడు ఎకరాలకు రావడమేకాదు, ఒక ఎకరానీటిఖర్చుతో మూడు ఎకరాలుసాగవుతుంది. భూమిని చదరం చేయవలసిన అవసరం వుండదు. భూ సారం కొట్టుకపోవడమో, లేక అడుగుకు పోవడమో వుండదు. అన్నిటికీమించి స్ప్రింక్లర్ పద్ధతి వల్ల వున్న లాభం- వర్షపు జల్లులవల్ల ఏ ప్రయోజనాలుంటాయో, కొంతవరకు ఈ కృత్రిమ జల్లులవల్లకూడా ఆ లాభాలుంటాయి. అంటే వాతావరణమూలంగా మొక్కకులభించే పదార్థాలు, ఈ స్ప్రింక్లర్ పద్ధతివల్ల లభ్యం కాగలవన్నమాట. అందువల్ల స్ప్రింక్లర్ పద్ధతి ప్రయోజనకారే కాని, నష్టదాయకమైనదికాదు.

ఈ స్ప్రింక్లర్ ఇర్రిగేషన్ పద్ధతికి శ్రీ కాకాణి రమణారెడ్డి 30 తేది ప్రారంభోత్సవం ఏర్పాటుచేశారు. ప్రారంభకులు— స్టేట్‌బ్యాంకి డిప్యూటీసెక్రెటరీ, ట్రెజరరు అయిన శ్రీ బి. ఎస్ నటరాజన్; అధ్యక్షులు— అగ్రో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ బి. ఎన్. రామన్. ఈ కార్యక్రమానికి వీరిరువురిని నియుక్తులను చేయడంలోకూడా ఎంతో ఔచిత్యం వుంది. భూగర్భజలాలను పైకితీయడంలోను, వ్యవసాయాన్ని యాంత్రికం చేయడంలోను అనుసరించవలసిన సేవచేస్తున్నవాడు శ్రీ రామన్; వ్యవసాయాభివృద్ధికి అవధులేకుండా సహాయపడుతున్న స్టేట్ బ్యాంకి యుడు శ్రీ నటరాజన్. అగ్రో ఇండస్ట్రీస్- స్టేట్‌బ్యాంకుల సహాయ సహకారాలతో రమణారెడ్డిగారి క్షేత్రాలంతటివిన్నో కొత్తగా పచ్చగా వెలుస్తున్నాయి. అందువల్లే వీరిరువురిని పిలవడంలో శ్రీ రమణారెడ్డి ఔచిత్యాన్ని పాటించారనుకున్నాము.

జిల్లా గాక వ్యవసాయ, విద్యుత్, పి డబ్ల్యు డి. శాఖాధికార్లందరూవచ్చారు; శేషాంబ లక్ష్మీనరసారెడ్డి, పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, గునుపాటి రామచంద్రారెడ్డి, వాయుడు దశరథరామరెడ్డి, వేణుంబాక వీరరాఘవరెడ్డి ప్రభృతి ప్రముఖ రైతాంగమూ విచ్చేసింది. స్టేట్ బ్యాంకికి చెందిన టీప్ డెవలెప్‌మెంటు ఆఫీసరు సి. ఎన్. కళ్యాణసుందరం, ప్రాజెక్టు ఆఫీసరు కె. మార్గబంధు, వ్యవసాయ సాంకేతిక నిపుణుడు డాక్టరు బి. డబ్ల్యు. ఎల్స్. పొన్నయ్య, నెల్లూరు స్టేట్ బ్యాంకి శాఖల అధిపతులు రామన్- విశ్వనాథన్ గారలుకూడా వచ్చారు. షావాలెస్‌కు చెందిన అధికార్లు, ఇంకా ఎంతోమంది పెద్దలు వచ్చారు- నంటైమైర్సు దూరమైనా.

అగ్రో ఇండస్ట్రీస్ రామన్ బి. ఎ. ఎస్. ఆఫీసరే కాని, అతి నిరాడంబరంగా, ఒక కాలేజి స్టూడెంటువలె వున్నారు; టుండలగానే తొమ్మిదిగంటలకు క్షేత్రంవద్దకు చేరుకున్నారు. తర్వాత అందరూ వచ్చారు. రమణారెడ్డిగారు వాసన పోనవలేని జిగిసీ మాలలతో స్వాగతం చెప్పారు; జిల్లాలో విశిష్ట పద్మశ్రీగా, అభ్యుదయ కర్షకుడుగా శ్రీ బాలకృష్ణారెడ్డిని పరిచయం చేశారు. బాలకృష్ణారెడ్డిగారు తన క్షేత్రంలో పండిన చెమ్మలు- పొన్నకంకులతో కూర్చిన అందమైన మాలతో రామన్, నటరాజన్‌కు అభివాదములు తెల్పారు. అందరూ కలిసి అమర్చబడిన స్ప్రింక్లర్‌ను చూదారు.

తర్వాత ఆ పంపు వద్దనే, చిన్నసభ జరిగింది. రమణారెడ్డిగారు అగ్రో ఇండస్ట్రీస్ రామన్‌ను, స్టేట్ బ్యాంకి నటరాజన్‌ను పరిచయంచేస్తు ప్రసంగించారు. భూగర్భజలాలకోసం తాను ప్రయత్నిస్తున్నప్పుడు పెదవి విరిచినవారే తర్వాత ప్రశంసించారట; ఇప్పుడు ఈ స్ప్రింక్లర్ ఇర్రిగేషన్ పట్ల సందేహాలు కలవారు కూడా తర్వాత దాని ప్రయోజనాలను గుర్తించక తప్పదన్నారు. రమణారెడ్డి గారి ప్రసంగం అనర్గళంగా సాగింది. రామన్, నటరాజన్‌గారలుకూడా లఘుప్రసంగాలు చేశారు. కార్యకర్తలైన వారికి మాటలు తక్కువగదా! వారు మాట్లాడిన ఆ నాలుగు మాటలుకూడా ఆ పెనుగాలిలో ఈ విలేఖరికి వినిపించలేదు.

ప్రసంగాలనంతరం శ్రీ నటరాజన్ టెంకాయకొట్టి స్విచ్ నొక్కారు; స్ప్రింక్లర్లన్నీ నీటిని చిలకరిస్తున్నాయి; నేత్రపర్వం చేశాయి. ప్రారంభోత్సవానంతరం ఆ షెడ్‌లోనే ఇష్టాగోష్ఠిగా అగ్రో ఇండస్ట్రీస్ రామన్ ఎన్నెన్నో పథకాలను, ప్రణాళికలనుగూర్చి చెప్పారు. ఇప్పుడే బోర్లు నెలలపర్యంతం పనిచేసినా ఒక బోరు వేయలేరు; రమణారెడ్డి ఆ బోరుతోనే వెతలు పడుతున్నారు; ఫిబ్రవరి నుండి పనిచేస్తే జూలైకి ఒక్కబోరు వేయగలిందట; ప్రదర్శనశాలలో భద్రంగా వుంచదగిన బోరు అది! ఇప్పుడు నెలకు కనీసం పది బోర్లయినా వేసే యంత్రాలను ప్రవేశపెడుతున్నామని శ్రీ రామన్ చెప్పారు. ఇక శ్రీ నటరాజన్ స్టేట్‌బ్యాంకి వ్యవసాయ ధనసహాయాన్ని గూర్చి చెప్తూ, తమ అన్ని శాఖలలో నెల్లూరుశాఖ ముందడుగు వేసిందని, ఏటొట్టలో శ్రీ రామన్ ప్రథమపుడుగా వస్తాడం, నెల్లూరుశాఖ ఐహాలొడ్డికాలంలో 88 లక్షలరూపాయల మేరకు వ్యవసాయ ఋణాలను ఇచ్చిందని చెప్పారు.

సభానంతరం అందరూ క్షేత్రంలోని పంటన జొన్న 8 హైబ్రిడ్ సజ్జ పత్తి పైరు వగైరాలను చూచి రమణారెడ్డిగారి క్షేత్రగృహంలో విందారగించి, ఆహ్లాదకరమైన చల్లని వాతావరణంలో ఆహూతులందరూ గృహోన్ముఖులైనారు.

స్ప్రింక్లర్ ఇర్రిగేషన్ గూర్చి వచ్చిన రైతులలో అంత సుముఖాభిప్రాయం కనపడలేదు. ఇది మనపరిస్థితులకు సరిపోదు అని కొందరన్నారు; 'లాస్'పైకే లాగుతుంది అని మరికొందరన్నారు; వేరుశనగ, ఉలవవంటి పైర్లకు అద్భుతంగావుంటుంది అని ఇంక కొందరన్నారు. రమణారెడ్డిగారుమాత్రం ఈపద్ధతిఅత్యంత ప్రయోజనకరమని, లాభదాయకమని ఎంతో విశ్వాసంతో వున్నారు. రమణారెడ్డిగారి ప్రయోగం విజయవంతమైతే, నెల్లూరుజిల్లాలో స్ప్రింక్లర్‌పద్ధతి బహుళ వ్యాప్తమవుతుంది.

— —

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీకొరవ)

కాలేజి సమ్మెకూడా గత శనివారమే విరమించబడింది. విద్యార్థులు అభినందనీయులు.

మొత్తానికి ఎస్ పి. గారు తొందరపడకుండా, నసుపుగాలేకుండా, విసుమింతకుండా చాల చాకచక్యంగా [illegible]యాన్ని ఎదుర్కొంటున్నారు.

దొంగనోట్లపేరుతో మోసం!

దొంగనోట్లపేరుతో మోసాలు జరుగుతూనేవున్నాయి చేసేవాళ్ళకు అదే జీవనమైనా, మోసపొయ్యేవాళ్ళకైనా బుద్ధి వుండవద్దా?

19 తేది నలుగురితోకూడిన ఒక గ్యాంగిని నెల్లూరులో పట్టుకున్నది పోలీస్. వారివద్ద టిక్కట్ పేపర్సు (నోట్లవలె వుండే కాగితాలు) కట్ట ఒకటి దొరికిందట. ఈ విషయంలో మోసపోయినవారు రిపోర్టుయివ్వ నిలబడితేతప్ప, కేసులు నిలవవు; పోలీస్ కృషిఅంతా వృధా అవుతుంది. అందువల్ల వెంటనే రిపోర్టుచేయవలసిందిగా ఎస్.పి. గారు కోరుతున్నారు.

— —

జమీన్ రైతు

తుపాను బాధితుల సహాయనిధి

గతవారం దాతల వివరాలు:

వందిపేటి సుబ్బరామరెడ్డి (యల్లాయపాళెం) రూ 100, శ్రీమతి వందిపాటి ప్రమీలమ్మ రూ 100 లు, మేనకూరు సుందరరామరెడ్డి (మునుమూరువారిపాళెం) 10, సెవణజెమ్స్ పార్టీఫారం (నెల్లూరు) 10, వెంకటగిరి జి. వ. హైస్కూలు సిబ్బంది 6-50, పి. రమణమ్మ (గంగపట్నం) 4-50, తుమ్మగుంట బాలబాలికలు 8, వి ఒకల్‌రావు (నెల్లూరు) 8 శ్రీహరి మునుస్వామిదాస్ (కూ. గంగవరం) 1, బి. సురేష్‌మణి (నెల్లూరు) 1, పి. సీతారామయ్య 1, పి. బాబు నాయుడు 1, ఆర్. సుందరరామయ్య 1- (గంగపట్నం). తిరుమల వెంకటేశ్వరస్వామి 1, నూకలపాటి హరగోపాలనాయుడు (గోనుపల్లి) 0-50.

ఇంతవరకు మొత్తం రూ 2535-81 లు వచ్చింది. ఇంతటితో ఈ నిధిని నిల్పుతున్నాము. ఇంకెవ్వరూ పంపవద్దని ప్రార్థన.

-సం. జ. రై

— —

స్టేట్‌బ్యాంకి
నెల్లూరుపటవుణ బ్రాంచి
***
సేఫ్‌డిపాజిట్
లాకర్
సేఫ్‌డిపాజిట్ లాకర్ సౌకర్యం మరలా కలుగచేయబడింది. ఆయిపోక ముందే తొందరపడండి.
ఫోన్ 836

గొప్పవార్త

ముగ్గురు మానవులు చంద్రలోకానికి వెళ్ళి తిరిగివచ్చారు.

విచిత్రవార్త

ముగ్గురు మహాపురుషులు స్వర్గలోకాన్నుంచి భూలోకానికి వచ్చి మనకు దర్శనమిస్తారట.

నిజమా? ఎప్పుడు – ఎలా

త్వరలో తెలుసుకొంటారు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 53/69. O. S. 318/67.

మట్టిగ రంగారెడ్డి ... —వాది.

దువ్వూరు వెంకట రామకృష్ణారెడ్డి } —ప్రతివాది.

ఈ నెంబరున ప్రతి వాది తాలూకు దిగువ షెడ్యూలు దాఖలా స్తిరాస్తిని 25-8-69 తేది వగలు 10 గంటలకు పై కోర్టువారివల్ల బహిరంగముగా యాలము వేయబడును. పాటదారు హాజరై పాట పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు:—

నెల్లూరు డి. రి. జిలాకా, నెల్లూరు స. రి. లో చేరిన నెల్లూరుటవున్ మూలపేట యాదవవీధిలో ప్రతివాదికి హక్కుఅయిన వముగల మునిసిపల్ నెం 24 రు వార్డు, డోర్ నెం. 71 రు యిల్లు – కాలీనలమును హద్దులు:- [తూ] తిమ్మనముద్రం పోలయ్య యింటిగోడ కొంతవరకు - ఎర్రంరెడ్డి సుబ్రహ్మణ్యం యింటిగోడ [ద-ప-ఉ] రోడ్డు. ఈ లోపల 6 అంకణంలు (40 . 134 చ. మీ) కట్టుబడిగల పూరియిల్లున్ను, యిందుకు అమర్చిన తల్పులు, ద్వారబంధములు, కిటికీలు, అడుగున్నళం, పైకప్పు సామాను, దేవీ‌లున్ను, కాలీస్థలం పుమారు 12 అంకణంలు (80 . 268 చ. మీ) న్ను. ఔక్రహోల్డరు కిమ్మతు రూ. 1000/- లు. అమినా కిమ్మతు రూ. 3000/- లు.

Subject to arrears of Tax.

Rs. 91—76 n. p.

—అన్నదాత మాధవరావు, వాది అడ్వకేటు.

ఇల్లు అమ్మబడును

నెల్లూరు, సంతపేట, కామాక్షినగర్‌లోని W. 10/D. No 75 గల నా రెండంతస్తుల మిద్దె యిల్లు (చక్కనిగాలి, వెలుతురుగల అందమైన గట్టికట్టుబడి) అమ్మబడును.

కావలసినవారు, వివరములకు:

శ్రీ కె. రామరెడ్డిగారిని

శ్రీనివాస ఇంజినీరింగ్ కంపెనీ, 16/102, ట్రంకురోడ్డు, నెల్లూరు వద్ద, కలిసికొనవలెను.

Phone: 411.

ఇండ్లస్థలాలు అమ్మబడును

★ ★ ★

నెల్లూరు జిల్లాకోర్టుకు సమీపములో 'శారదా పెయింట్సు'కు పశ్చిమవైపుగా వున్న మూడు ఇండ్లస్థలాలు అమ్మబడును.

— వివరాలకు —

కొండా బలరామిరెడ్డి, బి. ఇ.,
గ్రీన్ విల్లా,
రామమూర్తినగర్ — నెల్లూరు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 8 of 69. O. S. 123 of 66.

చీదెళ్ళ వెంకటలక్ష్మమ్మ — వాది.
కనుమూరు శ్రీనివాసాచార్యులు వగైరా } — ప్రతివాదులు.

(6) కనుమూరు వాసుదేవభగవాన్‌కు తెలియచేయడ మేమనగా:- ఈ నెంబరు వాది నెల్లూరు సబ్‌కోర్టు ఓ. ఎస్. 69/62 లోని నర్సులన్ అమౌంటుకు ఇప్తికోరి యున్నందుకు నీకు నోటీను యిచ్చినము 13-8-1969 తేదీకి వాయిదా యున్నది. ఆక్షేపణయున్న తెలుపుకోనేది.

—వాడారి కల్యాణసుందరం,
వాది ప్లీడరు-నెల్లూరు.

అనంతపురం సబార్డినేట్ జడ్జిగారి కోర్టులో

E. P. 14 of 69. Sc. 21 of 66.

కందూరు శివయ్య
—పిటిషనరు-(డిక్రీహోల్డరు.)
పొలేపల్లి సుబ్బానాయుడు
—(జె. డెట్టరు)-రెస్పాండెంటు.

పై నెంబరులో డిక్రీని వాది అమలు జరుపుతూ ప్రతివాదికావలకు ఈ క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని యాలానికి కోరినాడు. యాలం వాయిదా 12-9-69 తేది పగలు 10-30 గంటలకు వున్నది. సవాలుదార్లు ఆ దినం పైకోర్టులో యాలము పాడవచ్చును.

షెడ్యూలు:- తిమ్మనచర్ల గ్రామము గుంతకల్లు మునిసిపాలిటీ గుంతకల్లు సబ్ రి. డి. అనంతపురం రి. డి లో గల తైలు స్థలము. తిమ్మనచర్ల ట్రావెలర్సు బంగళా సమీపంలో నున్న తైలు సర్వే నె 399-ఎ గల 375 చదరపు గజాలుగల స్థలము. ఇందుకు హద్దులు:- [తూ] గౌరమ్మకొట్టం [ప] యీరమ్మ యిల్లు [ద] రస్తా [ఉ] మునిసిపల్ కక్కను.

అందాజా వెల రూ. 1000/- లు.

—సి. జయనాయుడు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది లోధ్ర

60 సంవత్సరములపైగా ప్రసిద్ధినొందినది



కేసరి కుటీరం
ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఏజెంట్లు:
సీతారామ జనరల్ స్టోర్సు (ప్రొప్రైటర్స్)
విజయవాడ. సికింద్రాబాదు. మధుర. బరహంపురం. బెంగుళూరు

శివారెడ్డి పద్యాలు

చంద్రలోకయాత్ర

చంద్రలోకయాత్ర సందారకార్యక్ర
మాన్ని గూర్చి కొంతమనవిజేత
పొయిన తడవ, కొలువ పూర్తిగా వివరిస్త
కలగబోవు కాలు వెలికిదిస్త.

ఎంత పిచ్చివాళ్ళ ఏమిలేదంటారు
తర్కచర్చిచెప్పినారు దువ్వదూళి,
వట్టియట్టి దానిమాటవిమైనట్లు
అమెరికనులతంతు అడోకడౌలు!

వేలకోట్ల డబ్బు వెదజల్లివెచ్చించి
పట్టికొచ్చినారు పైకిబొయ్యి
మూటగట్టుకొని మొయలేక మొయలేక
గులకరాళ్లు! కిసినుట్టబొయ్యి!

గుమ్మటంలొయెక్కి గుట్టుగా గూర్చొంటె,
కళ్ళుమూసుకుంటె కదిలిపోద్ది
విరుమెయిలు, దాన్లొ ఏముందిచెప్పండి?
గావృతనము, వాళ వెగోల రచ్చ!

అడపదడప పూర్వం ఆకాశవీధంలో
ముగ్గిగివచ్చెవాళ్ళ మునులు ఋషులు
ఊగిరిపొయ్యి, నమ్మరిమాట నేనంటె
యిప్పటోళ్ళు, లేదు చెప్పినుతము!

రావణాసుకుండు రామాయణముజాళ్లొ?
చదువుకోల? ఎన్నిసార్లొ చంద
మామకాడికెళ్ళి మాట్లాడి పోట్లాడి
అష్టైవచ్చెవాడు హౌనవర్లొ!

చందమామకొర్య అందాల తిలకమ్మ
చెల్లి 'రోహిణమ్మ' మళ్ళిబొయ్యి
అమెరికొదిటి అనవాలుగదెస్తె
తప్ప మేము వ్యక్కతాళమెయము!

బ్యాంకుల జాతీయకరణ

నాతల్లి యిందిరమ్మా!
ఏకామేకావు కడలిరెండుగ్గానో
మాతుకర్పర్మము బ్యాంకుల
జాతీయము, నీకు లెక్క అమ నేనంటే.

దుక్కొదురమనకు బీదా
బిక్కికి, ఫస్నోడుగూడ బిగునుకోని తా
యెక్కనవడితె వచ్చే
దిక్కులు గమనించవైతి చెల్లి యిందిరా!

అతికొబొయ్య మనము వ్యతిరేకపక్షాల
ప్రీతికొలకు తలచు పెనగులాడ్తె
వుల్చిగంతులిడితె వురయ్యతచెడతాము
రేపు ఎన్నికల్లొ సైపరాద్ది!

విక్రమ సింహపురి రామాయణము

కోమలపద విన్యాసము
సామజగమనమ్ము అమృతసారము యీని
రామాయణమ్ము, పడిత
పామరజనరంజకమ్ము పరమార్థమహా!

గోపినాథ కలమువిసి, బొన్నకరుముద్దు
వలకు, పావరజు తెలుగుకులకు
కలిపి మూసగట్టి కావ్యమ్ముజేశావు
మెండిబండ కవుల గుండెలదుర!

వయనించె కృష్ణరాయలు,
నయగుణుడా మనుమసిద్ధి నా కములేరా,
జయరామశాస్త్రి! మృదుమధు
మయ నత్కృతులాదరించు
మాన్యులెవరికా?

డాక్టరు సావిత్రి

పత్తాగళ్ల చెల్లి సావిత్రి డాక్టర్ని
మార్చినట్టు ఏదొ మాటవిన్న
అమె బ్రాస్సవరైతె అణ్ణుంది, కవిలోక
అదరించెమ:ఏ అక్కదెవరు?

— —

చంద్రమండలయాత్ర

(4 వ పేజీ తరువాయి)

పిల్లలపై, కాలేజీ విద్యాలయాలపై వాటి ప్రభావం దాదాపు ఏమీ సోకనట్టే. మన స్కూళ్ళ పాఠ్యాంశాల్లో అవి భాగాలుగా చేరనేలేదు. ఇది చాలా శోచనీయమైన విషయం.

ఉదాహరణకు- మూడోతరగతిలోనే మన స్కూలుపిల్లలకు భూగోళపుస్తకంలో భూమి 'గుండ్రంగా వుండును' అనే పాఠం వున్నదనుకోండి. ఆ పాఠం చెప్పే అయ్యవార్లు ఏవేవో పాత వుదాహరణలు చెప్పి వ్రతం చెల్లించినట్లుగా పిల్లలకు పాఠం ముగించేస్తారు. ఈ అంతరిక్ష యాత్ర వచ్చినతర్వాత గగనయాత్రికులు అంత రిక్షంనుండి తీసిన సాక్షాత్ భూమండలం ఫోటోలను ఏ అయ్యవారైనా క్లాసులో చూపి పిల్లలకు వివరీకరించి వుంటారా అనే అనుమానం నన్ను పీకిస్తూవుంటుంది.

ఇప్పుడు చాలాకాలేజీల్లోను, హైస్కూళ్లలోను టేప్ రికార్డర్లు వున్నాయి. వేల రూపాయలు ఖర్చు పెట్టి కొనుక్కొన్నారు. విద్యార్థుల 'ఆడియోవిజువల్' ఫీజులనుండి కొని పెట్టివున్నారు. ఈ టేప్ రికార్డర్లను ఎప్పుడు ఎందుకు వుపయోగిస్తారో ఆ భగవంతుడికెరుక. మంత్రులు, గిం త్రులు కాలేజీలకు, హైస్కూళ్ళకు సాపనంచేసినప్పుడు వాళ్ళ వూకదంపుడు వుపన్యాసాలను టేప్‌రికార్డు చేస్తుంటారు అప్పుడప్పుడూ. అంతే.

ఇప్పుడీ అపోలో-11 చంద్రమండల యాత్రకు సంబంధించి దాదాపు వారం రోజులపాటు రేడియోల్లోవచ్చిన 'రన్నింగ్ కామెంటరీ' మొత్తం, ఆర్మ్‌స్ట్రాంగ్, ఆల్డ్రిన్లు చంద్రమండలం మీదనుండి చేసిన వుద్ఘాటనలను ఈ భారతదేశంలోని ఏ విద్యాసంస్థవారైనా రికార్డుచేసివుంటారా అనే అనుమానం నన్ను వేధిస్తుంటుంది. అట్లా చేసిపెట్టుకోమంటే, సైన్సు విద్యాల్లో అభిరుచి కనపర్చే విద్యార్థులకు ప్రోత్సాహంవున్న లెక్చరర్లు యీ టేప్ రికార్డుల సాయంతో చంద్రలోకయాత్ర గురించీ, అంతరిక్షశాస్త్రం గురించీ కొంతకు కొంతైనా వివరీకరించవచ్చుగదా. ఏమిటో రానురాను మనచదువులు నిర్జీవంగా తయారవుతున్నాయి.

ఈ పదేళ్ళుగా అంతరిక్షశాస్త్రం ఎంతో వేగంగా పెరిగిపోతున్నది. ఇప్పుడీ చంద్రమండల యాత్రల్లో ఎందరెందరో సైంటిస్టులు 'Beyond the syllabus' (మామూలు సంప్రదాయకమైన సిలబస్ దాటివెళ్ళి) కృషిచేశారు, జయప్రదంగా నిర్వహించారు. ఇప్పుడు సాధించిన యీ అద్భుత విజయం వైద్యశాస్త్రం, వాతావరణశాస్త్రం వంటి మిగతా అనేకానేక శాస్త్రాలపై తమ ప్రభావాన్ని విశేషంగా ప్రసరింపజేసింది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక విషయాలనైనా హైస్కూళ్ళ స్థాయిలో గాకపోయినా కాలేజీస్థాయిలో నైనా బోధనావిషయాల్లో యిమిడ్చినట్లు లేదు. మన పాతడొక్కు పాఠ్యగ్రంథాలు, పాఠ్యాంశాలే మనకు శరణ్యం. అవధులు లేకుండా పెరిగిపోతున్న యీ శాస్త్ర విషయాలు మన పాఠ్యగ్రంథాల కెక్కడం యింకెన్నేళ్ళకోగదా! మన విద్యాలయాలు ఎంత వాస్తవ విరుద్ధంగా ఎంత నిర్జీవంగా ఎంత విజ్ఞానదూరులై వున్నాయో యిదొక చిన్న వుదాహరణ.

— —

పూజాపుష్పం

(4 వ పేజీ తరువాయి)

వుంది. ఈ విషయం మా తల్లిదండ్రులు ఏకాంతంగా మాట్లాడుకుంటూవుంటే విన్నాను. అప్పటినుంచి మిమ్మల భర్తగా పొందుకోవటం మెలాగా అని ఆలోచించాను. అందుకు అనుకూలంగా మా తల్లిదండ్రులు నన్ను చంద్రుని వివాహమాడమని నిర్బంధించారు. నా కోరికం చంద్రుని తల్లిదండ్రులకు చూపలేదు. నా కోరికం ఫలించదని అర్థమాడారు మా తల్లిదండ్రులు"- అన్నది మాధవి.

"అసలు రహస్యందాచి చంద్రుని బలిగొన్నావన్నమాట"-అన్నాడురవీంద్రుడు.

"లేదు. అసలువిషయం నేను చంద్రునికి చెప్పాను"- అన్నది.

"వివాహమైన మూడుమాసాలకు చనిపోతానని తెలిసికూడా నన్ను వివాహం చేసుకున్నాడా?"- అన్నాడు.

"అవును. నను వివాహంచేసుకోకపోతే. చిత్తశాంతి దానాలున్నారట ఎలాగైనా తనకు బావుకన్నదు గాలిస్తే. నన్ను వివాహంచేసుకొని తృప్తిగా చచ్చిపోతా నన్నాడు"- అన్నది.

రవీంద్రుడు మౌనంగా వుండిపోయాడు.

"చంద్రునిప్రేమ బలియమైంది. అతను ప్రేమదానం చేశాడు. నన్ను, మీ ప్రేమధామం చేర్చాడు. ముంతాజ్ మరణం, షాజహానుకు "తాజ్‌మహల్" ను బహూకరించినట్లు, చంద్రుని మరణం, నాకు నా ఆరాధ్యదైవమైన మిమ్ము, అజన్మాంతము పొందేటట్లు చేసింది. "తాజమహల్" నిర్మాణం పూర్తయినతర్వాత, చిరస్మరణీయమైన అంతటి సుందరమైన ప్రేమ చిహ్నాన్ని అందించిపోయిన ముంతాజ్ మరణంలోని శోకాన్ని జీర్ణించుకొని షాజహాన్, చిరునవ్వుతో "తాజ్‌మహల్"-ను చూచివుంటాడు. ఈనాడు నాలో కనుపించే చిరునవ్వుకూడా అదే భావంతో కూడిందే"- అన్నది.

రవీంద్రునిమనస్సు ఆలోచనలలో వుండిపోయింది.

— —

కూనిరాగాలు

(5 వ పేజీ తరువాయి)

మూలలా స్కూళ్లు నడుపుతున్నారు, ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు- ముఖ్యంగా పశ్చిమ బెంగాల్, బీహార్, వగైరా రాష్ట్రాల్లో.

నెల్లూరులో వీరికేలకర్షణ కనపడిందో కానీ యిక్కడకూడా వొకస్కూలు స్థాపించాలనే నిర్ణయానికొచ్చారు. ఈ స్కూలు స్థాపనకు ప్రిన్సిపాల్‌గా యుక్తులైన ఆచార్య నిరంజనానంద అవధూతగారు యిప్పుడు నెల్లూరికే వచ్చివున్నారు. మూలపేట 150/ఎ. రాజవీధిలో వీరి కల్పాతో వచ్చు. వీరి స్కూలు నిర్వహణ, విద్యాబోధన ప్రత్యేకంగానే వుండబోతుంది. సైంటిఫిక్- స్పిరిచ్యువల్- సెక్యులర్ ధోరణిలో వుంటుందట. ఇంగ్లీషు మీడియమ్ స్కూళ్ళని, కాన్వెంట్ స్కూళ్ళని, నర్సరీ స్కూళ్లని, అవని, యివనీ ఎన్నో స్కూళ్లు వీధివీధినా యీ మధ్య నెల్లూరులో వెలసి వున్నాయి. చూద్దాం ఈ ఆనంద మార్గం స్కూలు ఎట్లా తయారవుతుందో?

, , ,

ఈ సంవత్సరంనుండి జూనియర్ కాలేజీల స్థాయినుండి, అంటే 10 వ తరగతి పాసైనతర్వాత వుండే కొత్త రెండేళ్ల ఇంటర్మీడియట్ తరగతిమండి విద్యాబోధన సర్వం తెలుగులో జరగబోతున్నది. స్వాతంత్ర్యానంతరం మొదట పన్నెండేళ్ల క్రితం భాషాప్రయుక్త రాష్ట్రాలేర్పడి నప్పుడు పరిపాలన, విద్య వగైరాలన్నీ ఆయారాష్ట్ర భాషలద్వారా జరగవల్సి వుండగా - యిప్పటికైనా, పన్నెండేండ్ల ఆలస్యంగానైనా అది జరగబోతున్నందుకు మనస్ఫూర్తిగా అభినందించుకోవాలి.

అయితే జరగవల్సిన కార్యక్రమం సక్రమమైన పంథాలో జరుగుతున్నదా అంటే లేదనే చెప్పవల్సివుంటుంది. ఆగస్టు నెల ప్రవేశించినా యింతవరకు తెలుగులో యీ జూనియర్ కాలేజీ పాఠ్యగ్రంథాలు సిద్ధంకాలేదు. అవన్నీ కాకపోతేపోయె, యీ జూనియర్‌కాలేజీ తరగతులకు సంబంధించైనా దరఖాస్తులు (అప్లికేషను ఫారాలు) ప్రాస్పెక్టస్ (కాలేజీ నిబంధనావళి, వగైరా వివరాలు) తెలుగులోలేవు. విద్యార్థులు అప్లికేషను ఫారంకూడా ఇంగ్లీషులోనే పూర్తిచేయాలి! ఏమిటీ వైరుధ్యం? మనదేశంలో ఏదేం ఖర్మోగాని ఏదేంనైనాకానీ పైనుండి కిందకు ప్రవేశిస్తుందేకానీ కిందనుండి పైకి ప్రాకడం లేదు. అంటే ఏదేవశ్యమైనా కానీ పునాదిస్థానంనుండి గట్టిగా ప్రోదిగా బలపడ్డంలేదు.

పాఠ్యగ్రంథాలు సిద్ధంకాకపోతేపోయె పాఠ్యాంశాలు వివరమైనా అంటే సిలబస్ సైతం తెలుగు కాకుండా ఇంగ్లీషులోనే జారీఅయింది. ఎంత వ్యతిరేక విధంగా పనులు జరుగుతున్నాయో చూడండి.

ఇక మనకాలేజీ అధ్యాపకులైనా తెలుగులో బోధించేందుకు తయారుగావున్నారా అంటే అదీలేదు. కాలేజీ అధ్యాపకులకు ముందుగా తెలుగులో బోధించేందుకు శిక్షణయిచ్చే పథకంవొకటి యీ ఆగస్టులో ప్రారంభించారు. నెల్లూరు కాలేజీలనుండి దాదాపు అరడజనుమందిని ఎన్నుకొని వీళ్లను హైద్రాబాద్‌కు రమ్మన్నారు. హైద్రాబాదులో వెలసివున్న తెలుగు అకాడమీవారు యీ ఎన్నుకచేసిన అరడజనుమంది కాలేజీ లెక్చరర్లకు తెలుగులో బోధించే విషయంలో శిక్షణయిస్తారు పదిరోజులపాటు. ఈ శిక్షణపొందిన లెక్చరర్లు మళ్ళీ తిరిగొచ్చినతర్వాత వీళ్ళు ప్రత్యేకంగా తమ కాలేజీలోని మిగతా లెక్చరర్లకు శిక్షణయిస్తారట; తమకాలేజీ లెక్చరర్లకే గాకుండా చుట్టుప్రక్కలుండే మిగతా కాలేజీ లెక్చరర్లకుకూడా శిక్షణ యిస్తారట. కేవలం పదిరోజుల్లో వీళ్ళు అక్కడ నేర్చుకొనొచ్చేదేందో; వీళ్ళు మళ్ళీ మిగతావాళ్ళకు చెప్పేదేందో ఆ భగవంతుడికే తెలియాలి.

ఏమైతేనేం ఇప్పుడు నెల్లూరు వి. ఆర్. కాలేజీనుండి అరడజనుమంది సీనియర్ లెక్చరరు; కావలి, వాకాడు కాలేజీలనుండి మరోముగ్గురు హైద్రాబాదు తెలుగు అకాడమీకి వెళ్ళివున్నారు. వీరు పదిరోజుల్లో తెలుగు బోధనా సారమెరిగి తిరిగివస్తారు. వీళ్ళు మళ్ళీ ఆ సారాన్ని మిగతా లెక్చరర్లకు నూరిపోస్తారు. దాంతో అందరు లెక్చరర్లూ కళ్ళి విద్యార్థులకు తెలుగులో బోధించేందుకు అర్హతను సంపాదించినవారవుతారన మాట.

చూడారా ఎంతసిద్ధంగా వకర్నబీగా వుదో వ్యవహారం! ఇంత జరిగినతర్వాత ఇంకో అనుమానం కల్గుతున్నది ఏ భాషద్వారా నైతేనేం, మనవిద్యార్థులకు అందవల్సిన విజ్ఞానం అందే గ్యారంటీవుందా?- అనేప్రశ్న ప్రశ్నగానే వుండిపోతుంది.

, , ,

'నెల్లూరు కెమరాక్లబ్బు' విషయం పాతకలెరిగిందే. ఈమధ్య 'బెనిఫిట్ షో' వొకటి వేయించారు, వాహినీవారి 'పెద్ద మనుషులు' చిత్రం. దాదాపు వెయ్యి రూపాయలదాకా వసూలైనట్లున్నది. దీంతో వొక 'ఎన్లార్జర్' వగైరా ఫోటోగ్రఫీ పరికరాలనుకొన్నారు, పాత 'నేషనల్ లాడ్జి' సమీపంలో వొకగదికూడా నెలకు పది రూపాయల బొప్పున బాడుగకు తీసుకొన్నారు, తమ కార్యాలయం కోసంగా. యీ అప్పులన్నీపోను మిగిలేదేమీవుండదు. వుండకపోవచ్చు.

— తరువాయి 11 వ పేజీలో

చిత్ర జగత్

*** మా మద్రాసు సినీవిలేఖరి ***

★ 5 అడుగుల వైన్‌గ్లాసులు, 15 అడుగుల 'మందు' సీసాలు, 60 మంది నృత్య కామినులు: సరికొత్త 'సాక్షి'లో ఈ నిషా సన్నివేశం!

★ ఆరునెల్లనుండి మొత్తం సినిమాలను నిషేధించిన ముస్లిం మగువలు: మేలపాలయంలో పుట్టిన వుద్యమం

★ బ్యాంకులు సినిమాకి అప్పులిస్తాయా?

★ మాస్కో ఫిలింవుత్సవాలు: 'రొసియా హొటల్' విడుదులు, వగైరాలు–సంభాషణలే లేని ఫ్రెంచి చిత్రం!

వింతలు – విడ్డూరాలు

'చంద్రలేఖ' వచ్చినరోజుల్లో ఎస్. ఎస్. వాసన్ పేరు దేశమంతా మోగిపోయింది. భారీ సెట్టింగులు, పెద్ద డ్రమ్ములు, డాన్సులు చూస్తే కళ్లు తిరిగేటట్టున్నాయి. ఇప్పుడు ఎం. సి. ఆర్. ఫిలిమ్స్ వారి 'సాక్షి' చిత్రాన్ని నిర్మిస్తున్న ఎం. సి. రామ్మూర్తి అంతకంటే సినిమా వింతల్లో విడ్డూరాలు చూపిస్తున్నాడు.

'వైన్ గ్లాసుల' ఆకారంలో అయిదు అడుగుల ఎత్తుగల గాజుకప్పులు 12 తయారుచేయించారు. ఒక్కొక్క కప్పు ఖరీదు రెండువేల రూపాయలు.... అంటే పన్నెండుకప్పులు చేయించడానికే 24 వేలు అయిందన్నమాట. ఈ గాజుకప్పులలో 12 మంది నృత్యకామినులు నృత్యం చేస్తారు. మరి అంత పెద్ద కప్పులున్నప్పుడు వాటికి సరితూగే 'మందు' సీసా వుండాలి కదా, అదీ తయారుచేయించారు. 15 అడుగుల ఎత్తుసీసా.... దీని ఖరీదు 15 వేలు. మొత్తం ఈ 'షా'సన్నివేశంలో 60 మంది నృత్యంచేస్తారు. ఈ సరంజామాను బొంబాయి నుండి మద్రాసు తెప్పించడానికి పదివేలైంది. అంటే అక్కడికే 50 వేలు ఖర్చు.... ఇక పోతే నర్తకీమణులు.... సంగీతం.... పాట.... వగైరా.

శ్రీ కె. శంకర్ ఈ చిత్రానికి దర్శకుడు. భిన్న ఆశయాలుకల యిద్దరు స్నేహితుల కథ. ఒకరికి నైతికజీవితంమీద మోజు... ఒకరికి 'రేస్' గా జీవించడం యిష్టం. పెద్దవాడుగా షమ్మి, మంచివాడుగా సంజీవకుమార్. ఈ మంచివాడు చివరకు పెద్దవాడవుతాడు. షమ్మికి జోడీ సాధన.

దీనిని ఎ. వి. ఎం. లో రివాల్వింగ్ గ్లాస్ స్టేజిలో చిత్రీకరించారు.

గోషాస్త్రీలపై నిషా

'మేలపాలయం' అనే పట్టణంలో ముస్లిం జనాభా ఎక్కువ. ఆరునెలలుగా అక్కడ ముస్లిం వనితలు సినిమాలు చూడడంలేదు. చూడవద్దని ముస్లిం పెద్దల ఆదేశం... కారణం... సినిమాలవల్లనే జనం చెడిపోతున్నారు.... నైతికంగా పతనమైపోతున్నారు. వారి నిబంధనలకు సినిమాచూస్తే 25 రూపాయలు జరిమానా.

అయితే సినిమాలవల్లనే డి. ఎం. కె. పార్టీ అధికారంలోకి రాగలిగిందని ఒక వాదం. ఏమైనా 40 వేల జనాభాగల ఆ పట్టణంలో 60 శాతం ముస్లిములు. వారు సినిమాలు మానివేశారు. అసభ్యం, అశ్లీలం, అవినీతి అని గొడవపెట్టి. అవే పదిసార్లు చూడడంకంటే ఇలాటివనిచేస్తే సెన్సారు చిత్రాలు రావుగా, తయారుకావుగా.

బ్యాంకులు: సినిమాలు

ఇంతవరకు బ్యాంకులు సినిమావారికి ఎన్నడూ అప్పులు యివ్వలేదు. అంతదాకా ఎందుకు అవసరానికి ఒ. డి. అడిగినా యివ్వరు. భయం. మార్వాడీలకు తలలు తాకట్టు పెట్టుకోవలసిందే.. ఎంత వడ్డీలైనా యిచ్చుకోవలసిందే.. ఎన్ని పరిశ్రమలకు బ్యాంకులు అప్పులిస్తాయి. సినిమా పరిశ్రమకు యివ్వరెందుకనో!

బ్యాంకుల్ని జాతీయంచేశారు కనుక, సినిమా పరిశ్రమవల్ల ప్రభుత్వానికి బోలెడు లాభం వస్తోందని ప్రభుత్వానికి తెలుసు గనుక, ఇందిరాగాంధీ ఆర్థికమంత్రిగా కూడా వున్నారుగనుక, అలాంటి 'అప్పు' సౌకర్యం కలిగించాలని, విశ్వశాంతి విశ్వేశ్వరరావుగారు, ఫిలిం ప్రొడ్యూసర్స్ గిల్డ్ అధ్యక్షుడుగా అడుగుతున్నారు.

మాస్కో ఫిలిం ఉత్సవాలు

ఫిలిం ఉత్సవాలకు హాజరైన వివిధ దేశాల ప్రతినిధులకు ఒకేహోటల్‌లో బస ఏర్పాటుచేశారు. ఆ హోటల్ పేరు 'హోటల్ రొసియా' ఆ హోటల్‌లో ఒకే సమయంలో ఆరువేలమంది బసచేయవచ్చునట. అది ప్రపంచంలోకల్లా పెద్ద హోటల్ అట.

బెర్లిన్ ఉత్సవాలకు సూడ్ చిత్రాలు అసభ్య, అశ్లీల, శృంగారచిత్రాలు పంపిన దేశాలే; మాస్కో ఉత్సవాలకు సీరియస్ త్రైచిత్రాలు పంపాయి. జపాన్, ఫ్రాన్సు సైతం 'సత్యజిత్ రాయ్' మార్కు చిత్రాలు పంపాయి.

పాకిస్తానునుండి పోటీకి వచ్చిన 'రివర్ ఫ్లోన్' చిత్రంలో కథానాయిక హిందువు 'కావేరీ చౌదరి'.

మాస్కో ఫిలింఉత్సవాలలో పాకిస్తాన్ ప్రతినిధులు, ఇండియా ప్రతినిధులు అన్నదమ్ములవలె నటించారు.

'ప్లే టైమ్' అనే ఫ్రెంచి చిత్రంలో అసలు సంభాషణలే లేవట.

నెల్లూరు 'అన్నదమ్ములు'

కంట్రాక్టులు– రాజకీయాలువదిలి గుట్టు చప్పుడు కాకుండా చిత్రరంగంలో ప్రవేశించిన నెల్లూరీయుడు తేగా రామగోపాలరెడ్డి వి. వి. నారాయణతోకల్సి "అన్నదమ్ములు" చిత్రం పూర్తిచేశారు. విడుదలకు సిద్ధంగావుంది. ఆగస్టులో విడుదలచేయనున్నారు.

ఇటీవల సినిమారంగ ప్రవేశం చేసిన నెల్లూరీయులు కొందరున్నారు కానీ గట్టిగా నిలబడ్డవారు అరుదుగానే కనపడ్తారు. తేగా రామగోపాలరెడ్డి అట్లా గాకుండా నాలుగు కాలాలపాటు రంగంలో నిలదొక్కుకొని నాలుగు చిత్రాలైనా తీయగలడని ఆశిద్దాం.

కొత్తతరహా చిత్రం నాటకాలరాయుడు

ఈనాడు 'నాగభూషణం' లేని సినిమాలేదంటే అతిశయోక్తికాదు. ఆయన స్వంతంగా తీస్తున్న చిత్రం నాటకాలరాయుడు. తనే హీరో. ఏం కాకూడదా! నాటకాలరాయుడు, వంటగదిలో వంటవాడుగా నాగభూషణం, పాత్రలనే ఆయుధాలుగా చేసుకుని పాడుతుంటాడు... ఇంటివారమ్మాయి కాంచన దృష్టిని ఆకర్షిస్తాడు... ఇద్దరూ శైలామణ్ణా లైనారు.

కొత్తరకం చిత్రాన్ని అభిలంగా ఆదరిస్తున్న తెలుగుప్రేక్షకులకు నాగభూషణం 'నాటకాలరాయుడు' ఒకవిందు... కడుపుబ్బ నవ్వించి, కన్నీరు తెప్పించే హాస్యవల్లరి.

రమాప్రభ తాళిబొట్టు

తాళిబొట్టుకోసం తంటాలు యిన్నీఅన్నీ కాదు... అది ప్రేమలాకెట్... కామానికి టికెట్. రమాప్రభ... రాజబాబును ప్రేమించింది పెద్దవాళ్ళు ఆ ప్రేమను అంగీకరించకపోతే, ఆమె సన్యాసంపుచ్చుకుంటానని బెదిరిస్తుంది. అది వాటం అనుకున్న రాజబాబు, యోగివేషంలోవచ్చి, ఆమె ప్రేమించినవానికే యిచ్చి పెళ్లిచేయమని ఆమె తలిదండ్రులకు హితం చెపుతాడు...ఇదీ సన్నివేశం.

'తాళిబొట్టు' చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, నాగయ్య, కృష్ణంరాజు, సూర్యకాంతం, విజయలలిత, జ్యోతిలక్ష్మి నటవర్గం.

తండ్రిగా, కొడుకుగా...

'మమత' అనే హిందీ చిత్రంలో సుచిత్రసేన్ తల్లిగా, కూతురుగా నటించిన తర్వాత, కన్నడ 'చక్రతీర్థ' లో ఇటువంటి అంతపనే చేసింది. రవీంద్ర ఆర్ట్‌పిక్చర్స్ వారి కొత్త చిత్రం 'ధర్మదాత' లో ఎ. నాగేశ్వరరావు, తండ్రిగా కుమారుడుగా నటిస్తున్నాడు. తమ్మారెడ్డి కృష్ణమూర్తి నిర్మాత. ఇటీవల మూడుపాటలు రికార్డుచేశారు.

భారతి, కాంచన, నాగభూషణం, పద్మనాభం, రేలంగి, రమణారెడ్డి నటవర్గం.

అపీ – యిపీ

మరో నెల్లూరీయుడు దిల్లకూరు సుధాకరరెడ్డి సినీరంగ ప్రవేశం చేశాడు. గతంలో 'అగ్గిమీద గుగ్గిలం' తీసిన నవభారత్ కంబైన్స్ వారితోచేరి 'ఉక్కుపిడుగు' అనేచిత్రం పూర్తిచేసినట్లున్నారు. విడుదలకు సిద్ధంగావున్నదట.

★ ★ ★

వి. ఎస్. నారాయణగారి దర్శకత్వంలో శ్రీ మహాలక్ష్మి వారి 'శ్రీదేవి' అనే చిత్రం తయారవుతున్నదట. ఇటీవల భరణిలో పాటపాట రికార్డయినట్లున్నది.

——

నెల్లూరులో ఇల్లు అమ్మబడును

నెల్లూరు రంగనాయకులపేట గోపురం వీధిలోని డోర్ నెం 8/293 రు గల యిల్లు అమ్మబడును. 85 అంకణముల జాగాలో 20 అంకణముల మిద్దెకట్టుబడి అన్ని వసతులు కలవు. ఆరోగ్యకరమైన యిల్లు.

వివరములకు:

రావినూతల అలివేలమ్మ,
బ్రాహ్మణవీధి — కోవూరు.
నెల్లూరు జిల్లా.

ఇన్‌కంటాక్సు డిపార్టుమెంటు వేలం నోటీసు

* * *

నెల్లూరుజిల్లా, గూడూరు తాలూకా, గూడూరువాస్తవ్యులు శ్రీ గోగినేట్టి రోశయ్య గారినుండి వసూలు కావలసిన యిన్‌కంటాక్సు రూ. 1218/- లు బాకీ వసూలు నిమిత్తం సదరు రోశయ్యగారి యీ క్రింద చూపబడిన స్థిరాస్తిని యిన్‌కంటాక్సు యిన్‌స్పెక్టరు శ్రీ టి. సత్యనారాయణ మూర్తిగారిచే 7-8-69 తేది మధ్యాహ్నం 1 గంటకు గూడూరు తాలూకాఫీసువద్ద బహిరంగముగా యాలము వేయబడును.

స్థిరాస్తి వివరములు:—

నెల్లూరుజిల్లా - గూడూరు తాలూకా, గూడూరు మునిసిపాలిటీ 12-వ వార్డు యింటి నెం. 66 రు గల పెంకుటియిల్లు, అసెస్మెంటు నెం. 4896 రు అర్ధసంవత్సరం పన్ను రూ. 28-02 పైసలు హద్దులు:- [తూ] కంచెర్ల లక్ష్మీనరసయ్యయిల్లు [ప] రోడ్డు [ఉ] అమ్మతి లక్ష్మీదేవమ్మ యిల్లు [ద] గిద్దలూరు సుబ్బరామయ్య, మాటుమడుగు సుబ్రమణ్యం యిల్లు. వేలం నందు పాల్గొనదలచినవారు పూర్తి వివరములకు యిన్‌కంటాక్సు యిన్‌స్పెక్టరు టాక్సురికవరిస్క్వాడ్, నెల్లూరువారినుండి పొందవచ్చును.

(సం.) పి. యస్. మూర్తి,
టాక్సురికవరి ఆఫీసరు–విజయవాడ.

హుజూర్నగరు డి॥ము॥ కోర్టులో

O S. No. 8 of 1969.

చిట్టేటి గురవయ్య —వాది.
కాకాని కోటేశ్వరరావు —ప్రతివాది
కాకాని కోటేశ్వరరావు s/o గోవయ్య
పెనుగంచిప్రోలు – నందిగామ
తాలూకా – కృష్ణాజిల్లా.

పై నెంబరు దావాలో వాది తనకు రావలసిన ప్రోనోటుబాకీ రు. 1121-84 పైసలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా చేసియున్నాడు. సదరు దావా ప్రతివాది హాజరు నిమిత్తమయి 21-8-1969 తేదికి వాయిదా అయివున్నది. కావున మీరు స్వయంగానైనా లేక ప్లీడరు ద్వారాగాని హాజరు కావలసినది. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానము చేయబడును.

—కాకర్ల శ్రీనివాసరావు–అడ్వకేటు.

నెల్లూరు జిల్లా అఫిషియల్ రిసీవరు కోర్టులో

కావలి సబ్‌కోర్టు: ఐ. పి. నెం 3/61 రద్దీ
లేటు పార్లపల్లి శంకరరెడ్డి – తండ్రి–
చినరామచంద్రారెడ్డి – కొవూరుపల్లి –
కావలి తాలూకా —యిన్‌సాల్వెంటు.

పై నెంబరులో యిన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు ఆయా క్రెడిటర్లు తమ బాకీ రుజువుపత్రములను ఈ ఆఫీసులో 21-8-1969 తేది పగలు 2 గంటలలోగా దాఖలు చేసుకోవలెను. అట్లు దాఖలు చేసుకొనని బాకీదార్లకు దామాషా పంచియివ్వబడదు.

—సి. సత్యనారాయణమూర్తి,
అఫిషియల్ రిసీవరు–నెల్లూరు.

* * * ప్రశ్నోత్తరావళి * * *

ఎస్. కె. అజీజ్‌బాష బాపట్ల

ప్ర: ఈమధ్య విశ్వనాధ్‌గారు జానపద చిత్రాలు పరమచెత్తగా తీస్తున్నారు కారణం?

జ: జానపదాలలో వైవిధ్యంరావడంకష్టం విఠలాచార్య దర్శకత్వం, ఎన్.టి.ఆర్. వుంటే చాలునని కొందరు నిర్మాతలు వెంపర్లాడుతున్నారు మరి, దానికేమంటారు?

ప్ర: పిక్చరైజ్ అంటే ఏమిటి?

జ: అంటే చిత్రీకరణ! మనసులో ఏర్పడిన భావాన్ని సెల్యులాయిడ్ పైకి రూపొందించడం.

ప్ర: నందమూరివారి కనకాభిషేకం ఏమైంది?

జ: అక్కినేనివారి చలనచిత్ర జీవిత వజ్రోత్సవం గురించి అడగరేం!

ఎస్. కోటయ్య ఆత్మకూరు

ప్ర: జయలలిత, విజయలలిత స్వంత అక్కచెల్లెళ్లా!

జ: జయ, విజయులు అంటారా! కాదు సినిమా రంగంలో జయంకోసం, విజయంకోసం ఆ పేర్లు.

జి. శ్రీధరరావు నెల్లూరు

ప్ర: ఈ ప్రశ్నలకు మీరే స్వయంగా సమాధానాలు రాస్తారా, లేక సినిమాతారలు

ప్రశ్నలు పంపవలసిన
చిరునామా
★
Zamin Ryot - Cinema
Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.

యిస్తారా?

జ: ఈప్రశ్నే మీరే స్వయంగా రాశారా!

ఎస్. వి. సుబ్బారావు నెల్లూరు

ప్ర: వరకట్నం ఎన్ని కేంద్రాలలో శతదినోత్సవం చేసుకున్నది?

జ: అది తెలిసినందువల్ల మీ కుజరిగే దేమిటి? అలాటి వివరాలు ఆ కంపెనీ వారినో, వారి డిస్ట్రిబ్యూటర్లనో అడగడం మేలు.

వి. శేషురెడ్డి తోటపల్లిగూడూరు

ప్ర: ఒకప్పుడు నాగేశ్వరరావు, ఎస్. వరలక్ష్మి ప్రేమించుకున్నారట.

జ: అబ్బో! ఎప్పటిమాట. బాలరాజు. అలాటి వాటిని వారిద్దరూ మరచిపోయి వుంటారు. మధ్య మీ కెందుకీ కలలు..

సి. హరేరామ కలిచేడు

ప్ర: రామారావుగారి తదుపరిచిత్రం ఏది?

జ: "తల్లా! పెళ్లామా!"

అమీర్‌జాన్ దర్శి

ప్ర: తెలుగులో తక్కువరోజులు ఆడిన చిత్రం ఏది?

జ: తయారై, అసలు విడుదలకాని చిత్రాలున్నాయి. మధ్యలోనే ఆగిపోతున్నవి అనేకం వున్నాయి.. విడుదలై ఎన్నో కొన్నిరోజులు ఆడినవి అదృష్టం.

——

కొవ్వూరు ది॥ ము॥ కోర్టులో
E. P. 9 of 67. K. O. S. 127 of 55
అల్లూరు గ్రామదేవస్థానం represented by its Executive Officer
... — డిక్రీహోల్డరు.
(2) టి. వి. రమణారెడ్డి వగైరాలు
.... — జెడ్జిమెంటు డెట్టర్సు.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ప్రతివాదుల కాలాకు స్థిరాస్తి 4-8-69 తేది పగలు 11 గంటలనుండి బహిరంగ వేలం వేయబడును.

షెడ్యూలు:- నెల్లూరు రిజిష్ట్రేషన్ డిస్ట్రిక్టు జిల్లా, కొవ్వూరు తాలూకా, అల్లూరు గ్రామములో నెం. 39 రు పట్టా కొరుమాగాణి సర్వే నెం. 262 రు, యు 3—54 సెంట్లు. సర్వే నెం. 263 రు, యు 2—93 సెంట్లు.
—జిల్లు:- యు 6—47 సెంట్లు.
శిస్తు 2.614 హె. న. పాట రు. 25,000/-
—S. L. V. రమణారెడ్డి, వాది వకీలు.



కంతల నెప్పలు తగ్గుతుకొంది ఇదిగో
అమృతాంజనము

అమృతాంజన్ తో రుద్దితే ... 70 ఏళ్ళు పేరు గడించిన అమృతాంజన్ ...

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు



అమృతాంజన్ లిమిటెడ్

★★ ఇదీ లోకవృత్తం ★★

(3 వ పేజీ కొరవ)

రాజ్యాధినేతలందరిలో దీర్ఘకాలం అట్టి భావనలువుంటే, ఈ భూమి నందనవనం కాకపోదు!

• • •

ఆకాశాన్నుండి భూమికి వస్తాం. అధ్యక్షుడు నిక్సన్ భూమండలయాత్రను పరికించాం. అపోలోయాత్రికులు క్రిందికిదిగడం చూచి, అభినందించి, ఆయన ప్రపంచయాత్రపై బయలుదేరినాడు. ఫిలిప్పైన్సు, ఇండోనీషియా, థాయ్‌లాండ్, ఇండియా, పాకిస్తాన్, రుమేనియాదేశాలలో పర్యటిస్తాడు. వారం- పదిరోజుల్లో ఈ పర్యటన పూర్తి అవుతుంది. ఈ పంక్తులందేటప్పటికి కొన్ని దేశాల పర్యటన ఆ సమయాలలో జరిగిన కొన్ని వింతలు, వినోదాలు పాఠకులకు పరిచయమై వుంటవి.

ఈ పర్యటనలో అమెరికా అధ్యక్షుడు ఆయాదేశాల రక్షణకై స్వయంశక్తిపై ముఖ్యంగా ఆధారపడి ఆ తర్వాత సాయం అడిగితే అమెరికా చేయకపోదని తెలియ చేస్తాడు (ఈ పాటికి కొన్నిదేశాలలో తెలియచేశాడు)

ఇంతకూ రష్యాతో అమెరికా సంబంధం ప్రపంచ సమస్యలపై ఎట్లా వుంటుంది? దానికట్టి ఈ పర్యటన ప్రభావం కూడా నిర్ణయమవుతుంది. ఇది రష్యాకు విరుద్ధమైన పర్యటనఅని కొందరు భావించవచ్చును. కాని కొందరు విషయజ్ఞుల భావన ఇట్లున్నది. వియత్‌నాంలో పోరాటం ఆగిపోగానే కొంతకాలం ఆసియాలో అనంటిగ్ధస్థితి వస్తుంది. చైనా తనదూకుడు సాగిస్తూనే వుంటుంది. ఆ సమయంలో ఆ ప్రాంతంలోని సీమలతో 'రక్షణకై' ఎట్టిఏర్పాటు యుక్తం అనేయోచన అమెరికాకు కలిగింది. ఈ పర్యటనలో అది చర్చిస్తారు. ఐతే ఇందులో రష్యాకూ శ్రద్ధ వున్నది. ఇటువంటి ఏర్పాటు ఒకటి కావలెనని సోవియట్ నాయకులు కోరుతున్నారు. కాని, ఇంతవరకు కమ్యూనిజమును ఎదిరించే పద్ధతిలో అమెరికా ప్రోత్సాహం నడిచింది; రష్యా కోరేది ఏమంటే ఇండియామొదలు జపాన్‌వరకు గల దేశాలుకలిసి ఒక రక్షణయత్నం చేసుకుంటూవుంటే దానికి తాను సాయపడవలెనని రష్యా సంకల్పం. అమెరికా పూర్వపు కేవలం కమ్యూనిస్టు- విరుద్ధ సంఘటనస్థానే ఆసియాలోని సీమలపై ఆ సంఘటన పదలితే, రష్యా సంకల్పానికి అమెరికా లక్ష్యానికీ కలుస్తుంది.

బ్రిటిష్ ప్రధానమంత్రి స్పష్టంగా చైనా వ్యాప్తిని అరికట్టడానికి ఆసియాలో రష్యా రక్షణ సన్నాహాన్ని తలపెట్టిందని ప్రకటించాడు.

ఈ పరిస్థితిలో ఈ పర్యటన మూలాన రష్యాకూ అమెరికాకూ ఘర్షణ రావలసిన పనిలేదు- కేవలం అపోహలు ప్రబలితేతప్ప!

• • •

అసలు అమెరికా అధ్యక్షుడు ఈ పర్యటన ప్రారంభించేముందు ఏమన్నాడో వినదాం: "సోవియట్ యూనియన్ అంగీకరిస్తే పశ్చిమాసియా, వియత్‌నాం, ఆయుధాలపై అదుపువంటి అంశాలపై సమాధానపడవలెనని అమెరికా ఆశిస్తున్నది.

ఇంకా వినండి. "నా రుమేనియా పర్యటన రష్యాకు విరుద్ధంగాదు. చైనాతో సంబంధానికి ఏర్పడినదికాదు. ఈ విధంగా మున్ముందు అనేక తూర్పుయూరప్ సీమలతో సద్భావసంబంధం కల్పించుకోవలెననీ, ఉభయపక్షాలకు ఇష్టమైన పద్ధతిన బాంధవ్యం పెంచుకోవలెననీ అభిప్రాయం."

ఇంకా వినండి: "వియత్‌నాం ఎన్నికలలో పరిశీలనార్తై, పరిరక్షణార్తై ఇతర సీమలవారు తోడ్పడాలే మో తెలుసుకుంటాము."

ఇవన్నీ నిక్సన్ చెప్పినట్లు 'కొటేషన్లలో' వుంటే, అక్షరాలా ఈ వాక్యాలే ఆయన అన్నాడని భావించవచ్చు. ఇందు విరుద్ధ అవే వాక్యాలనుకోండి. సాంప్రదాయ ప్రకారం ప్రతికలవారితో అటువంటి గోష్ఠిని అంతపెద్దవారు జరిపినపుడు ప్రత్యక్షంగా వారు పల్కినట్లు వ్రాయకూడదు కాని, ఇంకో విధంగా మా పాఠకులకు అర్థంకాదు గనక 'కొటేషన్లు' వినియోగించాం.

• • •

ఆవైపున రష్యా నాయకులు శాంతి ప్రయత్నాలే చేస్తున్నారు. పశ్చిమజర్మనీకి పోలాండ్ సీమకూ బాంధవ్యం నెరపుతున్నారు. పోలాండ్ హద్దులను పశ్చిమజర్మనీ అంగీకరిస్తే (అనగా కొంత జర్మన్ భూభాగం పోలాండ్‌లో కలిసిపోవడానికి సమ్మతిస్తే), రాజీ కుదురుతుంది. అది కాగానే యూరప్ రక్షణ సమావేశాన్ని పిలిపించవలెనని రష్యా ఆవశ్యయ పడుతున్నదని విషయజ్ఞులు భావిస్తున్నారు. ఈ ప్రయత్నంలో పశ్చిమజర్మనీ కలిసి రావలసివున్నది. ఇందులో జెకోస్లోవేకియా కొత్తనాయకుడు హుసాక్ సైతం తోడ్పడుతున్నాడు బికిడి.

ఇందువలన, స్పష్టంగా, తూర్పుజర్మనీ కా మే ర్డ కు మనసు నొచ్చింది. ఇంతకాలంపశ్చిమజర్మనీనితిట్టి, తూలనాడి, మధ్యన గోడకట్టుకుని బతికి, నేటికి రష్యాయే పశ్చిమజర్మనీకి సుముఖంగావడం చూస్తే వారికి బాధకలగడం ఆశ్చర్యకరం గాదు. కాని రాజకీయాలలో అన్ని మార్పులకు మనం సిద్ధంగా వుండవలెను.

పశ్చిమజర్మనీ 'బూచి' ని చూపిగదా జెకోస్లోవేకియాను రష్యాతోసహా వార్సాపాక్ట్ రాజ్యాలు కొన్ని ఆక్రమించినవి! నేడా వార్సాపాక్ట్- నాటో (పాశ్చాత్యుల రక్షణ శ్రేణి) రెండూ మాయమయ్యేరోజు వచ్చింది. వార్సాపాక్ట్‌కట్టు అంత ఆదరం లేని రుమేనియాపై నిన్నమొన్నటివరకు కారాలు మిరియాలు నూరువారు. నేడో?

ఇవన్నీ ఆక్షేపణకై వ్రాయడంలేదు- విషయవివరణకైమాత్రమే వ్రాస్తున్నాము.

సఖ్యజీవనం ఉద్దేశ్యంగా వుండే ప్రపంచంలో వార్సా- నాటోపక్షులు అనందర్భాలు, కృత్రిమాలు, వంకరటింకరలు- ఇవి పోవడమే మంచిది.

అటు సర్వయూరప్ (పాశ్చాత్య-తూర్పు) సీమల రక్షణసౌకర్యం, ఇటు సర్వఆసియా రక్షణవర్యం వచ్చినవంటే, ప్రపంచ రాజకీయాలలో నూత్న అధ్యాయం ఆరంభమైనదనుకోండి రాజకీయ వేత్తలారా! కొత్తచదువులు చదవడానికి సిద్ధంకండి. పాతవాసనల, పాత పుస్తకాలు కట్టిపెట్టండి. దస్త్రాలు, దస్త్రావేజులు ఇక పనికిరావు. స్వతంత్రంగా యోచించండి. దొరికినదారిన వెళ్ళండి. అదేక్షేమం.

— —

వారం....వారం

(3 వ పేజీ కొరవ)

ఐతే సిండికేట్ వారికి కాంగ్రెసును వీడే ధైర్యంలేదు. తమ అభిప్రాయాలకై పోరాడే శక్తి వారిలో సశించింది. కాంగ్రెస్‌లోనే వుండి, అందులో ప్రధానమంత్రిని లొంగదీసుకుని, కాలక్షేపం చేయడం వారి అభిమతం. ప్రధానమంత్రిని ఎదిరించి కాంగ్రెసునుంచి ఆమెను- ఆమె అనుచరవర్గాన్ని తరిమివేసే అభిలాష లోలోన వున్నా, దానికై వారు మొగ్గలేరు. అందుకం, కాంగ్రెస్‌లోనే తాము వుంటూ అనసమ, స్వతంత్ర్యవాదితో పొత్తులు పెట్టుకుంటాం.

ప్రధానమంత్రి ఏంచేస్తుంది? కాంగ్రెస్ లోపల సిండికేట్‌తో పోరు సల్పుతుంది. వెలుపల పురోగామి శక్తులతో పొత్తు కుదుర్చుకుని కలిసిపయత్నానికై కథకం వేస్తుంది.

పొత్తులని ఎందుకన్నామంటే, ఇప్పటి పరిస్థితులలో పార్టీలు, బృందాలు, ముఠాలు పూర్తిగా కలియడం అసంభవం. BKD, జనసంఘం, స్వతంత్ర్యాల కలయిక చర్చలు విన్నారుగదా! అసలు బెంగాల్, కేరళలలో ఉదంతాలు వింటున్నారు గదా!

జనసంఘం, కమ్యూనిస్టుపార్టీలవంటి పక్షాలు ఒకరిని మింగుకవి - మహాసందంగా, కాని ఒకరిలో ఇది లీనం కాలేవు. ఆ విధంగా లీనమైతే అది ఛిన్నమైపోతుంది. అది వాటి స్వభావం. ఈ రెండు శక్తులు అటుగాని ఇటుగాని కలియకపోతే అట్టి కలయికకు అర్థం వుండదు.

ఇంకొక పేచీవున్నది. హైందవేతరుల పట్ల జనసంఘం ప్రదర్శించే వైఖరిని ఇతర పక్షాలేవీ మెచ్చలేవు. వర్గవైషమ్యం విషయంలో కమ్యూనిస్టులు ప్రదర్శించే వైఖరిని ఇతర పక్షాలేవీ మెచ్చలేవు అందువలన కలయికలనేవి కలలో వార్తలు.

పొత్తులే శరణ్యం. తక్షణంగా అది శ్రేయస్కరం, ప్రయోజనకరం.

దేశంలో విశ్వాసంగల కన్సర్వేటివులు, నిశ్చయ బుద్ధిగల్గిన సోషలిస్టులు స్పష్టంగా తమ శక్తులను సమీకరించి ప్రజలకు ప్రబోధంచేస్తే మన రాజకీయాలకు రూపం వస్తుంది. ఇప్పటి నాటకాలు ఇంతటితో సమసిపోగలవు.

చైతన్యంగల రాజకీయశక్తులు దేశంలో అట్టి పరిణామాన్ని కలిగించడానికి పూనుకోవలెను.

కన్సర్వేటివ్ శక్తులకు రాజాజీ, మసానీ, దాండేకర్ మహారాణి గాయత్రీదేవి, (ఆదార్యకరంగా నరేసరి) బెజవాడ రామచంద్రారెడ్డి వంటి దిగ్గజాలున్నవి. వీరికి సాయపడితే, సిండికేట్ వీరిని బలపరుస్తూ, తన్నుతాను బలపరచుకుంటుంది.

అట్లే సోషలిస్టు ఉద్యమానికి పుష్టినిచ్చే శక్తులు ముఖ్యంగా ప్రజాసోషలిస్ట్- సంయుక్త సోషలిస్టుపార్టీలలో వున్నవి. ఇందిరాగాంధి-యంగ్‌టర్క్, ఆ శక్తులను దగ్గరతీసి బలపరచవలెను. అప్పుడే తమకూ బలం వస్తుంది. ఇది జరిగిన తర్వాత కమ్యూనిస్టులు వీరివెంట రానే వస్తారు, రాకుంటే డెబ్బతిని పోతారు. వారప్పుడాక సమస్యగా వుండనే వుండరు. సిండికేట్ అనే తిండిపై వారి బ్రతుకు ఆధారపడివున్నది. దానిని గట్టిగా యితరులు తీసుకుంటే, ఆ తీసేవారికో వారు ప్రయాణించవలసివస్తుంది.

ఇప్పటి అరాజకస్థితిలో సిండికేట్-కమ్యూనిస్టుశక్తులు ఒకరొకరు సంహరించుకోడానికి తలపడినట్లూ మనం ఏదో ఒక పక్షాన చేరవలసినట్లూ ప్రచారం జరుగుతున్నది. ఇది కృత్రిమమైన పరిస్థితి. ఇది అంతంకావలెను.

• • •

ప్రెసిడెంట్ (రాష్ట్రపతి) ఎన్నికలో కూడా దేశం అరాజకస్థితిలో పడింది. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రోత్సాహమిచ్చి ప్రతిపక్షాలలో కొన్నిటితోకలిసి మరొక అభ్యర్థిని జనసంఘం బలపరచింది! రెండవ వోట్లు కాంగ్రెస్ అభ్యర్థికి య్యవలెనని స్వతంత్రనాయకులన్నారు! మిగిలిన ప్రతిపక్షాలన్నీ గిరిగారిని బలపరచినవి. అసలు ప్రతిపక్షాలకు అభ్యర్థి సులభంగా దొరకలేదు. దొరికినవారిని ఎవరికి తోచినట్లు వారు వరించారు.

లిబరల్ ధాయలతో భారతీయ సాంస్కృతిక ఔన్నత్యాన్ని కాంక్షించే జనసంఘం విశ్వసించదగిన వరుడు ఇందులో ఏడీ? అట్లే, వర్గవైషమ్యబుద్ధి లేకున్నా సోషలిస్టనదగిన వరుడు ఒక్కడేవున్నాడు. కాని అతడి ఆకర్షణశక్తి అంతబలమైనదిగా కాలేదు. చివరకెట్లయినా అతడికి ప్రతికూలమైన అనుకూల్యంలోనే కొంత ఇంపూ-సొంపూ కలిపించిన్ని నమూన మనస్కులైనవారి పొత్తు కొంతవరకు కుదిరింది.

కాంగ్రెస్ అభ్యర్థిని ప్రధానమంత్రి బలపరచిన విధానం ఐక్ష్యారంగా లేదా? ఐనా ఆ బలపరచడమే విశేషం, మహాభాగ్యం.

ప్రధానమంత్రి పోరడ దేశానికి అదికంగా ఆమోదయోగ్యమయితే గిరిగారి ఎన్నిక సాధ్యమవుతుంది.

నేరాకపోరడ బలమైతే, కాంగ్రెస్ అభ్యర్థి నెగ్గడమే మంచిది. మూడవ అభ్యర్థి ఉపసంహరించుకుంటున్నాడని విన్నా, మేము ఆశ్చర్యపడము. కొంతకాలంకతటి పొత్తులే ఇంతటి గందరగోళపు రంగంలోకి దించవలసింది కాదు!

మిగిలిన ఆరవైటక్క దిల్లర అభ్యర్థులంతా ఉపసంహరించుకోవడమో లేక ఓడిపోవడమో జరుగుతుంది.

కడకు సోషలిస్టు అభ్యర్థులై, బ్యాంకుల జాతీయమై ప్రధాని పోరడ మరింత దినుసుగా నడిచిపోయేట్లుంటే, సోషలిజం వైపుకు మొగ్గేశక్తుల ఆనందించగలవు. లేకుంటే ఎక్కడికక్కడే రాజీ!

— —

పైరులోకం

(4 వ పేజీకొరవ)

నారుపై చల్లుతూ వుండుటవలన ఈ క్రింది లాభము పొందవచ్చును.

1. నారుమొక్కలు బాగా ఎత్తుగా పెరుగుటవలన వూడ్పే సమయంలో ఎంతో అనుకూలముగా వుంటుంది.

2. చేనులో 4 సెం. మీ. నీరు కు ఎక్కువగా వున్నప్పటికీ ఈ నారును ఊడ్చవచ్చును.

3. ఈ నారు మొక్కలు బాలా బలముగా పెరగుటచే వీటిని ఊడ్చుటకు, చేనునుండి వేరుచేయుటకు అంత కష్టపడ నవసరములేదు.

4. ఈ నారుమొక్కలు ఇసుకలోకాని, బూడిదలోకాని పెరగుటచే వీటిని బయటికిలాగుట, ఇసుకను, బూడిదను కడిగి వేయుట సులభము.

5. ఈ నారు మొక్కలు ఊత్తనములను చల్లిన 12 రోజులలో పెరుగుతాయి. నారుమళ్ళలో నీరు సరిగా లభించినచోట్ల ఈ నారుమొక్కలను 3 వారములకుపైగా వుంచవచ్చును. [ఐ. సి. ఏ. ఆర్].

— —

పంచాంగం

వృష్టి

ఆగష్టు 2 తేది మొదలు 13 తేది వరకు వర్షించు యోగము.

ఆశ్లేష

ఆగష్టు 2 తేది తెల్లవారుజాము 5-18 గంటల మొదలు 16 తేది రాత్రి 3-53 గంటల వరకు ఆశ్లేషకార్తె. పూర్ణజలం.

ఆగష్టు తిథులు

2	శని	పంచమి	రా 11-19	గం. ని.
3	ఆది	షష్ఠి	రా 10-10	,,
4	సోమ	సప్తమి	రా 10-01	,,
5	మంగళ	అష్టమి	రా 10-57	,,
6	బుధ	నవమి	రా 11-44	,,
7	గురు	దశమి	రా 12-57	,,
8	శుక్ర	ఏకాదశి	రా 2-27	,,

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

పల్లెలవార్తావళి

(5 వ పేజీ తరువాయి)

కుడు. ఆయన గంధవరం దార్లో శివ కున్న తర్వాతనే, దేవాలయానికి రావలసిన మక్తాలుగిస్తాలు, దాదాపు 60 వేల రూపాయలవరకు, వసూలుచేయడం జరిగిందట. ఐదునెల్లో ఇంత పెద్దమొత్తం వసూలు కావడంకూడా అభినందనీయమైన విషయమే. ఉదయగిరీశ్వరుడు కూస్వామే కాని, ధనస్వామిగా వున్నట్టులేదు. ఒక్కోసారి బ్యాంకులో కనీస డిపాజిట్ స్థాయికి వచ్చేస్తోవుంది. కొలుదార్లతో ప్యాంటుతో వున్న మనుషులే యాగలేరు; జీవంలేం జేముక్తి ఎట్లా యాగగలరు? అందువల్లే దేవాలయాల ఆస్తిపాస్తులన్నీ భూస్వామంలో కాకుండా, ధనంగా పెట్టి వన్ని దిశగా చేయ దానికి దీర్ఘకాల డిపాజిట్లలో వుంచి తే బాగుం టుంది. దీనివల్ల ఒక్కపైసాపోదు; మూల ధనానికి సెగిలేదు; బాధలేదు. ప్రభుత్వం ఈ వ్యతిపాదనను ఎందుకు పరిశీలించ కూడదు?

సిద్ధీపురం గడ్డిచౌర్యం!

కలిగిరి రిజర్వాయరులో పెక్కుమంది రాజకీయ బాధితులకు భూదానం చేసింది ప్రభుత్వం. కొందరు అమ్ముకున్నారు; మరికొందరు చేసుకోలేక మక్తాలకిచ్చు కున్నారు; కొందరు తంటాలు పడి స్వంతంగా చేసుకుంటున్నారు. స్వంతంగా చేసుకునేవారిలో శ్రీమతి ఎస్. అన్నపూర్ణాదేవిగారొకరు. అన్నపూర్ణాదేవి స్వాంతంత్రోద్యమంలో జైలుశిక్ష అనుభవించిన దేశభక్తురాలు; దివంగతులైన విఖ్యాత జర్నలిస్టు ఎస్. వి. ఆచార్యగారి సతీమణి. ఏకాకిగా నెల్లూరులో నివసిస్తూ, ఆ భూమి ఆధారంగా జీవనం సాగిస్తున్నది అన్నపూర్ణమ్మ.

ఆమె ఐదెకరాల పొలంలో పెరిగిన గడ్డిని అక్కడేవామివేసి, చుట్టూ కంప వాటించిందట. ఆమె అక్కడలేదు కాబట్టి, అదను చూసి కాబట్టి అతర్తురాలని, ఆ గడ్డినంతా పట్టపగలే దొరల్లాగా దొంగిలించుకుపోయారు. ఆ సంగతి ఆమెకు అక్కడివాళ్ళువచ్చి చెప్పారు. ఫలానావాళ్ల ఫలానావాళ్లు తీసుకపోయారని పేర్లుకూడా చెప్పారు. ఆమె బుచ్చి పోలీస్‌స్టేషన్‌లో రిపోర్టు ఇచ్చింది. రిపోర్టు ఇచ్చి కూడా ఒకటిన్నర నెలైంది. ఆ రిపోర్టుకు ఏమిగతి పట్టిందో ఇప్పటివరకు తెలియదు.

బుచ్చి ఎస్. ఐ. చాల గట్టివాడని, ఎవరికీ వెరచేవాడు కాదని, పలుకుబడులకు సిఫారసులకు లొంగేవాడుకాదని, కర్తవ్యనిర్వహణలో ఇంకా లొంకా వేయకుండా పనిచేసేవాడని పేరు. పేరేమిటి, సంగా అంతే. కాని అంతమంది అధికారి ఈ విషయంలో ఏమిచేసినట్టు? నిరాధారురాలైన ఒక స్త్రీ ఆస్తిపాస్తికి రక్షణ ఇవ్వలేని పోలీస్ అధికారి ధర్మనిర్వహణను ఏమనుకోగలం?

పాతబిట్రగుంట హత్య

జూలై 18 తేది తెల్లవారేసరికి పాత బిట్రగుంట సమీపపు పొలంలో, రైలు కట్టకు పడమరగా కత్తిపోట్లతో నిండిన ఒక పురుషుని మొండెము; అక్కడే రైలుకమ్ములమధ్య తల పడివుండినాయి. రైల్వే గ్యాంగుకూలి కాబోలు మునసబుకు రిపోర్టుచేశాడు; మునసబుపోలీస్‌కు తెలియ చేశాడు. బిట్రగుంట ఎస్. ఐ. శ్రీ వి. కృష్ణసింగ్ కేసు రిజిస్టరు చేసుకొని, విచారణ ప్రారంభించారు. చుట్టుప్రక్కల ఎవ్వరూ ఆ శవాన్ని గుర్తుపట్టలేదు. సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. రంగరాజు, ఎస్. ఐ. శ్రీ కృష్ణసింగు ఒక్కటిపు చేసుకొని ఆ వుత్తరతాలూకాలన్నీ గాలించారు; ఒంగోలుతాలూకా అంతాకూడా తిరిగారు; కాని ఆచూకీ తెలియలేదు. ఆ అరుకు ఎట్లనో పసికట్టారు. ఆ హత్యకు గురైన వ్యక్తిని అళ్ళూరుతాలూకా రేపూరు;

అల్లంపేరు నాగులూరి పుల్లయ్య అని; పాములవాడని తెలుసుకున్నారు; ఈ సందర్భంలో కావలితాలూకా గుడ్లదొన కాపురస్తులు, అతని బంధువులు స్నేహితులైన గుండా నాథం పెద్దవెంకటస్వామి, అతని తమ్ముడు చిన్నబ్బి, ఎర్రివాడు వాడు అనే ముగ్గురిని జూలై 23 తేది అరెస్టుచేశారు.

అసలు సంగతి ఏమంటే, హతుడు పుల్లయ్య, ఈ ముగ్గురికీ నిక్కడక్కడ పందులు గిందులను దొంగిలించి ఇచ్చే అలవాటట. ఈ లావాదేవీల్లో వీరిమధ్య ఏవో తేడాలొచ్చాయట. పుల్లయ్యను ఎట్లనో హతంచేయాలని తక్కిన ముగ్గురూ అనుకున్నారట. బోగోలువద్ద పందులున్నాయని పుల్లయ్యను నమ్మించి తీసుకపోయి, పాత బిట్రగుంటవద్ద చంపేసి శిరచ్ఛేదం చేసి అంతులేకుండా పోయారట. వీరివద్ద పుల్లయ్యకు సంబంధించిన వెండికంచె, వెండి మొలతాడు వగైరాలు దొరికాయట. ఈ ముగ్గురూ రిమాండులో వున్నారు.

హత్యకు గురైన పుల్లయ్యకు ఇద్దరు భార్యలు, పదిమంది పిల్లలట. మొత్తానికి పోలీస్, అంతుతెలియని ఈ కేసును ఛేదించటం ప్రశంసనీయమైన విషయం. పోలీస్ శ్రద్ధగా, నిజాయితీగా పనిచేస్తే, ఆచూకి తెలియకుండాపోయే కేసంటూ వుండదు.

కోవూరు రుక్మిణీ కళ్యాణం— కేసు త్రోసివేత

కోవూరులో ఒక వైశ్యయువకుడు—ఒక బ్రాహ్మణ యువతి ప్రేమించుకొని, 17-1-69 తేది తిరుపతిలో పెండ్లి చేసుకున్నారు. అమ్మాయి నాయన ప్రభుత్వోద్యోగి కాబట్టి, అబ్బాయిని అరెస్టుచేయించి, కేసు పెట్టించాడు. ఆ కేసును నెల్లూరు అసిస్టెంటు సెషన్సుజడ్జి శ్రీ ఎన్. ఎం. అబ్బాస్ రజాకైదీగారు విచారించి, నేరాన్ని త్రోసివేస్తూ జూలై 14 తేది తీర్పుచెప్పారు.

జనవరిలో ఈ రుక్మిణీ కళ్యాణం వార్తను ప్రకటిస్తూ ఈ శీర్షిక క్రిందనే మేము ఈ విధంగా వ్రాశాము—

"... ఇలాంటి విషయాల్లో తల్లిదండ్రులు వివేకంగా వర్తించడం మంచిది. అమధ్య గోదావరిజిల్లాలో ఇలాంటికేసే ఒకటి కోర్టులో జరిగింది. ఫలితం—స్థానికంగామాత్రం తెలిసిన ఈ విషయం రాష్ట్రవ్యాప్తంగా తెలియడమే!"

మేము అనుమానించిన వ్యాఖ్య ఈనాడు నిజమైంది. ఆ అబ్బాయి అమ్మాయి పెండ్లి చేసుకొని తిరిగివస్తుంటే పిర్యాదు వద్దనే అరెస్టుచేశారు. ఆ అమ్మాయి పోలీస్‌కు అప్పుడే చెప్పిందట— తనను ఎవ్వరూ బలవంతం చెయ్యలేదని, తాను ఇష్టపడి పెండ్లి చేసుకున్నానని చెప్పిందట. నువ్వెవరు ఇష్టపడటానికి, నువ్వెవరు పెండ్లి చేసుకోటానికి అని పోలీస్ వాళ్ళందరినీ అరెస్టు చేసింది. ఇప్పుడు కోర్టు ముద్దాయిలందరినీ— ఒకరు పెండ్లికొడుకు, ముగ్గురు అతనికి సహాయపడిన మిత్రులు—నిర్దోషులుగా విడుదల చేయబడినారు.

ముద్దాయిలు వీరు: ఆర్. వి. రంగయ్య (పెండ్లికొడుకు) పేదూరు వ్యాకోశం, మెహబూబ్‌సాబు, కె. నాగరాజు. కేసులో లేదుకాని, అమ్మాయిపేరు ఎన్. శ్రీవల్లి.

ఈ కేసులో ప్రాసిక్యూషన్‌కు శ్రీ సి. నంజీవరావు; ముద్దాయిల్లో మొదటి ఇద్దరికి శ్రీ వి. అనంతరామయ్య, మిగిలిన ఇద్దరికి శ్రీ ఎస్. పి. ఆర్. విఠల్‌రావు ఐ. వి. తిమ్మాగారలు వాదించారు.

కొత్తకోడూరు చోరీ

గతవారమే వ్రాశాము— నెల్లూరు తాలూకా కొత్తకోడూరు శ్రీ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి ఇంట్లో ఏప్రెల్ 24 తేది పెద్దచోరీ జరిగితే ఈనాటి వరకు అంతుపేదని విమర్శించాము. ఈ విమర్శను మేము ఇవ్వడు ఉపసంహరించుకోవలసి వస్తున్నది.

ఈ చోరీకి సంబంధించి ఒక వ్యక్తిని పసిగట్టినట్టుంది పోలీస్. మరొక యిద్దరు దొరికితే పోయిన సొత్తుకూడా పూర్తిగా దొరుకుతాయని; దీనితోపాటు మరికొన్ని చోరీలుకూడా బయటపడవచ్చునని తెలుస్తున్నది. పోలీస్‌కు అభినందనలు.

జనవాణి

(2 వ పేజీ తరువాయి)

నెలాఖరుకు 20 వేల గ్యాలన్ల వాటర్ షెడ్ ట్యాంకుకట్టి, కొంతదాకా పైపులైనువేసి 13 కుళాయిలకు కనెక్షనుకూడా యివ్వడమైంది. జిల్లాలో యింతకన్నా ముందు మంజూరు కాబడిన సర్తు రాజుపాళెం, దామరమడుగు, అన్నారెడ్డిపాళెం వగైరా షుమారు 20 పథకాల్లో యే వొక్కటికూడా పూర్తికాలేదు. ఇకపోతే, వ్యయి వేటు కుళాయిల విషయం—మా గ్రామం చుట్టుపక్కలవున్న పచ్చేరు, ఎల్లాయపాళెం, గంధవరం మొదలైన మైనరు పంచాయతీలుకూడా కంటిబ్యూషను మాకన్నా ఎక్కువగానే వసూలు చేసి వున్నారు. 12½ శాతం ప్రభుత్వంవారికి కట్టవల్సినఅప్పు చెల్లించేందుకు ఇతర గత్యంతరం లేదుగనుక కంట్రిబ్యూషను వసూలు చేయక తప్పిందికాదు. ఇట్లా వసూలు చేయడమనేదికూడా సర్వసామాన్యమే.

ఇక, వాటర్ హెడ్‌ట్యాంకి కట్టడం కాశీపాలెంలో జరిగివున్నది. మొత్తం 43 పబ్లిక్ కుళాయిలలో 13 మాత్రం మెయిన్‌వీధుల్లో యిప్పటివరకు అమలు జరపబడివున్నది. ఇంకా వేయాల్సినవి 30 దాకా వున్నాయి. ఇందుకు కావల్సిన పైపులుకూడా స్టాకులో వున్నవి. రెండోఘట్టంలో అవి పూర్తికాగలవు. పదవిలో వున్నంతకాలం మా గ్రామ ప్రజలకు వుపకరించడమే నా లక్ష్యం.

బుచ్చి — డి. అన్నారెడ్డి

అభినందనలు

ఆనం సంజీవరెడ్డిగారు మంత్రి అయినందుకు ప్రవాసాంధ్రుడుగా దూరంలో వుంటున్నా నెల్లూరు జిల్లావాణ్ణి గనుక ఆనందపడుతున్నాను. వ్యక్తులకు పిడుగుపాటుగా వుండవచ్చునేమోకాని నెల్లూరు జిల్లావారికి మొత్తంమీద ఆనందప్రదమైన విషయం. పి. శే. ఎ. సి లేని లోటు ఆనం సంజీవరెడ్డిగారు పూడ్చగలరనే ఆశిస్తున్నాను.

శేగుంటపాడు యూత్ కాంగ్రెస్ సోదరులపక్షంగా వారికి నాఅభినందనలు.

పూనా — ఎన్. డి. ఆర్. రెడ్డి

కూనిరాగాలు

(8 వ పేజీ తరువాయి)

మొన్న 26-27 తేదుల్లో రెండురోజుల పాటు ఫోటోగ్రాఫుల ఎగ్జిబిషన్ వొకటి ఏర్పాటుచేశారు సందడి చప్పిడిలేకుండా. ఈసారి ఎగ్జిబిషన్ మొత్తంమీద ఏమీ బాగలేకపోయినా వున్నంతలో మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ బి. పాండురంగరావుగారి ఫోటోలు, పి. వి. ఎస్. రెడ్డిగారి ఫోటోలు మాత్రమే రసాత్మకంగావుండినాయి. మిగతావన్నీ మామూలే. కెమరాతో వారిద్దరూసాధించిన కళ్యావపంచ విలువలు అనన్యమైనవి. కడకు పోటోగ్రఫీలో నెల్లూరు నిలయవిద్వాంసులుగా వుంటున్న ఎ. వి. వి. ఎల్. రావుగారిఫోటోలుకూడా ఈతూరి బొత్తిగా బాగలేవు.

ఈవారం విశేషాలు

(2 వ పేజీ తరువాయి)

బ్యాంకుల జాతీయం

శ్రీమతి ఇందిరమ్మ బ్యాంకులను జాతీయంచేయడం— రామాయణంలో సీతాదేవి బంగారులేడిని చూసి వ్యామోహం పడటంవంటిదన్నారు. పోలికవరకు బాగున్నదికాని ప్రమాణాలు భవిష్యత్తులోకాని తేలవుగదా!

ఈ బ్యాంకుల జాతీయం బిల్లుపై లోక సభలో చర్చజరిగినప్పుడు కాంగ్రెస్ సభ్యుల మధ్యనే వాగ్యుద్ధం జరిగి వొకరిమీద వొకరుపడి కేకలు వేసుకున్నారట. వోటింగ్ జరిగినప్పుడుమాత్రం పెద్ద మెజారిటీతోనే పాసైపోయింది. బిల్లును సెలక్టుకమిటీకి పంపాలని జనసంఘీయులు చేసిన ప్రయత్నం సఫలంకాలేదు. ఇక బిల్లు రాజ్యసభవారి పరిశీలనవున్నది. వివిధ రకాలకు చెందిన సవరణ తీర్మానాలే 300 లకు పైగానే వున్నాయి. ఈ కర్మకాండంతా అయ్యేసరికి బోలెడంత వ్యవధి పడుతుంది.

గుర్రాల మరణం

నగటు మనుషుల మరణాలకు యీ దేశంలో విలువలేదు. కానీ, అదే గుర్రాలు మరణిస్తే ఖరీదుకట్టే షరాబులు బోలెడంత మంది?

ఇటీవల బెంగుళూరు గుర్రప్పందేల గ్రౌండ్స్‌లో తాబాటు శాలలకు నిప్పంటుకుని 38 రేసుగుర్రాలు కాలి బూడిదైపోయాయి. నష్టపరిహారం. ఈ గుర్రాలన్నీ కలకత్తా మేలజాతి రేసుగుర్రాలే. మొత్తం 20 లక్షల ఖరీదు చేయవచ్చునంటున్నారు.

ఇది నిస్సందేహంగా విద్రోహపు చర్య అనే అనుమానంవుంది. కలకత్తాలో యీ రేసు గుర్రాలకు మేత గిలపెట్టి మాలీసు చేసే గుర్రాలకార్మికులు తమ జీతభత్యాలు పెంచాలని పదిరోజులుగా సమ్మెచేస్తున్నారు. రేసు సూపర్‌వైజరును ఘెరావో కూడా చేశారు. ఈ గొడవలకూ యీ అగ్నిప్రమాదానికీ సంబంధంవుండవచ్చునేమో.

ఆశ్చర్యం ఈ బెంగుళూరు సంఘటన జరిగిన మూడురోజుల తర్వాత అమెరికా ఇల్లినాయిస్‌లో దాదాపు ఇట్లాంటి అగ్నిప్రమాదమే సంభవించి 32 రేసుగుర్రాలు, రేసుగ్రౌండ్‌లో వుండే గ్యారేజి వగైరాలు కాలిపోయాయి.

దుర్గాపూరు రక్షణపోలీస్

దుర్గాపూరులోని వుక్కుఫ్యాక్టరీ భద్రత కోసంగా పారిశ్రామిక రక్షణపోలీస్ దళాన్ని పంపేందుకు కేంద్రప్రభుత్వం యిన్నాళ్ళకు నిర్ణయం చేసింది.

రైల్వేల ఆస్తిపాస్తులను రైలుమార్గాలను కాపాడేందుకు వివిధ రాష్ట్రాల్లో రైల్వే రక్షణ పోలీస్‌దళాలు వున్నట్టుగానే వివిధ రాష్ట్రాల్లోవుండే తన పరిశ్రమలను రక్షించుకునేందుకు తగిన కట్టుదిట్టాలు చేసుకొనేందుకు కేంద్రానికి చట్టరీత్యా అధికారం వుందికదా? అట్లాంటిది యీ దుర్గాపూర్ వుక్కుఫ్యాక్టరీ తమ రాష్ట్ర ఆవరణంలో వున్నదని వ్యతిరేకించడం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికే చెల్లిపోయింది.

ఏమైనా దుర్గాపూర్‌ఫ్యాక్టరీలో యిన్నాళ్ళుగా ఘెరావోలు, సమ్మెలు, కొట్లాటలతో ఎంతో వుత్పత్తినష్టం సంభవించింది. కేంద్రప్రభుత్వం యింతకాలానికైనా సముచిత నిర్ణయం తీసుకొన్నది.

అసెంబ్లీలో పోలీసులు

ఆశ్చర్యంగానేవుంది, దాదాపు 3 వేల మంది పోలీసులు గుంపుగా నేరుగా బెంగాల్ అసెంబ్లీలోకొచ్చి నానాగందరగోళంచేశారు, స్వైరవిహారంచేశారు. జ్యోతిబాసునే ఘెరావో చేశారు. ఇంతకి ప్రాంతంలో మొన్న ఒకవర్గం ప్రజలు జరిపినకాల్పుల్లో వొక కాన్‌స్టేబుల్ చనిపోయినందుకు నిరసనగా యీపనిచేశారు. జ్యోతిబాసు కోరికోరి పోలీస్‌శాఖను ఎందుకు తీసుకున్నారో యిప్పుడు అర్థమవుతున్నది.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రూ. 16—00.
6 మాసములకు	రూ. 8—00.
విడిప్రతి	0—30 పై.

Andhra Pradesh State Electricity Board

TENDER NOTICE

for construction of a shed at P. S. C. C. Pole Centre, NELLORE.

Sealed tenders for "Construction of a shed at P.S.C.C. Pole Centre, Nellore" will be received by the under signed upto 16.00 hrs. on 8-8-69 and will be opened at 16.10 hrs. on the same day. Intending tenderers can have the tender schedule and specification from the undersigned from 1-8-69 during office hours on any working day on payment of Rs. 5—15 either in cash or by M. O. Remittance towards the cost of tender specification and schedule will not be refunded under any circumstances.

—M. Shyamasundar,
Divisional Elecl. Engineer,
Operation, Phone No. 70,
Kotamitta Road, NELLORE.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

E.P. 27 of 69 N. Sc. 586 of 59

దేవిరెడ్డి లక్ష్మప్రసాదురెడ్డి — పిటీషనరు.

అడ్డంమిట్ట కోటయ్య — రెస్పాండెంటు.

అడ్డంమిట్ట కోటయ్య s/o వరదేశి అనువారికి:- ఈ నెంబర్ను సిపైన అమలు దరఖాస్తు పెట్టియున్నందుకు యాలం షరతులు నిర్ణయించుటకుగాను నీకు నోటీసు నిమిత్తం 19-8-69 తేదిన వాయిదా వేసియున్నది. గనుక సదరు తేదిన నీవు పైకోర్టులో హాజరై నీకుగల ఆక్షేపణలను తెలుపుకోవలసింది. లేనియెడల నీగైరుహాజరుమందు తీర్మానించబడును.

—W. సుబ్రహ్మణ్యం,
పిటీషనరు అడ్వకేటు.

గుంటూరు అడిషనల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

Sc. 56 of 68. E. P. 539 of 68.

రావూరి వెంకాయమ్మ —డిక్రీహోల్డరు

పెద్దిరేని నాగేశ్వరరావు వగైరాలు —జెడ్జిమెంటు డెట్టర్సు.

ఈ దిగువ కనబరచిన వ్యతివాదుల తాలూకు స్థిరాస్తి 25-8-69 తేది యేలము రానున్నందున కావలసినవారు పాటలు పెట్టుకోవచ్చును. గుంటూరు డి॥ గుంటూరు సబ్ డి॥ లో చేరిన, మందడం గ్రామములోని 1 TO 8 వ్యతివాదులకు (Joint family properties) వివరములు:-

I. డి॥ నె.	విస్తీర్ణము యె. ట్లు	శిస్తు రూ. పై.
459	13—51	50—12
465/5	6—86	33—74
కల్లు:- య	20—37	83—86

మింజామలె రూ. 7-61 పైసలు శిస్తుగల య 2-05 సెంట్లు భూమి హుత్యం 0.82 హెక్టార్సు:- [తూ] పెద్దిరేని చినలక్ష్మయ్య భూమిహద్దు [ద] సర్కారుడొంకహద్దు [ప] కొప్పైపోగు రోశయ్యభూమి [ఉ] పెద్దిరేని వెంకట్రామయ్య వగైరా భూమి. ఈ హద్దులమధ్య య 2-05 ట్లు మెట్టభూమి.

డిక్రీహోల్డరు కిమ్మతు రూ. 1000/-

కోర్టువారి కిమ్మతు రూ. 2000/-

—వి. కోటయ్య—వాది అడ్వకేటు.



గూడూరు బి. వ. హెడ్మాష్టరు శ్రీ గుర్రం రాధాకృష్ణయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటైన సన్మానసభలో వారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి ఉపన్యసిస్తున్న గెజిటెడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. స్వామిదాసు. కూర్చొని వున్నవారు హెడ్మాష్టరు రాధాకృష్ణయ్యగారు.

ఆదర్శోపాధ్యాయుడు శ్రీ రాధాకృష్ణయ్య

గూడూరు వీడ్కోలుసన్మానంలో ప్రశంసలు

రానురాను విద్యకు, ఉపాధ్యాయులకు సమాజంలో పూర్వంవున్న విలువ తగ్గిపోతున్న యీ రోజుల్లో ఒక అధ్యాపకుడికి తన ఉద్యోగాంతంలో ఘనంగా సన్మానం జరగడమనేది అపురూపమైన విషయమే.

ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడుగా బి. వ. హైస్కూళ్ళలో 32 సంవత్సరాలపాటు పనిచేసి గూడూరు బి. వ. హైస్కూలు హెడ్మాష్టరుగా ఉద్యోగ విరమణ చేసిన శ్రీ గుర్రం రాధాకృష్ణయ్య గార్ని మొన్న అధ్యాపక-విద్యార్థి బృందం సన్మాన గౌరవం చేశారు. సభకు గూడూరు రోటరీక్లబ్బు ప్రెసిడెంటు శ్రీ నెల్లబల్లి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

గెజిటెడ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. స్వామిదాసుగారు రాధాకృష్ణయ్యగారి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించి వారిగుణగణాలను ప్రస్తుతించారు. కర్తవ్యనిష్ఠగల్గిన ఉత్తమ అధ్యాపకులుగా వారిని కీర్తించారు.

కావలి హైస్కూలు పండితులు శ్రీ సి. వెంకట్రామయ్య కొ. రామానుజాచార్యులు రచించిన పద్యకుసుమాలను శ్రీ సి. కృష్ణమూర్తి పఠించారు. పాత విద్యార్థుల సంఘం తరపున శ్రీ సి. బి. కృష్ణయ్య కాశ్మీరు శాలువతో సత్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కల్పియిచ్చిన ఆరు వందల రూపాయల నగదు బహుమతిని గూడూరు గవర్నమెంటు డాక్టరు సి. ఆర్. రెడ్డిగారు రాధాకృష్ణయ్యగారికి సమర్పించారు. రోటరీవారి ఇంటరాక్టు విద్యార్థులు వాచీ మేకా, కుర్చీ బహూకరించారు.

సి. వి. కృష్ణయ్య, పి. మద్దుకృష్ణయ్య నాయుడు, వై. వి. పున్నారావుగారలు రాధాకృష్ణయ్యగారిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. హైస్కూలు విద్యార్థి బి. మదన మోహన్ ఆంగ్లములో అనర్గళంగా మాట్లాడారు.

శ్రీ రాధాకృష్ణయ్యగారు వినమ్రులై పురికొలిపిన కృతజ్ఞతలు తెల్పారు. జిల్లాలోని పలు హైస్కూళ్ల నుండి ఉపాధ్యాయులు, హెడ్మాష్టర్లు సభకు విచ్చేశారు. మరునాడు ఉపాధ్యాయ సంఘంవారు ప్రత్యేకంగా హెడ్మాష్టరుగారికి తేనీటివిందు చేశారు.

వెందోడు అగ్నిప్రమాదం

గూడూరుకు 18 మైళ్ళలో వుండే వెందోడు గ్రామంలో గత నారం 45 పూరిళ్ళు, 10 గడ్డివాములు, 15 పశువుల కొట్టాలు అగ్నిప్రమాదానికి గురై పూర్తిగా కాలిపోయాయి. 51 పుట్ల ధాన్యం, 10 వేలా 5 వందలా 55 రూపాయల కరెన్సీ నోట్లు మసి ఐపోయాయి.

'ఎక్సరే' ప్లాంట్

డాక్టరు సి. ఆర్. రెడ్డి కృషిఫలితంగా ఆస్పత్రిలో వెలసిన మహాత్మ గాంధీ ఎక్సరేప్లాంటును 31 తేది కలెక్టరు శ్రీ శంకరన్ ప్రారంభోత్సవంచేశారు. పెద్ద సభ; వివరాలు తర్వాత. —మా గూ. వి.

మంత్రి శ్రీ నారపరెడ్డికి ఒంగోలు ఘనసన్మానం



కొత్తమంత్రులకు సన్మాన సత్కారాల సీజన్‌యిది. ఒంగోలు తాలూకాకు యింత కాలానికిగా రొండా నారపరెడ్డిగారు మంత్రి అయ్యారు గనుక ఒంగోలు ప్రజలు సంబరపడిపోయారు.

మంత్రిగా ప్రమాణస్వీకారంచేసి అధికార దర్పంతో ఒంగోలుకు మొన్న తిరిగి వచ్చిన సందర్భంగా ఒంగోలు అద్దంకి బస్సుస్టాండువద్ద సుమారు నాల్గైదువేల మంది జనంచేరి ఘనస్వాగతమిచ్చారు.

అక్కడే జరిగిన బహిరంగ సభలో మంత్రి నారపరెడ్డిగారు ఉపన్యసిస్తూ ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు రాష్ట్రాభ్యుదయానికి ఎంతో కృషిచేశారని, కొంత మంది అవకాశవాదులైన రాజకీయ నాయకులు సమైక్యరాష్ట్ర పురోగతిచూచి ఓర్వలేక ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నారని సెలవిచ్చారు.

తెలంగాణా ఆందోళనలవల్ల అంతా సిద్ధమైన ఒంగోలుజిల్లా వెనక్కుపోయిందని, పరిస్థితులు చక్కబడగానే ఏర్పడగలదని 'హామీ' యిచ్చారు.

ఈ సభకు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ తాతా లక్ష్మీనరసింహస్వామి అధ్యక్షత వహించారు. గుంటూరు జి. వ. ఛైర్మన్ మేడూరు నాగేశ్వరరావుగారు కూడా సభలో పాల్గొన్నారు. దాదాపు 50 పూలమాలలదాకా ఆయన మెడను అలంకరించాయి. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బి. వెంకటేశ్వరరెడ్డి వందన సమర్పణచేశారు.

ఒంగోలు వీధులన్నీ కాంగ్రెస్ జెండాలతో తోరణాలతో అలంకరించిపారేశారు.

రాక్షసరతి

అన్యాయం, ఘోరం. సుమారు 9 సంవత్సరాల వయసుబాలిక దుర్గారాణి అనే అమ్మాయిని అమ్మనబ్రోలు ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయుడు షేక్ దస్తగిరి అనే ఆయన, మందు కొంటకు ట్యూషన్ చెప్పి అందర్నీ పంపివేసి, యీ పసిబాలికనుమాత్రం వెనక్కుపిల్చి పశువులా పైనబడి రతిక్రీడకు లోనయ్యాడట.

ఈ కేసును ఒంగోలు అడిషనల్ అసిస్టెంటు సెషన్స్‌జడ్జి శ్రీ లక్ష్మణ్‌గౌడ్‌గారు విచారించి ముద్దాయి దస్తగిరికి 3 సంవత్సరాల కఠినశిక్ష, 25 రూపాయల జరిమానా విధిస్తూయితీవల తీర్పుచెప్పారు. —మా. వి.



అమెరికాలో మన డాక్టర్ శెల్వపిళ్ళ—గుమపాటి వెంకట శెల్వపిళ్ల – (దాదాపు రెండుతరాలపాటు నెల్లూరులో శెల్వపిళ్ల అంగడంటే పసిపిల్లలకుకూడా తెల్సేది.) —1965 లో ఎం. బి. బి. ఎస్. పాసై అక్కడూరు తాలూకా అనంతసాగరం ప్రయిమరీ హెల్త్ సెంటర్ డాక్టరుగా వుంటూ వైద్యశాస్త్రంలో వున్నత శిక్షణకై 1967 లో అమెరికా వెళ్ళి వాషింగ్టన్ ఆస్పత్రిలో సంవత్సరంపాటు పనిచేసిన తర్వాత ఈ మధ్యనే క్యాంటన్ ఆస్పత్రికి తరలించబడ్డారు. అప్పుడప్పుడూ అక్కడి తెలివిజన్ కార్యక్రమాల్లో పాల్గొంటుంటారు. పై చిత్రంలో వున్నది డాక్టర్ శెల్వపిళ్ళ వారి సతీమణి రత్నకుమారి, కుమార్తె భువనేశ్వరి.

BUILDING

Plans, Estimates, and Blue Printing

For your requirements please contact:

R. Subrahmanyam

Asst. Engineer (Retired)

3/328 Lakshmipuram,

NELLORE-2.

మీ కొలతలలో ఖద్దరు షర్టులు వచ్చియున్నవి

ఉత్తమరకగతి కుట్టుపనికి మీ దుస్తులు "సిటీ డ్రస్సెస్" లోనే యివ్వండి.

సిటీ డ్రస్ హోం

Phone: 444

ట్రంకురోడ్డు : : నెల్లూరు.

విశారద పరీక్షాకేంద్రము నెల్లూరు.

ఆంధ్ర సారస్వత పరిషత్, హైదరాబాదువారి విశారద పరీక్షలు నవంబరునందు జరుగును. అభ్యర్థి పత్రములు, ఫీజు 30-9-69 తేది వరకు స్వీకరింపబడును. వివరములకు తగు తపాలా బిళ్ళలు పంపవలెను.

పరీక్షాకేంద్ర వ్యవస్థాపకులు:

నాదెళ్ళ స్వామిశాస్త్రి,

బాలాజీనగర్ :: నెల్లూరు-2.

తాడేపల్లిగూడెం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 173 of 1966.

E. P. No. 242 of 1968.

శ్రీమతి చెన్నారెడ్డి రామానుజమ్మ .... —డిక్రీహోల్డరు.

శ్రీ వడ్డి సుబ్రహ్మణ్యం వగైరా .... —జెడ్జిమెంటు డెట్టర్లు.

ఈ నెంబరు దావా డిక్రీబాకీకిగాను ప్రతివాదుల తాలూకు షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని పై కోర్టువారు కోర్టువద్ద 17-9-1969 తేదిన పగలు 11 గంటలకు యాలము వేయుదురని ఇందుమూలముగా తెలియచేయడ మయినది

షెడ్యూలు.—

పశ్చిమగోదావరిజిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా, తాడేపల్లిగూడెం సబురిజిస్ట్రీలో చేరిన, కోనాల గ్రామంలోని ప్రతివాదుల తాలూకు నివేశన స్థలముకు హద్దులు:— [తూ] కల్లావ్రగడ శరభయ్యగారి స్థలం [ద] విబమూరి సోమరాజుగారి స్థలము [ప] రాజవీధి [ఉ] రాపాటి రత్తయ్యగారి స్థలం. ఈ మధ్య చ. గ. 1000 ఐన్ను, యిందులోని మేడయిల్లున్ను, పెంకుటియిల్లున్ను, అందలి తల్పులు, ద్వారబంధములు; సైకవ్వ, నానావిధ ఫలవృక్షములు సహా.

వాది కిమ్మతు రూ. 10,000/- లు.

అమీనా కిమ్మతు రూ. 20,000/- లు.

—ఆర్. వెంకటేశ్వరరావు, డిక్రీహోల్డరు అడ్వకేటు.

కావలి సబ్ ఆర్డినేట్ జడ్జిగారి కోర్టులో

O. S. No. 63 of 1968.

బొన్నగడ్డ వెంకమ్మ —వాది.

(1) పైడాకుల పెంచలమ్మ వగైరా .... —ప్రతివాదులు.

3-వ ప్రతివాది బొన్నగడ్డ ప్రేమలతకు:-

ఈ నెంబరు వాది, నీ వగైరాలమీద, కుటుంబ పంపకము వగైరా పరిహారములకు దావాచేసియున్నది. సదరు దావాకు నీకు అభ్యంతరములు యున్నయెడల నీవు ఖుద్దునగాని - ప్లీడరుద్వారాగాని 30-8-1969 తేదిన పగలు 11 గంటకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవచ్చును. అట్లు చేయనిచో ఈ దావాను నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

—కె. వెంకటరత్నమునాయుడు, వాది అడ్వకేటు.

నర్సారావుపేట డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో

ఏలూరు డి. యం. సి. సై ఎ.

O.S. 314 of 46 E. P. 592 of 57

శ్రీ రాజా వంకదార వెంకటప్పారావు బహద్దరువారు వగైరాలు—డిక్రీహోల్డర్సు

శ్రీ రాజా మల్రాజు విజయకృష్ణ గుండారావు బహద్దూర్ జమీందారుగారు, నర్సారావుపేట —జెడ్జిమెంటు డెట్టరు.

ఈ నెంబరు డిక్రీబాకీక్రింద మీతాలూకా బవు ఆస్తులకు వేలంకొన్నుత్తు నిర్ధారణ డిక్రీహోల్డర్సు కోరగా మీకు సేల్ నోటీసు నిమిత్తం 21-8-69 తేదికి వాయిదా వేసినాడుగాన వాయిదామేరకు పై కోర్టుకు మీరు హాజరయి మీ ఆక్షేపణ తెలుపుకోవలెను. లేనిచో మీపరోక్షమందు తీర్మానించబడునని మీకు తెలుపడమైనది.

—కె. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి, డి హో. అడ్వకేటు.

'పూర్ణ' ఐస్‌క్రీం బహుమతులు

ప్రథమ బహుమతి నెం. 538

రెండవ బహుమతి (రెండు) 14845, 9100

పైనెంబరుగలవారు త్వరపడి బహుమతులను తీసికొనిపోవలెనని కోరుచున్నాము.

పూర్ణా బిస్కట్ ఫ్యాక్టరి

సుబేదారుపేట — నెల్లూరు

గమనిక: — పై మూడు బహుమతులుగాక మిగత 97 ప్రయిజుల నెంబర్లు మా నోటీసుబోర్డులో ప్రకటించబడియున్నవి. కావున వారివారికి వచ్చిన ప్రైజులు త్వరలో తీసుకొనిపోవలసినదిగా కోరుచున్నాము.

Edited, Printed and Published by N, Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A P.)